Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 247 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్,బుధవారం 01-10-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375



## ట్రంప్ తీరుతో కీలకమైన భారత్‌ను కోల్పోయే ప్రమాదం ఉంది:

2లో

- భారత్ విషయంలో ట్రంప్ అనుసరిస్తున్న తీరును తప్పుబట్టిన జాన్ బోల్టన్
- సుంకాలు వాణిజ్యం గురించి కాకుండా కక్షతో విధిస్తున్నట్లుగా ఉందని విమర్శ



## హైదరాబాద్ లో మాంసం, మద్యం బంద్

2లో

- అక్టోబర్ 2న దసరా పండుగ అదే రోజున గాంధీ జయంతి
- గాంధీ జయంతి సందర్భంగా మద్యం, మాంసం అమ్మకాలు బంద్

# జూబ్లీహిల్స్‌లో వ్యూహం మార్చిన కమలదళం..!

హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బై పోల్ కోసం అన్ని రాజకీయ పార్టీల కుస్తీ పడుతున్నాయి. కాషాయం పార్టీ సైతం కసరత్తు స్పీడప్ చేసింది. ఇప్పటికే కమిటీలు వేసి కాలనీల్లో బూత్ మీటింగ్స్ నడిపిస్తోంది. మానిటరింగ్ కమిటీతో పార్టీ చీఫ్ రాంచందర్ రావు ప్రత్యేక సమావేశం నిర్వహించి.. ప్రస్తుతం ప్రచార వ్యూహాలు, టికెట్ రేసులో ఉన్నవారి పేర్లపై చర్చించినట్లు తెలుస్తోంది

హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బై పోల్ కోసం అన్ని రాజకీయ పార్టీల కుస్తీ పడుతున్నాయి. కాషాయం పార్టీ సైతం కసరత్తు స్పీడప్ చేసింది. ఇప్పటికే కమిటీలు వేసి కాలనీల్లో బూత్ మీటింగ్స్ నడిపిస్తోంది. మానిటరింగ్ కమిటీతో పార్టీ చీఫ్ రాంచందర్ రావు ప్రత్యేక సమావేశం నిర్వహించి.. ప్రస్తుతం ప్రచార వ్యూహాలు, టికెట్ రేసులో ఉన్నవారి పేర్లపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇంతకీ బీజేపీ లేటెస్ట్ జూబ్లీహిల్స్ రూట్ మ్యాప్ ఎంటో తెలుసుకుందాం.గ్రేటర్ హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక కోసం భారతీయ జనతా పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్, గరికపాటి మోహన్ రావు, చింతల రామచంద్రా రెడ్డి, గౌతంరావులతో బై పోల్ కి మానిటరింగ్ కమిటీ వేసింది అధిష్టానం.




నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు పార్టీ తరుపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బూత్ లెవల్ కమిటీలను ఏర్పాటు చేసుకుని చాపకింద నీరులా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాషాయ దళం క్యాంపెయినింగ్ కొనసాగిస్తోంది. ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలు, ఇక ముందు అనుసరించాల్సిన వ్యూహాలపై మానిటరింగ్ కమిటీతో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావు అత్యవసర భేటి అయ్యారు. బూత్ లెవల్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో పాటు కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలతో మమేకమయ్యేలా కార్యక్రమ్నాల చేపట్టాలని సూచించారు.జూబ్లీహిల్స్ ఓటర్ నాడీ తెలుసుకుని అందుకు తగ్గట్లు ప్రణాళికలు రచించుకుంటున్నారు. ముఖ్యంగా బీజేపీ తరపున అభ్యర్థి ఎవరన్నదానిపై పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. టికెట్ కావాలంటూ ఇప్పటి వరకు రాష్ట్ర నాయకత్వానికి వచ్చిన వినతులపైనా చర్చించినట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి తనకే మళ్లీ అవకాశం ఉంటుందన్న గట్టి ధీమాతో ఉన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా అన్ని కార్యక్రమాలు నియోజకవర్గంలో ఆయనే చూసుకుంటున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సపోర్ట్ తనకే ఉంటుందని, టికెట్ పక్కా లంకలకే అన్న ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. మరోవైపు జూబ్లీహిల్స్ బీజేపీ టికెట్ రేసులో లంకల దీపక్ రెడ్డి తర్వాత బలంగా వినిపిస్తున్న పేర్లు కీర్తి రెడ్డి, ఆకుల విజయ, వీరపనేని పద్మ. ఈ ముగ్గురు మహిళా కోటాలో తమకు అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారు. కీర్తిరెడ్డి గతంలోనూ జూబ్లీహిల్స్ టికెట్ ఆశించారు. కిషన్ రెడ్డి అనుచర వర్గం కావడం, ఆర్థికంగా బలంగా ఉండటం, మహిళా కేటగిరీ ఆమెకి కలిసి వస్తుందని అనుకుంటున్నారు. ఇప్పటికే ఆమె తన మనసులోని

మిగతా 2లో



## ముఖ్యమంత్రిని కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ..

- రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్ బహూకరణ
- జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో కలిసిన క్రికెటర్
- తిలక్ వర్మను అభినందించి, సన్మానించిన ముఖ్యమంత్రి
- క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి సీఎంను కలిసిన తిలక్ వర్మ

హైదరాబాద్: ఆసియా కప్ ఫైనల్‌లో రాణించిన తెలుగు యువ క్రికెటర్ తిలక్ వర్మ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా తిలక్ వర్మ... సీఎం రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్‌ను బహుమతిగా అందజేశారు.

క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి తిలక్ వర్మ ముఖ్యమంత్రిని కలిశారు. ఆసియా కప్–2025 ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ విజయంలో తిలక్ వర్మ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, టూరిజం డిపార్టుమెంట్ ఎండీ క్రాంతి ముఖ్యమంత్రిని

మిగతా 2లో

## థర్మల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం... 9 మంది మృతి

తమిళనాడులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. చెన్నై సమీపంలోని ఎన్నోర్ థర్మల్ పవర్ ప్లాంట్‌లో నిర్మాణంలో ఉన్న ఓ భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘోర దుర్ఘటనలో తొమ్మిది మంది కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళితే, తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ కు చెందిన ఎన్నోర్ థర్మల్ పవర్ స్టేషన్‌లో కొత్త భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. శనివారం ఉదయం 10 గంటల సమయంలో కార్మికులు విధుల్లో నిమగ్నమై ఉండగా, భవనం ఒక్కసారిగా కూలిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక, విపత్తు నిర్వహణ బృందాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి.

## పర్సంటేజీల దెబ్బకు కాంట్రాక్టర్లు పరార్!

-పర్సంటేజీల దెబ్బకు కాంట్రాక్టర్లు పరార్!
ఢిల్లీకి పంపేందుకు మూటలుంటయ్..గ్యారెంటీల అమలుకు ఉండవా?
ఫీజు
-రీయింబర్స్‌మెంట్‌ను మరిచారు
-5 లక్షల భరోసాకార్డు ఎక్కడా..?
-ప్రజల గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం బ్రేక్‌ఫాస్ట్‌ను బంద్




**హైదరాబాద్:** రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పర్సంటేజ్‌లకు భయపడి టెండర్లు వేసేందుకు కాంట్రాక్టర్లు భయపడుతున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. పైసలు లేవంటూనే మల్లన్నసాగర్ నుంచి మూసీకి నీళ్లు తరలించేందుకు రూ. 7 వేల కోట్లతో ప్రాజెక్టు ప్రారంభించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఢిల్లీకి మూటలు కట్టేందుకు, కాంట్రాక్టర్ల దగ్గర కమీషన్లు తీసుకునేందుకు, బీహార్ ఎన్నికలకు పంపేందుకు ఉన్న పైసలు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేసేందుకు లేవా? అని ప్రశ్నించారు. మంగళవారం సిద్దిపేటలో కాంగ్రెస్ బాకీ కార్డులను



## తాగి వాహనం నడిపేవారు రోడ్డు టెర్రరిస్టులు

2లో

- డ్రగ్స్‌ను నిరోధించడమే ప్రథమ కర్తవ్యం
- వీఐపీలు బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ ఆపేయాలి
- హైదరాబాద్ సిటీ నూతన పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్

## పాకిస్థాన్‌లోని క్వెట్టాలో భారీ పేలుడు... 13 మంది మృతి!



పాకిస్థాన్‌లోని క్వెట్టా నగరంలో భారీ పేలుడు సంభవించింది. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో పారామిలిటరీ దళాలపై జరిగిన ఈ బాంబు దాడిలో కనీసం 13 మంది మృతి చెందగా, 32 మందికి పైగా గాయపడ్డారు. క్వెట్టాలోని ఫ్రాంటియర్ కోర్ కేంద్ర కార్యాలయం సమీపంలో రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ పేలుడు సంభవించింది. పేలుడు జరిగిన వెంటనే కాల్పుల మోత కూడా వినిపించింది. ఈ పేలుడు ధాటికి చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఇళ్లు, భవనాల కిటికీల అద్దాలు పగిలిపోయాయి. బలూచిస్థాన్ ఆరోగ్య మంత్రి బఖ్త్ మహమ్మద్ కాకర్ ఈ దాడిని ధృవీకరించారు. ఈ ఘటనలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి, ఆ ప్రాంతంలో అత్యవసర పరిస్థితిని విధించారు. దాడులకు పాల్పడిన వారిని గుర్తించేందుకు భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి.




## సినీ ప్రముఖులతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల కీలక భేటీ

2లో

# జూబ్లీహిల్స్‌లో వ్యూహం మార్చిన కమలదళం..!

మాట రాష్ట్ర నాయకత్వం ముందు పెట్టినట్లు తెలుస్తోంది.టికెట్ ఆశిస్తున్న మరో మహిళా నేత ఆకుల విజయ. రాష్ట్రంలో బీసీ చూట్టే రాజకీయం నడుస్తున్న వేళ జూబ్లీహిల్స్‌లో బీసీలకు అవకాశం ఇవ్వాలనే అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. ఆకుల విజయ బీసీ మహిళ. గతంలో మహిళా మోర్చా అధ్యక్షురాలిగా పనిచేయడం, రాష్ట్ర నేతల్లో కొద్దిమంది మద్దతు ఉండటంతో టికెట్ ఇస్తారన్న ఆశలు పెట్టుకున్నారు. అధికార కాంగ్రెస్ బీసీని బరిలోకి దించాలని చూస్తోందని.. బీజేపీ నుంచి కూడా బీసీనైన తనకు సీటు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. మరో బీజేపీ మహిళా నేత వీరపనేని పద్మ కూడా టికెట్ ఇస్తే పోటీ చేస్తానంటూ రిక్వెస్ట్ పెట్టుకున్నారు.మొత్తంగా ఓ వైపు జూబ్లీహిల్స్ లో గెలుపుకోసం వ్యూహాలు రచిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమలం పార్టీ.. గెలుపు గుర్రంగా ఎవరిని బరిలోకి దించుతుందన్న ఆసక్తి కంటిన్యూ అవుతోంది..! జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం ఉప ఎన్నికపై ప్రధాన పార్టీలు ప్రత్యేక దృష్టి సారించాయి. వచ్చే నెల మొదటి లేదా రెండో వారంలో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉండడంతో ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టాయి. ఇప్పటికే నాయకులు, కార్యకర్తలను నియోజకవర్గంలో మోహరించారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్(%మీూా మీుౖఱత్‌అ +శీజూఱఅఖ్ష్త్ర%) ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్ శాసనసభ స్థానం ఖాళీ అయింది. త్వరలో ఎన్నికల నిర్వహణ ఉంటుందన్న సంకేతాలను ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చింది.%ఈనెల 30వ తేదీన తుది ఓటరు జాబితా ప్రకటించనుండగా, ఆ తర్వాత ఎప్పుడైనా ఉప ఎన్నిక నోటిఫికేషన్ ప్రకటించే అవకాశముందని అధికార వర్గాలు చెబుతున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ఇది రెండో ఎన్నిక. రెండు కూడా గ్రేటర్ పరిధిలోని నియోజకవర్గాలు కావడం గమనార్హం. గతంలో కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత ప్రమాదంలో మరణించడంతో ఉప ఎన్నిక జరిగింది. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్‌లో బోణి కొట్టని కాంగ్రెస్.. కంటోన్మెంట్‌లో విజయం సాధించి సత్తా చాటింది. ఇప్పుడూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ అవే ఫలితాలు పునరావృతం చేయాలని అధికార పార్టీ భావిస్తోంది.ఉప ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా వ్యూహాత్మకంగా పార్టీలు ముందుకు సాగుతున్నాయి. అభ్యర్థి ఎంపిక నుంచి క్షేత్రస్థాయిలో ప్రణాళికల రూపకల్పన, అమలు వరకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నాయి. నియోజకవర్గంలో పార్టీ బలాబలాలు, సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటున్నాయి. ఏ ప్రాంతంలో ఏ నాయకుడికి బాధ్యతలు అప్పగించాలన్న దానిపైనా ప్రత్యేకంగా దృష్టి సారిస్తుండడం గమనార్హం. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్‌లకు ఎన్నికల బాధ్యతలు అప్పగించింది. పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఇతర నేతలనూ భాగస్వాములను చేస్తున్నారు.బీఆర్ఎస్ డివిజన్ల వారీగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు బాధ్యతలు అప్పగించింది. ఐదు బూత్‌లకో కార్పొరేటర్/మాజీ కార్పొరేటర్, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే పార్టీ శ్రేణులతో వారు సమావేశాలు నిర్వహిస్తున్నారు. గులాబీ పార్టీ నుంచి దివంగత గోపినాథ్ సతీమణి మాగంటి సుజాత బరిలో దిగుతుందని ఇప్పటికే కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సంకేతాలిచ్చారు. దీంతో ఆమె కాలనీలు, బస్తీల్లో గోపినాథ్ సంతాపసభలు నిర్వహిస్తున్నారు. గోపినాథ్ తనయలూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ఉప ఎన్నికల్లో విజయం లక్ష్యంగా బీజేపీ పావులు కదుపుతోంది. పార్టీ కార్యకర్తలతో రెండు పర్యాయాలు నాయకులు ఉప ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. అధికార పార్టీ నుంచి నవీన్ యాదవ్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి టికెట్ ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి పేరు కూడా తాజాగా తెరపైకి వచ్చింది. ఎమ్మెల్యే దానం నాగేందర్ జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరిగినా, ఆయన దానిని కొట్టి వేశారు. బీజేపీ నుంచి లంకల దీపక్‌రెడ్డి, కీర్తిరెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, మాధవీలత, డాక్టర్ పద్మవిపనేని, మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు మనుమడు ఎన్‌వీ సుభాష్ అభ్యర్థిత్వం ఆశిస్తున్నారు. వీరిలో ఎవరికి అవకాశం దక్కుతుందన్న దానిపై సస్పెన్స్ నెలకొంది.

# ముఖ్యమంత్రిని కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ..

మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల సరూర్ నగర్ మైదానంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన నేపథ్యంలో వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ వేడుకలో అతిపెద్ద బతుకమ్మ, అతిపెద్ద జానపద నృత్యంగా సరూర్ నగర్ బతుకమ్మ వేడుక రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.యువ క్రికెటర్ తిలక్ వర్మను అభినందించిన సిఎం రేవంత్‌రెడ్డి %దీఎ - జవశ్రీబ- ప్రబంప్షశీఖిఅ99 ఎ 30 ూవజ్ 2025 9:24 ూవీ% ఆసియా కప్- 2025 ఫైనల్ మ్యాచ్‌లో పాక్‌పై భారత్ విజయంలో కీలకపాత్ర పోషించిన యువ క్రికెటర్ తిలక్ వర్మ మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు ఆసియా కప్- 2025 ఫైనల్ మ్యాచ్‌లో పాక్‌పై భారత్ విజయంలో కీలకపాత్ర పోషించిన యువ క్రికెటర్ తిలక్ వర్మ మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను సత్కరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్‌ను తిలక్ వర్మ బహూకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పర్సంటేజీల దెబ్బకు కాంట్రాక్టర్లు పరార్!

విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేయాలని పార్టీ క్యాడర్‌కు పిలుపునిచ్చారు.%రేవంత్‌రెడ్డి ఊరూరా బెల్టుషాపులు, మైక్రో బ్రూవరీలు పెట్టి రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని మండిపడ్డారు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు, ప్రతి మహిళకు రూ. 55 వేలు బాకీ పడినట్టు చెప్పా రు. కాంగ్రెస్ పార్టీ మోసాలపై ప్రతి ఇంట్లోనూ చర్చ జరగాలని పేర్కొన్నారు. రైతుబంధు కింద తాము రూ 15 వేలు ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి పోయిన వానకాలం మొత్తానికే ఎగ్గొట్టారని, యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చి మిగతా వారికి ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12వేలు ఇచ్చారని పేర్కొన్నారు. కౌలు రైతుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలో సీలింగ్ ఉందని, 54ఎకరాల కంటే ఎవరికీ ఎక్కువ భూమి లేదని వివరించారు. 25 ఎకరాలు ఉన్నవారు మూడు శాతం మాత్రమేనని పేర్కొన్నారు. రూ. 4 వేల పెన్షన్ ఈ రోజుకూ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.రేవంత్‌రెడ్డివి గజనీకాంత్ మాటలని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. గాంధీల పేరు చెప్పి బాండ్ పేపర్ రాసిచ్చి ఇంటింటికీ పంచారని, వంద రోజుల్లో అమలు చేస్తామన్న గ్యారెంటీలు 700 రోజులైనా ఒక్క హామీ నెరవేర్చలేదని మండిపడ్డారు. అందుకే ఈ బాకీకార్డు విడుదల చేస్తున్నట్టు తెలిపారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్తున్నారని, ఎవరైనా అయ్యారా? అని ప్రశ్నించారు. మహాలక్ష్మి కింద ఇస్తామన్న రూ. 2,500, తులం బంగారం ఏమైందని నిలదీశారు.విద్యార్థులకు ఇస్తామన్న రూ. 5లక్షల భరోసా కార్డు ఒక్కరికైనా ఇచ్చారా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రెండు లక్షల ఉద్యోగాలు అన్నారని, కనీసం 5 వేల ఉద్యోగాలైనా ఇచ్చావా? అని రేవంత్‌రెడ్డిని నిలదీశారు. నిరుద్యోగ భృతి కింద రూ. 4 వేలు ఇస్తామని హుస్నాబాద్‌లో ప్రియాంకగాంధీ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. మార్పుమార్పు అని నమ్మించి ఏమార్చి రేవంత్‌రెడ్డి ప్రజల గొంతు కోశారని విమర్శించారు. 9 ఏండ్లలో కేసీఆర్ రూ. 20 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించారని, దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. కండ్లుండీ చూడలేని కబోదులు కాంగ్రెస్ పార్టీ నాయకులని మండిపడ్డారు.తమిళనాడు ప్రభుత్వం విద్యార్థులకు పొద్దున్నే టిఫిన్ పెడుతున్నదని రేవంత్‌రెడ్డి పొగిడారని, మరి కేసీఆర్ ప్రారంభించిన బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అధికారంలోకి వచ్చాక బంద్‌పెట్టింది ఎవరని హరీశ్‌రావు ప్రశ్నించారు. గ్రీన్ చానల్‌పెట్టి హాస్టళ్లకి నిధులు విడుదల చేస్తానన్నారని, కానీ కనీసం తిండిపెట్టే పరిస్థితే లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఫ్యూచర్ సిటీకి ఆరు లేన్ల రోడ్ల వేస్తారట కానీ, ఉన్న రోడ్లును మాత్రం పట్టించుకోవడం లేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. ముఖ్యనాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# తాగి వాహనం నడిపేవారు రోడ్డు టెర్రరిస్టులు

మద్యం సేవించి వాహనం నడిపేవారు రోడ్డు టెర్రరిస్టులతో సమానమని హైదరాబాద్ సిటీ నూతన పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నగరంలో అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడే ప్రసక్తే లేదని చెప్పారు.%ప్రజల సంక్షేమం, శ్రేయస్సే ముఖ్యంగా పీపుల్ వెల్ఫేర్ పోలీస్ విధానాన్ని తీసుకువస్తున్నామని, పాత అధికారులు చేపట్టిన కార్యక్రమాలను కొనసాగిస్తూనే సీపీగా కొత్త సంస్కరణలు తీసుకురావడానికి తన వంతుగా కృషి చేస్తానని వీసీ సజ్జనార్ చెప్పారు. మంగళవారం నగర నూతన సీపీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత బంజారాహిల్స్‌లోని ఐసీసీసీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటివరకు పండుగలు, ఉత్సవాలన్నీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించామని, అదే తరహాలో మత సామరస్యాన్ని కొనసాగిస్తూ నగరంలో ఎలాంటి కమ్యూనల్ గొడవలు కాకుండా చూసుకుంటామని చెప్పారు.హైదరాబాద్ నగరంలో డ్రగ్స్‌పై , రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపుతామని, పీడీ యాక్టులు పెడతామని సజ్జనార్ హెచ్చరించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో ప్రధాన సమస్య డ్రగ్స్ అని, దీనివల్ల యువత, వారి కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయని చెప్పారు. డ్రగ్స్ కేసులో పట్టుబడిన వారి కేసులు తిరిగి పరిశీలిస్తామని, నిందితుల డేటాబేస్ తయారు చేస్తామని చెప్పారు. డ్రగ్స్ సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇరత రాష్ట్రాల డ్రగ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో సమన్వయం చేసుకుంటామని చెప్పారు.డ్రగ్స్ విషయంలో ఇప్పుడున్న టీమ్ బాగానే పనిచేస్తున్నదని, అవసరమైతే మరింత సిబ్బందిని కేటాయించి డ్రగ్స్ రవాణాను అరికడతామని చెప్పారు. రోజుకో కొత్తరకం సైబర్ నేరాలు వెలుగుచూస్తున్నాయని, సైబర్ నేరాలను అరికట్టేందుకు హైదరాబాద్ పోలీసులు అనేక చర్యలు చేపట్టారని చెప్పారు.సైబర్ నేరగాళ్లు ఎక్కువగా వృద్ధులను టార్గెట్ చేసి మోసం చేస్తున్నారన్నారు. సైబర్ నేరాలపై అవగాహన లేక చాలామంది మోసపోతున్నారని, ఓటీపీలు, డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి ఫ్రాడ్‌లపై నగర ప్రజలు అవగాహన పెంచుకోవాలని, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరుతో వచ్చే ప్రకటనలు, కాల్స్, సోషల్‌మీడియా యాప్స్‌పై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సజ్జనార్ సూచించారు. డిజిటల్ అరెస్టుల పేరుతో వచ్చే కాల్స్‌ను నమ్మవద్దని సూచించారు.ఆన్‌లైన్ బెట్టింగ్‌తో యువత బాగా చెడిపోతున్నదని సజ్జనార్ చెప్పారు. ఈజీమనీ కోసం యువత బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పెట్టి నష్టపోతున్నదని, ఒకకేసులో కొడుకు చనిపోయిన తెల్లవారే తండ్రి కూడా చనిపోయారని.. ఈ కేసు తనను చాలా బాధపెట్టిందన్నారు. ముఖ్యంగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేయవద్దని సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయర్స్, వీఐపీలను కోరారు. కల్తీ ఆహారంపై ప్రత్యేక దృష్టి పెడతామని, ఇందుకోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి, నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.డ్రంకెన్ డ్రైవర్స్ రోడ్ టెర్రరిస్టులని, వారు సూసైడ్ బాంబ్‌లాంటి వారని సజ్జనార్ పేర్కొన్నారు. డ్రంకెన్ డ్రైవ్‌పై తనిఖీలు ముమ్మురం చేస్తామని, ఎవరైనా మద్యం తాగి రోడ్లపైకి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎవరైనా డ్రంకర్స్ వాహనం నడుపుతూ ప్రమాదం జరిగితే అమాయకులు బలవుతున్నారని, అటువంటి వారిపట్ల కఠినంగా ఉంటామని చెప్పారు. నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, జీఎస్టీ తగ్గిన తర్వాత వాహనాల కొనుగోళ్లు పెరిగాయని సజ్జనార్ తెలిపారు. ఈ ట్రాఫిక్ సమస్యను తగ్గించడమే లక్ష్యంగా పని చేస్తామని సీపీ చెప్పారు. సరైన ప్రణాళికతో ప్రజల రోడ్డు సమయం ఆదా చేయడానికి కృషి చేస్తామన్నారు.సీసీటీవీలు చాలా ముఖ్యమని, నగరంలోని ప్రతీ బిల్డింగ్‌పై సీసీ కెమెరాలు ఉండేలా చేస్తామని సీపీ చెప్పారు. పోలీసుల్లో ఉత్తమంగా విధులు నిర్వర్తించిన వారిని గుర్తించి వారికి రివార్డులు, రికగ్నేజేషన్ కల్పిస్తామని సీపీ చెప్పారు. సివిల్‌మ్యాటర్‌తో పాటు ఇల్లీగల్ విషయాల్లో పోలీసులు తలదూరిస్తే కఠిన చర్యలుంటాయని సజ్జనార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ సీపీ విశ్వప్రసాద్, జాయింట్ సీపీలు జోయల్‌డేవిస్, పరిమళ హనానూతన్, డీసీపీలు అపూర్వరావు, శ్వేత, శిల్పావల్లి, రశ్మిపెరుమాళ్, ధారాకవిత, లావణ్యానాయక్, చంద్రమోహన్, చైతన్యకుమార్, వైవీఎస్ సుధీంద్ర, బాలస్వామి, రాహుల్‌హెగ్డే, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.మంగళవారం ఉదయం సరిగ్గా 8.28గంటలకు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా వీసీ సజ్జనార్ బాధ్యతలు చేపట్టారు. దుర్గాష్టమి, మంగళవారం మంగళప్రదమైన రోజుగా కర్ణాటక ప్రజలు భావిస్తారు. ఈ క్రమంలోనే దుర్గాష్టమి కూడా కలిసిరావడంతో తన కూతుళ్లతో కలిసి ఐసీసీసీకి వచ్చిన సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు. హెూం సెక్రటరీగా బదిలీ అయిన పాత సీపీ సీవీ.ఆనంద్.. సజ్జనార్‌ను ఐసీసీసీలో స్వాగతించి ఆయనకు బాధ్యతలు అప్పగించారు. సర్వమత ప్రార్థనల నడుమ సజ్జనార్ సీపీగా బాధ్యతలు స్వీకరించారు.

# సినీ ప్రముఖులతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల కీలక భేటీ




తెలుగు సినిమా పరిశ్రమను దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్న పైరసీ భూతం వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరో తెలిసి సినీ ప్రముఖులు నివ్వెరపోయారు. తాము ప్రచారం చేస్తున్న బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులే పైరసీ ముఠాలకు నిధులు సమకూరుస్తున్నారనే చేదు నిజం వారిని తీవ్రమైన షాక్‌కు గురి చేసింది. ఈ విషయం తెలియడంతో, భవిష్యత్తులో బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన ఎలాంటి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనకూడదని టాలీవుడ్ ఏకగ్రీవంగా నిర్ణయించుకుంది.

ఇటీవల భారీ పైరసీ ముఠాలను అరెస్ట్ చేసిన హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు, ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేసేందుకు మంగళవారం నగరంలో సినీ పరిశ్రమ పెద్దలతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అగ్ర హీరోలు చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, నాగచైతన్యతో పాటు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, పలువురు దర్శకులు, డిజిటల్ మీడియా కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా పోలీసులు ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పైరసీ ముఠాల పనితీరును వివరించారు. సినిమాలు థియేటర్లలోకి రాకముందే హెచ్‌డీ క్వాలిటీ ప్రింట్లు ఎలా బయటకు వస్తున్నాయో చూసి అందరూ ఆశ్చర్యపోయారు. డిజిటల్ మీడియా సంస్థల సర్వర్లలో ఉన్న బలహీనమైన సైబర్ భద్రతను ఆసరాగా చేసుకుని హ్యాకర్లు సినిమాలను దొంగిలిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ హ్యాకర్లకు, పైరసీ ముఠాలకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు భారీగా డబ్బు చెల్లిస్తున్నారని ఆధారాలతో సహా వివరించారు.ఈ మొత్తం వ్యవహారం తెలుసుకున్న డిజిటల్ మీడియా కంపెనీలు తమ సైబర్ భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేసుకుంటామని, సర్వర్ల రక్షణ కోసం మరింత ఖర్చు చేస్తామని హామీ ఇచ్చాయి. తెలుగు సినిమా పరిశ్రమను కాపాడటానికి పోలీసులు చేస్తున్న కృషిని హాజరైన సినీ ప్రముఖులందరూ మనస్ఫూర్తిగా అభినందించారు.పైరసీ ముఠా గుట్టురట్టు చేసిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు త్వరలోనే ఓటీటీ పైరసీ కంటెంట్ సైట్ అయిన 'ఐబొమ్మ' నిర్వాహకులను పట్టుకుంటామని చెప్పారు. దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి, అధునాతన పరికరాలు వాడి పైరసీ ముఠాను పట్టుకున్నామని, త్వరలో 'ఐబొమ్మ' నిర్వాహకులను కూడా అరెస్ట్ చేస్తామని సీవీ ఆనంద్ వెల్లడించారు.

## ట్రంప్ తీరుతో కీలకమైన భారత్‌ను కోల్పోయే ప్రమాదం ఉంది:

రష్యా నుంచి పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తున్న చైనాను వదిలి, కేవలం భారత్‌పై టారిఫ్ పేరుతో ఆంక్షలు విధించడం సరికాదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీరును ఆ దేశ మాజీ జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్ విమర్శించారు. భారత్ విషయంలో ట్రంప్ అనుసరిస్తున్న విధానాన్ని ఆయన తప్పుబట్టారు. చైనా, రష్యాను విడిచిపెట్టి కేవలం భారత్‌పై సుంకాలు విధించడమేమిటని ఆయన ప్రశ్నించారు.

ఈ సుంకాలను వాణిజ్యం గురించి కాకుండా వ్యక్తిగత కక్షతో విధిస్తున్నట్లుగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ట్రంప్ అనాలోచిత నిర్ణయాల వల్ల అమెరికా ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వామిని కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ కొన్ని లక్ష్యాలతో రెండోసారి అధికారంలోకి వచ్చారని, అందుకోసం ఆయన దేనికైనా సిద్ధమవుతున్నారని విమర్శించారు.అమెరికా రాజకీయాల్లో ఏమాత్రం ఆమోదయోగ్యం కాని విధంగా ఆయన వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. అమెరికాలో గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి పరిస్థితులు రాకూడదని జాన్ బోల్టన్ ఆకాంక్షించారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత ఇల్లు కూల్చివేత.. ఉత్తర ప్రదేశ్‌లో రాజకీయ దుమారం

రోడ్డు విస్తరణలో భాగంగా ఒలింపియన్, హాకీ మాజీ ఆటగాడి ఇంటిలో కొంత భాగాన్ని అధికారులు కూల్చివేయడం ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో రాజకీయ దుమారం రేపింది. ఈ కూల్చివేతపై కాంగ్రెస్ సహా విపక్షాలు విమర్శలు చేస్తుండగా, కూల్చివేతలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని మాజీ ఆటగాడి భార్య స్పష్టం చేశారు.1980 ఒలింపిక్స్‌లో భారత్ స్వర్ణపతకం సాధించిన జట్టులో మహమ్మద్ షాహిద్ సభ్యుడు. 2016లో ఆయన మృతి చెందారు. షాహిద్ పూర్వీకుల ఇల్లు కచేరీ-సంధహా మార్గంలో ఉంది. రోడ్డు విస్తరణలో భాగంగా అధికారులు ఆ ఇంటిలోని కొంత భాగాన్ని బుల్డోజర్లతో కూల్చివేశారు.ఈ కూల్చివేతపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్మశ్రీ మహమ్మద్ షాహిద్ ఇంటిని బీజేపీ ప్రభుత్వం కూల్చివేసిందని, ఇది కేవలం ఇల్లు కాదని, దేశ క్రీడా వారసత్వానికి నిదర్శనమని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. కాశీలోని ప్రముఖులను అవమానించే బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరని ఆయన అన్నారు.

ఆజాద్ సమాజ్ పార్టీ అధినేత, ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ కూడా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బీజేపీ బుల్డోజర్ ప్రభుత్వానికి మానవత్వం, దేశ వీరులపై గౌరవం లేవని మండిపడ్డారు. అయితే ఈ కూల్చివేతకు సంబంధించి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని షాహిద్ భార్య పర్వీన్ పేర్కొన్నారు. ఈ మేరకు తమకు నష్టపరిహారం కూడా అందిందని తెలిపారు.

## హైదరాబాద్ లో ఎల్లుండి మాంసం, మద్యం బంద్

దసరా పండుగ వేళ (అక్టోబర్ 2) హైదరాబాద్ లో మాంసం, మద్యం బంద్ కానుంది. అదే రోజున గాంధీ జయంతి రావడంతో వీటిపై నిషేధం ఉండనుంది. ఆ రోజున నగరవ్యాప్తంగా మాంసం విక్రయాలపై సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని రిటైల్ మాంసం దుకాణాలు, చికెన్ సెంటర్లు, స్లాటర్ హౌస్‌లను (కబేళాలు) అక్టోబర్ 2న తప్పనిసరిగా మూసి ఉంచాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు.

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా ఈ నిబంధనను పాటిస్తున్నట్లు కమిషనర్ తన ప్రకటనలో గుర్తుచేశారు. జీహెచ్ఎంసీ చట్టం 1955, సెక్షన్ 533%దీ% కింద స్టాండింగ్ కమిటీ చేసిన తీర్మానం ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. ఈ ఉత్తర్వులను కఠినంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సాధారణంగా దసరా పండుగ రోజు మాంసం అమ్మకాలు అత్యధికంగా ఉంటాయి. ఈసారి గాంధీ జయంతి కారణంగా దుకాణాలు మూసివేయాలన్న ఆదేశాలు రావడంతో విక్రయదారులు ఆందోళన చెందుతున్నారు. పండుగ సీజన్‌లో వ్యాపారంపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు వాపోతున్నారు. దీంతో మాంసం ప్రియులు దసరా వేడుకల కోసం ఒకరోజు ముందుగానే మాంసం కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## ఒడిశా టూ రాజస్థాన్ ఒడిశా నుంచి రాజస్థాన్‌కు హైదరాబాద్




ఒడిశా నుంచి రాజస్థాన్‌కు హైదరాబాద్ మీదుగా గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రూ. 6.25 కోట్ల విలువైన గంజాయిని రాచకొండ ఎస్ఓటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు మీడియాకు వెల్లడించారు.%రాజస్థాన్, జోదాపూర్ ప్రాంతానికి చెందిన విక్రమ్ విష్ణోయ్ అలియాస్ వికాస్ వృత్తిరీత్యా డ్రైవర్. రాజస్థాన్‌లోని జోదాపూర్ ప్రాంతంలో గంజాయి స్మగ్లింగ్ చేసే ముఠాలో ఏజెంట్‌గా పనిచేసే దేవిలాల్ ద్వారా డీసీఎం యజమాని అయిన రామ్‌లాల్, రాజస్థాన్‌లోని ఆయా ప్రాంతాలలోని స్మగ్లరకు గంజాయి సైప్లై చేసే అయూబ్‌ఖాన్‌లతో పరిచయం ఏర్పడింది. ఒడిశా మల్కాన్‌గిరి నుంచి రాజస్థాన్‌కు గంజాయి రవాణా చేస్తే ఒకో ట్రిప్పుకు రూ. 5 లక్షలు ఇస్తామంటూ విక్రమ్ విష్ణోయ్‌కి ముఠా సభ్యులు హామీ ఇచ్చారు.ఈ మేరకు టాటా అల్ట్రా ట్రక్ వాహనాన్ని విక్రమ్‌కు ఇచ్చి, అందులో రాజస్థాన్ నుంచి మహారాష్ట్ర నాందేడ్ వరకు ఐరన్ లోడ్‌ను వేసి పంపించారు. నాందేడ్‌లో లోడ్ ఖాళీ చేసిన విక్రమ్ హైదరాబాద్ నుంచి ఖమ్మంకు వెళ్లాడు. అక్కడ తన వాహనంలో సిమెంట్ సంచులు నింపుకున్నాడు, తన వాహనంలోని ట్రాలీ భాగంలో వెనుక వైపు సిమెంట్ సంచులు వేసి ముందుభాగాన్ని ఖాళీగా ఉంచాడు.ఆ తరువాత ఒడిశాలోని మల్కానిగిరి ప్రాంతానికి వెళ్లి ఒక గుర్తుతెలియని వ్యక్తి నుంచి 1210 కిలోల గంజాయి ప్యాకెట్లను తన వాహనంలో లోడ్ చేయించాడు. ఎవరికి అనుమానం రాకుండా వెనుక సిమెంట్ సంచులుండగా ముందు గంజాయి ప్యాకెట్లను నింపుకొని తిరిగి రాజస్థాన్‌కు బయలుదేరాడు. హైదరాబాద్ మీదుగా రాజస్థాన్ వెళ్తుండడంతో విశ్వసనీయ సమాచారం అందుకున్న మహేశ్వరం ఎస్ఓటీ జోన్ బృందం, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులతో కలిసి కొత్తగూడెం క్రాస్‌రోడ్డు వద్ద విక్రమ్ విష్ణోయ్ డ్రైవ్ చేస్తూ వస్తున్న వాహనాన్ని ఆపారు.అందులో తనిఖీలు నిర్వహించగా భారీ ఎత్తున గంజాయి బయటపడింది. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద లభించిన రూ. 6.25 కోట్ల విలువైన గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి సంబంధించిన కీలక ముఠా సభ్యుల కోసం గాలింపు చేపట్టారు. ఈ సమావేశంలో ఎస్ఓటీ ఎల్బీనగర్ అదనపు డీసీపీ షకీర్ హుస్సేన్, ఏసీపీ పి.సత్తయ్య, మహేశ్వరం ఇన్‌స్పెక్టర్ ఎస్ఓటీ సీపీ రవికుమార్ బృందం, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు శుభవార్త.. ఇకపై ఆన్ లైన్ లో ప్రసాదం ఆర్డర్ చేసుకోవచ్చు!

అయ్యప్ప స్వామి భక్తులకు శబరిమల ఆలయ కమిటీ శుభవార్త తెలిపింది. శబరిమల వరకూ రాలేని భక్తులు తమ ఇంటి వద్దకే స్వామి వారి ప్రసాదాన్ని తెప్పించుకునే వీలు కల్పిస్తున్నట్లు పేర్కొంది. ఆన్ లైన్ లో ఆర్డర్ చేస్తే స్వామి వారి ప్రసాదాన్ని ఇంటికే పంపిస్తామని తెలిపింది. మరొక నెల రోజుల్లో ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని ట్రావెన్‌కూర్ దేవస్వోం బోర్డు ప్రకటించింది. కౌంటర్ బిల్లింగ్ మాడ్యూల్ సాయంతో ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు వెల్లడించింది.

సత్యమేవ జయతే



### తాటిపల్లి సబ్ స్టేషన్ లో ఘనంగా నిర్వహించిన ఆయుధపూజ



( సత్యమేవ జయతే న్యూస్) మునుపల్లి మండల పరిధిలోని తాటిపల్లి సబ్ స్టేషన్ లో ఘనంగా ఆయుధ పూజను నిర్వహించడం జరిగింది . ఇందులో భాగంగా లైన్ మెన్ నాగరాజు హరికృష్ణ ఆపరేటర్స్ కృష్ణ,రామారావు, డేవిడ్ రాజు హెల్పర్స్ మన్సాన్ పల్లి రాములు, బాలరాజు తదితరులు పాల్గొని ఈ యొక్క పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది

### భారీ వర్షం కారణంగా రోడ్లు కొట్టుకుపోయినందున మరమ్మతులు చేయాలి...సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు. గోపాల్ రెడ్డి...




సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... చెరువులను తలపిస్తున్న రహదారులు వికారాబాద్ జిల్లాలో రోడ్లు రహదారులు గుంతలమైయమై వాహన దారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.రోడ్ల పైన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి.రహదారులు నిర్లక్ష్యం చేస్తూ పట్టించుకోవటం లేదు.రోడ్ల పైన ఏ గుంత %ఖ% ప్రమాదం చేస్తుందో అని వాహనదారులు భయపడుతున్నారు.ప్రభుత్వ ఏత్రాంగం రోడ్ల విషయంలో మొద్దు నిద్రలో ఉన్నారు.అధికారుల నిర్లక్ష్యం వలన రోడ్ల పైన ప్రమాదాలు జరుగుతున్నాయి. జిల్లా లో భారీ వర్షాలవలన రోడ్లన్నీ పాడు అయ్యాయి కాబటి ప్రభుత్వం వెంటనే జిల్లాలో ఉన్న రహదారులన్నీ గ్రామీణ ప్రాంతాల రోడ్లను నిధులు మంజూరు చేసి కొత్త రోడ్లను వేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ వికారాబాద్ జిల్లా కమిటీ పాడైన రోడ్లను సందర్శించి డిమాండ్ చేశారు.

### శ్రీ దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..పరిగి పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత అమ్మవారిని పరిగి ఎమ్మెల్యే %డ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు ఆశీర్వచనం అందించారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

### గ్రామాల్లో తిరగడానికి భయపడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు: వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్...





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నియోజకవర్గం అయినప్పటికీ వికారాబాద్ జిల్లాలో ప్రజల సమస్యలు పట్టించుకునే నాధుడే లేడు. మా పార్టీ నాయకులతో కలిసి వికారాబాద్ నియోజకవర్గంలోని మండలాల్లో వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటించినప్పుడు ప్రజలు ఒక్కొక్కటిగా తమ బాధలు వివరిస్తున్నారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని తమను పట్టించుకోవట్లేదని, ఓట్ల కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఒక్కరు కూడా ప్రజా సమస్యల పట్ల ఆరా తీయడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పొరపాటున కాంగ్రెస్ పార్టీ నాయకులు గానీ గ్రామాల్లోకి వెళ్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు.కరోనా మహమ్మారి విజృంభిస్తున్న విపత్కర పరిస్థితుల్లో సైతం కెసిఆర్ గారి ఆదేశాల మేరకు ప్రతి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ వీడిన ఎమ్మెల్యేలు వారు ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా వికారాబాద్ జిల్లాలో ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న బొంగునూరి కిషోర్ రెడ్డి





### దుర్గామాత మండపాల్లో, ఆలయాల్లో ప్రత్యేక పూజలు.

కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 30, సత్యమేవ జయతే ప్రతినిధి :-దేవి శరన్నవరాత్రుల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శోభాయమానంగా జరుగుతున్న దుర్గామాత పూజా కార్యక్రమాలలో కాంగ్రెస్ సీనియర్ యువ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు.ఆయన 128, డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్, బహదూర్‌పల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలు, ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో కలిసి అర్చనలు చేసి, శక్తి స్వరూపిణి అమ్మవారి ఆశీర్వాదం అందరికీ లభించాలని ఆకాంక్షించారు. పండుగ శోభను మరింత అందంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “దేవి శరన్నవరాత్రులు మన సమాజానికి ఐకమత్యం, శక్తి, స్ఫూర్తినిచ్చే పండుగనీ, అమ్మవారి ఆశీస్సులతో సమాజం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో కావాలి గణేష్, నరసింహా రెడ్డి, ప్రేమ్ మరియు భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కొలాన్ హన్మంత్ రెడ్డి..



సుభాష్ నగర్ డివిజన్లో...



రంగారెడ్డి నగర్ డివిజన్లో..

### దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజలు.. అన్న ప్రసాద వితరణ..

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30, సత్యమేవ జయతే ప్రతినిధి:-

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలాన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని దుర్గామాత అమ్మవారి మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరు అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను నియోజకవర్గ ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, నియమ నిష్ఠలతో, ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ముందుగా నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అమ్మవారి మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా ప్రాంతాల నాయకులు, వివిధ కమిటీల సంక్షేమ సంఘం సభ్యులు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



చింతల్ భగత్ సింగ్ నగర్ లో..

# స్థానిక పోరులో సత్తా చాటుదాం..!

**-కలిసికట్టుగా పనిచేస్తే విజయం మనదే**

**- ఎంపీటీసీ, జెడ్పీటీసీలో యువతకు ప్రాధాన్యం**

**- ఆరు గ్యారెంటీల విఫల అస్త్రం ప్రయోగిద్దాం**

**- కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటి చేర్చాలి**

**- తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి..**

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..తాండూరు : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుని సత్తా చాటుకుందామని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని తాండూరు, బషీరాబాద్, యాలాల, పెద్దేముల్, కోట్ పల్లి మండలాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. స్థానిక పోరులో అందరు కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. పార్టీ మద్దతు దారుల గెలుపుకోసం సైనికుల్లా పనిచేసి బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలన్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ముఖ్య మండల నాయకులతో మండల కమిటీలు, తాండూరు పట్టణ నాయకులకు ఇంచార్జీ బాధ్యతలు అప్పగించడం జరుగుతుందన్నారు.

మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామిలను అమలు చేయకుండా విస్మరించిందని అన్నారు. అదే అస్త్రంగా వాడుకుని ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఇచ్చిన హామిలను విస్మరించి భాకీ పడిన పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఇందుకు బాకీ కార్డును ఇంటింటికి చేర్చాలన్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి.. ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్ చారి, మండల పార్టీల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి. నర్సిరెడ్డి, వివిధ మండలాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమంతోనే మున్సిపాలిటీ పరిశుభ్రత : ఎమ్మెల్యే మల్లారెడ్డి



సత్యమేవ జయతే – పోచారం పోచారం : కార్మికులు క్షేమంగా ఉంటేనే మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంటుందని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం పోచారంలో ఎస్‌వైఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుడు సామల సందీప్‌రెడ్డి పోచారం మున్సిపాలిటీ కార్మికులకు దసరా కానుకగా అందజేసిన నూతన వస్త్రాలు, రూ.500 నగదును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. కార్మికులను క్షేమంగా చూసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ కార్మికులతోనే మున్సిపాలిటీలో పరిశుభ్రత కనిపిస్తుందని పేర్కొన్నారు.

తన విద్యా సంస్థలు, దవాఖానలలో దాదాపు రెండు వేల మంది కార్మికులు పనిచేస్తారని, వారిని క్షేమంగా చూసుకుంటానని మల్లారెడ్డి వివరించారు. కార్మికులు క్షేమంగా ఉంటేనే సంస్థలు పరిశుభ్రతకు నోచుకుంటాయని తెలిపారు. కార్మికులకు అనుకూలంగా మల్లారెడ్డి సమావేశంలో నినాదాలు చేశారు. అనంతరం సందీప్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి కార్మికులకు నూతన వస్త్రాలు,రూ.500 లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌వైఆర్ ట్రస్టు చైర్మన్ సామాల యాదగి రిరెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి,మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి, బోడుప్పల్,ఘట్‌కేసర్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి,బండారి శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు బి.రాజేశ్వర్‌రెడ్డి,కె.ఎం.రెడ్డి,జితేందర్ నాయక్,ఎస్.బుచ్చిరెడ్డి,కార్మికులు పాల్గొన్నారు.

## అందకారం లో వికారాబాద్ జిల్లా కేంద్రం....



వెలుగని వీధి దీపాలు ... సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.
ఒక్క సమస్య కాదు అడుగు వేస్తె సమస్య ఈ సమస్య ల వలయం లో నుండి వికారాబాద్ పట్టణం ఎప్పుడు బయట పడుతుందో....!!పట్టించుకోనే వారు ఎవ్వరు లేరు..!
జిల్లా కేంద్రం ప్రధాన %చీ=% చౌరస్తాలో ఇది పరిస్థితి. వికారాబాద్ జిల్లా కేంద్రం రోజు రోజు కు ఆగమై పోతుంది....చుట్టూ పక్కల వున్న పరిగి, తాండూర్, కొడంగల్, అభివృద్ధి చెందుతున్నాయి కానీ వికారాబాద్... లో రోడ్ల మాట దేవుడెరుగు... కానీ కనీసం జిల్లా కేంద్రం లో లైట్లు వెలగడం లేదు,,పలువురు ఆరోపిస్తున్నారు..

## మాజీ'ల భేటీ.. పొలిటికల్ మజా..!

### - నారాయణరావుతో పైలెట్ మంతనాలు

### - చర్చనీయాంశంమైన పరిణామాలు

### మహారాజుల మద్దతు

### ఎటువైపో అనేదానిపై ఆసక్తి:



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..తాండూరు, : వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంకు చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల భేటీ.. పొలిటికల్ మజా అంటే రుచిచూపిస్తోంది. ఒకరు కాంగ్రెస్, మరోకరు బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు ఒక్క చోట కనిపించడం రాజకీవర్గాలలో చర్చకు దారితీసింది.

వారిద్దరిలో ఒకరు నారాయణ రావు, మరొకరు పైలెట్ రోహిత్ రెడ్డి గమనార్హం. సుదీర్ఘకాలం తరువాత తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నియోజకవర్గానికి వచ్చారు. వచ్చిరాగానే తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని తాండూరు, బషీరాబాద్, యాలాల, పెద్దేముల్, కోట్‌పల్లి మండలాలకు చెందిన మాజీ ఎంపీటీసీలు, మాజీ జెడ్పీటీలు, మాజీ సర్పంచులతో సమావేశం నిర్వహించారు. అచ్చంగా ఈ సమావేశం స్థానిక ఎన్నికలలో ఎలా గెలవాలనే అంశాలపై సాగింది.
ఇదిలా ఉండగా కొద్ది సేపటి తరువాత మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సొంత మండలం అయిన బషీరాబాద్‌కు వెళ్లారు. బషీరాబాద్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు నివాసానికి చేరుకున్నారు. ఈ పరిణామం రాజకీయ వర్గాలలో ఆసక్తికరంగా మారింది. ప్రస్తుత రాజకీయాలపై ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు చర్చించుకున్నట్లు తెలుస్తోంది. కొన్ని రోజుల క్రితం రోహిత్ రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి, బాబాయి శ్రీశైల్ రెడ్డిలు కూడా మాజీ ఎమ్మెల్యే నారాయణవుతో భేటి అయిన సంగతి తెలిసింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో మహారాజుల మద్దతు ఎలాంటి టర్నింగ్ తీసుకుంటుందే వేచి చూడాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## బొడ్రాయి పండుగ రోజు డబ్బులు కొట్టలేదని, దళితులపై దాడి చేసిన నిందితులని వెంటనే అరెస్టు చేయాలి.కెవిపిఎస్ ఎమ్మార్పీఎస్ డిమాండ్....

. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా...మంగళవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో దళితులపై దాడి చేసిన అరెస్ట్ చేయాలని కెవిపిఎస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయంలో పిర్యాదు ఇవ్వడం జరిగింది.అనంతరం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుభాష్ మాదిగ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం ఇండాపూర్ గ్రామంలో బొడ్రాయి పండుగ చేయాలని గ్రామ మాజీ సర్పంచులు పిల్లి కళ్ళ నరసింహులు,చెన్నారం సంతోష్ కుమార్, చెన్నారం నరసింహులు గ్రామంలోని అన్ని కులాస్తుల ప్రతి ఇంటికి 2000 రూపాయలు చింతల్ గా తీసుకోవడం జరిగింది బొడ్రాయి పండుగ మొదటి రోజు ఇందాపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయం ముందు ధ్వజస్తంభం ఏర్పాటు చేసిన తర్వాత గ్రామ ప్రజలందరికీ భోజనాలు ఏర్పరచడం జరిగింది హనుమాన్ గుడి పైన అగ్ర కులస్తులైన బీసీలకు భోజనం ఏర్పరచడం జరిగింది.అదేవిధంగా దళితులకి హనుమాన్ గుడి మెట్ల కింద భోజన ఏర్పరచడం జరిగింది.దళితులకు దళితులకు దళితులకు ఏర్పాటుచేసిన భోజనము అయిపోయినందువల్ల, బీసీలకు ఏర్పాటు చేసిన గుడి పైన భోజనం దగ్గరికి నందారం రాములు, నందరం సాయిలు ప్లేట్లు తీసుకొని భోజనం దగ్గరికి వెళ్లినందుకు మీరు పైకి ఎందుకు వచ్చారు మీకు కింద భోజనాలు ఉన్నాయి కదా మీరు పైకి రా వద్దని అందరి ముందు బహిరంగంగా అవమానపరిచి నెట్టి వేయడం జరిగింది.అదే సందర్భంగా దళిత మహిళలు గుడి దగ్గరికి భోజనం చేయడానికి వస్తుండగా అక్కడ ఉన్నటువంటి బీసీ యువకులు పెద్దకాపులు వస్తున్నారని వ్యంగంగా నవ్వుతూ అవహేళన చేయడం జరిగింది.బొడ్రాయి పండుగ రెండవరోజు దళితులు వారి గల్లీలో ఎల్లమ్మ గుడి దగ్గర బొడ్రాయి పండగ చేసుకోవడం జరిగింది.సాయంత్రం 7:00 నిమిషాలకు మీదింటి రవికుమార్,ఆటో తీసుకొని గ్రామంలోని బిసి వాడలో ఉన్న కళ్ళు




దుకానికి కళ్ళు పెట్టెల కోసం వెళ్తుండగా అక్కడున్నటువంటి బీసీ కులానికి చెందిన చెన్నారం రమేష్,గోల్ల నర్సప్ప, చెన్నారం నవీన్, చెన్నారం ఆదిత్య, చెన్నారం శ్రీశైలం,చెన్నారం శివకుమార్,బొర్రా లాలప్ప,చెన్నారం మల్లప్ప, గొల్ల రామచందర్, మరికొంతమంది కలిసి ఆటో ఆపి తాళం తీసుకొని ఆటో అద్దం ధ్వంసం చేసి రవికుమార్ను యువకులను ముగ్గురు యువకులను అతి దారుణంగా విచక్షణ విచక్షణ రహితంగా దాడి చేసి,మాదిగ లంజకొడుకుల్లారా బొడ్రాయి పండుగకు డబ్బులు కొట్టకుండా మా బీసీ వాళ్లకు ఆటో తీసుకొస్తారారని నానా బూతులు తిడుతూ మేము తలుచుకుంటే మీ ఇండ్లను పిట్టలు పోసి తగలబెడతామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నియోజకవర్గంలో బొడ్రాయి పండుగ ల పేరుతో,దుర్గామాత పేరుతో దళితులు డప్పు పట్టకుండా,అగ్రకులాసులు చెప్పినట్టు వినకుండా దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అన్నారు.ముఖ్యమంత్రిలి నియోజకవర్గంలోనే ఈ రకంగా కుల వివక్ష అంటరానితనం,దళితుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందోదాడులు జరుగుతుంటే రాష్ట్రవ్యాప్తంగా దళితుల పరిస్థితి ఏ విధంగా ఉందో పరిస్థితి కనిపిస్తా ఉంది. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్ దౌల్తాబాద్ మండలంలోని ఇందాపూర్ గ్రామాన్ని సందర్శించి నిందితులను వెంటనే అరెస్ట్ చేసి ఆ గ్రామంలో దళితులకు రక్షణ కల్పించి,గ్రామంలో పోలీస్ ప్రికటింగ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.లేనిచో ఎస్సీఎస్టి కమిషన్ చైర్మన్ గానీ,రాష్ట్ర మానవ హక్కుల సంఘానికి పీరియడ్ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కిందికేరి మహేష్,మీదికే రవికుమార్,నందారం రాములు,నందరం సాయిలు సుతారి నరసింహులు,దొబ్బిలంజలప్ప,నందారం లాలప్ప,మీ ఇంటి మొగులప్ప, కిందికేరి నరేష్,ఎరా రమేష్ ఎర్ర రమేష్, తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న స్నేహితులు

### స్వర్గస్తులైన తోటి క్లాస్మేట్ కుటుంబాలకు ఆర్థిక సహాయం, భరోసా..

లి కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30, ( సత్యమేవ జయతే ప్రతినిధి):-
నేటి సమాజంలో ఎవరికి వారు యమునా తీరే అన్నట్లుగా జీవిస్తున్న పరిస్థితుల్లో... స్వర్గస్తులైన తమతో పాటు చదువుకున్న స్నేహితుల కుటుంబలకు ఆత్మస్థైర్యాన్ని కల్పిస్తూ ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు తోటి స్నేహితులు. ఇలాంటి స్నేహితులు నేటి సమాజంలో ఇంకా ఉన్నారంటే అతిశయోక్తి కాదు. దానికి నిలువెత్తు నిదర్శనమే ఈ పూర్వ విద్యార్థులు.
వివరాల్లోకి వెళితే... సిద్దిపేట జిల్లా తొగుట మండలం తొగుట గ్రామంలో 1991-92 సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులలో ఒకరైన వెంకట్రావుపేట గ్రామస్థులు సిరిసిల్ల.రాజేశం సెప్టెంబర్ నెలలో ఆకస్మిక మరణం చెందగా, తొగుట గ్రామానికి చెందిన లక్ష్మి గతంలో తన భర్తను కోల్పోవడం జరిగింది. విషయం తెలుసుకున్న తోటి మిత్రులు వారి అంత్యక్రియలో పాల్గొని దహన సంస్కారాలను నిర్వహించారు. వారి కుటుంబాలకు ఆత్మస్థైర్యాన్ని కల్పిస్తూ ఆర్థిక పరిస్థితిని గమనించారు. వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పిస్తూ కొంత ఆర్థిక సహాయాన్ని





అందించాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా 19 మంది (పూర్వ విద్యార్థులు) స్నేహితులు కలిసి వారి స్తోమతకు తగ్గ ఆర్థిక సహాయం అందించేందుకు డబ్బులు సమకూర్చి ఆ కుటుంబాలకు అందజేశారు. రాజేశం కుటుంబానికి భరోసా కల్పిస్తూ వారి పిల్లల చదువులు పూర్తి అయ్యాక ఉద్యోగాల విషయంలో తమ పరిధిలో సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. సహాయాన్ని అందించిన మిత్రులకు భాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమానికి శ్రీరామ శర్మ, నాగరాజు, అతహర్ ( అత్తర్ ), రాంరెడ్డి, రాంచంద్రా రెడ్డి,రఘువర్ధన్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి, విశ్వనాథ్, యెల్లాగౌడ్, ( రాము ), యెర్రం పెంటయ్య, నందనం శ్రీశైలం, గోపాల్ రెడ్డి, జిల్లా రమేష్, గంగా ప్రసాద్, నర్సింహా రెడ్డి, నజీరోద్దీన్, ఇస్మాయిల్, జే.నర్సింలు, సుతారి రమేష్ లు ఆర్థిక సహాయాన్ని అందించారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3.98 లక్షలు..

### యువ ఓటర్లు ఎంత మంది అంటే..?

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి త్వరలోనే ఉప ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలో ఉప ఎన్నిక నిర్వహణకు ఎన్నికల అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి సంబంధించి తుది ఓటర్ల జాబితాను ఎన్నికల అధికారులు మంగళవారం మధ్యాహ్నం విడుదల చేశారు.
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,98,982 మంది కాగా, ఇందులో పురుష ఓటర్లు 2,07,367 మంది, మహిళా ఓటర్లు 1,91,590 మంది, ట్రాన్స్‌జెండర్లు 25 మంది ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. గత ఎన్నికలతో పోల్చితే ఈ నియోజకవర్గంలో 1.61 శాతం మంది ఓటర్లు పెరిగారు. ఇక 80 ఏండ్ల వయసు పైబడిన వారిలో పురుష ఓటర్లు 3,280 మంది, మహిళా ఓటర్లు 2,772 మంది ఉన్నారు. 18 నుంచి 19 ఏండ్ల వయసున్న వారు 6,106 మంది ఓటర్లు ఉన్నారు. దివ్యాంగ ఓటర్లు 1,891 మంది ఉన్నారు. ఇందులో చూపులేని వారు 519, శారీరక వైకల్యం ఉన్న వారు 667, వినికిడి లోపం ఉన్న వారు 311, ఇతర వైకల్యం ఉన్నవారు 722 మంది ఉన్నారు. ఎన్నారై ఓటర్లు 95 మంది ఉన్నట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.



జూబ్లీహిల్స్ నియోజకవర్గం వ్యాప్తంగా మొత్తం 139 లోకేషన్లలో 407 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 2వ తేదీన విడుదల చేసిన ప్రాథమిక జాబితాలో 3,92,669 ఓటర్లు ఉండగా.. సవరణల అనంతరం కొత్తగా 6,976 మంది ఓటర్లు

## సంగారెడ్డి జిల్లాలో మంజీరా నదిలో దూకి యూట్యూబర్ ఆత్మహత్య

సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా చౌటాకూర్ మండలం శివంపేట బ్రిడ్జి వద్ద మంగళవారం మధ్యాహ్నం విషాదకర ఘటన చోటుచేసుకుంది. జోగిపేట ఇందిరానగర్ కాలనీలో నివసిస్తున్న లోకేశ్ అనే యువ యూట్యూబర్ మంజీరా నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సీసీటీవీ కెమెరాల్లో రికార్డైన దృశ్యాల ప్రకారం, మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో లోకేశ్ కారు ఆపి, దానిలోంచి బయటకు వచ్చి, బ్రిడ్జి రెయిలింగ్ పై నుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీరా నదిలోకి దూకాడు. ఈ దృశ్యాలు చూసిన స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని వెలికి తీయడానికి గాలింపు చర్యలు చేపట్టారు.
లోకేశ్ గత ఏడాది నుంచి "క్లింకర్" అనే యూట్యూబ్ ఛానెల్‌ను నిర్వహిస్తున్నట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో వెల్లడించారు.



అతను ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నాడనే విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనతో జోగిపేటలో విషాదం నెలకొంది. స్నేహితులు, స్థానికులు లోకేశ్ ఆత్మహత్యపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, సోషల్ మీడియాలో సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# మంత్రి పొంగులేటికి ఒక న్యాయం.. మాజీ ఆర్మీ జవాన్‌కు మరో న్యాయమా..? : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుల అక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తున్నందుకు కాంగ్రెస్ నాయకులు, పోలీసులు కలిసి తనను అనేక రకాలుగా వేధిస్తున్నారంటూ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం మండల అధ్యక్షుడు బానోత్ రవి (ఆర్మీ రవి) సోమవారం ఆత్మహత్యకు యత్నించిన సంగతి తెలిసిందే.

ఈ ఘటనపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఒక న్యాయం, పేద గిరిజన బిడ్డలకు మరో న్యాయమా? చట్టం చెబుతున్నది ఇదేనా అని తెలంగాణ పోలీసులను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు.

మాజీ ఆర్మీ జవాను బానోత్ రవి ఖమ్మంలో పోలీసు కమిషనర్ ఆఫీసు ముందు ఆత్మహత్యాయత్నం చేసి ఇప్పటికి దాదాపుగా 24 గంటలు అవుతున్నది. బాధితుడు ప్రైవేటు ఆసుపత్రిలో చావుతో పోరాడుతున్నాడు. ఇంత వరకు ఎఫ్ఐఆర్ దాఖలు కాలేదు. ఎందుకని అడిగితే ఇంతవరకు బాధితుడు చికిత్స పొందుతున్న ఆసుపత్రి నుండి మెడికో లీగల్ సర్టిఫికెట్‌కు సంబంధించి ఇంటిమేషన్ రాలేదంట. రాకపోతే మీరే తీసుకొని సుమోటో కేసు చేయవచ్చు కదా? అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు.

బానోత్ రవి సూసైడ్ ప్రయత్నమే ఒక కట్టుకథ అని పోలీసు అధికారులు కట్టుకథలు అల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఫిర్యాదులో పొంగులేటి పేరు లేకుండా ఇవ్వమంటున్నారంట. రేపు హాస్పిటల్ రికార్డులు కూడా



తారుమారు అవుతాయి. బానోత్ రవి మీద ఉల్టా కేసు పెట్టినా ఆశ్చర్య పోనవసరం లేదు. ఎందుకంటే మంత్రి పొంగులేటి గారిని రక్షించాలి కదా! మన హెూం మంత్రి రేవంత్ రెడ్డి గారు ఎక్కడ..? ఇదే అదునుగా మంత్రి గారితో బేరసారాలు జరుపుతున్నారా?? అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు.

తెలంగాణ డీజీపీ గారు.. మీకు డీజీపీగా ఇది చివరి రోజు.. మరణ వాంగ్మూలం ఆధారంగా ఎఫ్ఐఆర్ ఇష్యూ చేసి ఒక్క గిరిజన కుటుంబానికి న్యాయం చేసి గద్దె దిగండి. పేద వర్గాలు గుర్తు పెట్టుకుంటారు అని డీజీపీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

# సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించిన అతి పెద్ద బతుకమ్మ వేడుక గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది

## -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించిన అతి పెద్ద బతుకమ్మ వేడుక ప్రపంచ రికార్డు సాధించింది. ఈ వేడుకలో వేలాది మంది మహిళలు పాల్గొని సాంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ చుట్టూ ఆడిన ఆటలు, పాటలు అద్భుతంగా కనువిందు చేశాయి. ఈ బతుకమ్మ అతిపెద్ద బతుకమ్మగా మాత్రమే కాకుండా, ప్రపంచంలోనే అతిపెద్ద జానపద సంప్రదాయ నృత్యంగా కూడా గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకుంది. ఈ విజయంపై ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు సంతోషం వ్యక్తం చేస్తూ, తెలంగాణ సాంప్రదాయం, జానపద కళల గొప్పతనాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన ఈ ఘనత తెలంగాణ ప్రజల గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు గారిని, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ గారిని, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ వల్లూరు క్రాంతి గారిని ముఖ్యమంత్రి గారు అభినందించారు. తదనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు గారు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ గారు, టూరిజం ఎండీ వల్లూరు క్రాంతి గారు ముఖ్యమంత్రి గారి జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, ప్రభుత్వ



సహకారం మరియు ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయంతో తెలంగాణ సాంప్రదాయ పండుగ అయిన బతుకమ్మకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం రాష్ట్రానికి ఎంతో గౌరవకారణమని, ఇకపై తెలంగాణ పండుగలను ప్రపంచ స్థాయిలో మరింత ప్రాచుర్యం పొందేలా కృషి చేస్తామని మంత్రి గారు వెల్లడించారు.

# జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

## -ప్రత్యేక పూజలు నిర్వహించిన కేటీఆర్ దంపతులు





సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : జూబ్లీహిల్స్‌లోని ప్రసిద్ధ పెద్దమ్మతల్లి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) దంపతులు ఆలయాన్ని సందర్శించారు. మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆలయానికి వచ్చిన కేటీఆర్ దంపతులు పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్ద సంఖ్యలో కేటీఆర్ దంపతులను ఆత్మీయంగా స్వాగతించారు. స్థానిక భక్తులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఆలయంలో ఉత్సవ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చారు. దేవీ శరన్నవరాత్రి సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం ఒక పవిత్రమైన సందర్భమని కేటీఆర్ దంపతులు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పెద్దమ్మతల్లి ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రజలకు సుభిక్షం, శాంతి చేకూరాలని వారు ఆకాంక్షించారు. జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మతల్లి ఆలయం దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో విశేష ప్రాధాన్యం సంతరించుకుంటూ, ప్రతిరోజూ వేలాది మంది భక్తులను ఆకర్షిస్తోంది. ఈ సందర్శనతో ఆలయ ఉత్సవాలకు మరింత ప్రత్యేకత చేకూరింది.

## ఈ కుర్రాళ్లు గ్రేట్..!

### - వర్షానికి దెబ్బతిన్న రోడ్డుపై గుంతల పూడ్చివేత



నర్సపూర్ యువకుల శ్రమదానినికి ఫిదా..... సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... తాండూరు, : కుర్రాళ్లు అంటే అల్లరి చిల్లరగా తిరుతారనే కాదు.. సామాజిక సేవకు తోడ్పాడుతారని తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండల కుర్రాళ్లు నిరూపించారు. నర్సాపూర్ గ్రామానికి చెందిన యువకులు శ్రమదానం మనసుదోచుకున్నారు.

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నర్సాపూర్ నుండి ఇంధూర్ మధ్యలో వాగు బ్రిడ్జి పెచ్చులు పోవడంతో గుంతలు పడి రాకపోకలకు ఇబ్బంది కలిగింది. ఇది గమనించిన నర్సాపూర్ గ్రామయువకులు ఆ గుంతలను పూడ్చడం జరిగింది. యువకులంతా చేయి చేయి కలిపి గంటల పాటు శ్రమించి రోడ్లుపై గుంతలు పూడ్చి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు. దీంతో అటుగా వెళ్ళే ప్రయాణికులు ఆ గ్రామ యువకులను అభినందించారు.
కుర్రాళ్ల సామాజిక స్పృహకు ఫిదా అయి.. గ్రేట్ యూత్ అనిపిచంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి కిరణ్ కుమార్ సాగర్, నరేందర్, మల్లేశం, నరేష్, అనిల్, ప్రశాంత్, నరేందర్, నాని, ధనుష్, ప్రవీణ్, అశోక్ తదితరులు ఉన్నారు.

## నవాబుపేట్ రాజకీయం హెూరాహెూరీ:





సత్యమేవ జయతే - వికారాబాద్ జిల్లా / నవాబుపేట్:నవాబుపేట్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. నవాబుపేటలో మంగళవారం జరిగిన %దీ=నా% (భారత్ రాష్ట్ర సమితి) పార్టీ కార్యకర్తల సమావేశం జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామాలకు వేదికైంది. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హాజరైన ఈ సభలో %===% (రీజినల్ రింగ్ రోడ్డు) బాధితుల సమస్యలు, ఇతర పార్టీల నుండి %దీ=నా% లో భారీ చేరికలు ప్రధానంగా చర్చకు వచ్చాయి.

%===% రైతులకు సబితా ఇంద్రారెడ్డి భరోసా
నవాబుపేట మండలంలోని %===% బాధితులు తమ భూములు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ సభలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి మెమోరాండం సమర్పించారు. దీనిపై తక్షణమే స్పందించిన సబితా ఇంద్రారెడ్డి, "%===% విషయంలో రైతులకు న్యాయం జరిగేలా చూస్తా. వారికి %దీ=నా% పార్టీ అండగా ఉంటుంది" అని హామీ ఇచ్చారు. గతంలో సీఎం కేసీఆర్ పంట నష్టపోయిన రైతులను ఆదుకున్న ఘనతను ఆమె గుర్తు చేశారు. ఆమె భరోసాతో %===% బాధితులలో కొంత ఉపశమనం లభించింది.

బీజేపీ నేత నరేందర్ రెడ్డి %దీ=నా% లో చేరికల జోరు!
మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి చెందిన కీలక నాయకుడు నరేందర్ రెడ్డి తన అనుచరులతో కలిసి భారీగా %దీ=నా% పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆమె సాదర స్వాగతం పలికారు. త్వరలో జిల్లాలో కాంగ్రెస్, బీజేపీలు ఖాళీ అవుతాయనే ఆమె వ్యాఖ్యలకు ఈ చేరికలు మరింత బలం చేకూర్చాయి. ఈ వేదికపై చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు ప్రత్యేక కుర్చీ కేటాయించి సబితా ఇంద్రారెడ్డి స్వయంగా ఆహ్వానించడం పార్టీ వర్గాలలో ప్రాధాన్యత సంతరించుకుంది.

స్థానిక సంస్థల రిజర్వేషన్లు, ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శల జడివాన
మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

మహిళా రిజర్వేషన్లపై సబితా అభ్యంతరం: స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై సబితా ఇంద్రారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో 50 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయగా, ప్రస్తుతం కేవలం 30-40 శాతం మాత్రమే కేటాయించడం మహిళలకు జరిగిన అన్యాయమని ఆమె ఆరోపించారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో, వంద రోజుల్లో అమలు చేస్తామన్న గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సబితా ఇంద్రారెడ్డి, మెతుకు ఆనంద్ ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడుస్తున్నా అభివృద్ధి శూన్యమని, కోతలు తప్ప అభివృద్ధి లేదని ఎద్దేవా చేశారు.

మెతుకు ఆనంద్ ఫైర్: మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కాంగ్రెస్ నాయకత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి, స్పీకర్ సొంత జిల్లాలైనప్పటికీ వికారాబాద్ జిల్లా ప్రజల సమస్యలను పట్టించుకునే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. "ఓట్ల కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ప్రజల సమస్యలు వినడానికి భయపడుతున్నారు. పొరపాటున గ్రామాల్లోకి వెళ్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని" ఆయన హెచ్చరించారు.

రైతు సమస్యల పట్ల నిర్లక్ష్యం: అధిక వర్షాలతో అన్నదాతలు పంటలు నష్టపోయి ఆందోళనలో ఉన్నా, ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు.

స్థానిక ఎన్నికల్లో %దీ=నా% గెలుపు ఖాయం: మెతుకు ఆనంద్ ధీమా
స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా ప్రజలు %దీ=నా% పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ మెతకు ఆనంద్ గారు, నాగేందర్ గౌడ్ గారు,నూలి శుభప్రద్ పటేల్ గారు, విజయ్ కుమార్ గారు, దయాకర్ రెడ్డి గారు, భాస్కర్ రెడ్డి గారు, బందయ్య గౌడ్ గారు, విజయ్ కుమార్ గారు,బొమల కృష్ణ గారు, నరేందర్ రెడ్డి గారు, పురుషోత్తం చారి గారు, విజయ్ గారు, మొహమ్మద్ గౌస్ గారు, నరేందర్ రెడ్డి, శాంత్ కుమార్ గారు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొత్తం మీద, నవాబుపేట సభ ద్వారా %దీ=నా% పార్టీ రైతుల సమస్యలపై గట్టిగా నిలబడటంతో పాటు, ఇతర పార్టీల నుండి చేరికలను ప్రోత్సహిస్తూ జిల్లాలో తమ పట్టును పెంచుకునే వ్యూహాన్ని మరింత బలంగా అమలు చేస్తోందని స్పష్టమవుతోంది.

## కొత్తగూడెం అభివృద్ధికి తోడ్పాటు అందించండి'

### - సింగరేణి సీఎండీకి ఎమ్మెల్యే కూనంనేని విజ్ఞప్తి



సత్యమేవ జయతే – కొత్తగూడెంకొత్తగూడెం : కొత్తగూడెం పట్టణం, పరిసర ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు సింగరేణి సంస్థ ద్వారా సహకరించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కలిసి కోరారు. మంగళవారం సంస్థ ప్రధాన కార్యాలయంలో సీఎండీని కలిసి పలు ప్రతిపాదనలు ఆయన ముందుంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ నూతన భవనాలకు సింగరేణి సంస్థ ద్వారా నిధులు మంజూరు చేయాలని, సీఎస్ఆర్ ఫండ్ సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయాలని కోరారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి డీఎస్పీ ఆఫీస్ మీదుగా హేమచంద్రాపురం వరకు ఉన్న రోడ్డు సింగరేణి సంస్థ భారీ వాహనాల రాకపోకల వల్ల శిథిలమైందని, దీన్ని సింగరేణి యాజమాన్యమే పునఃనిర్మించి ప్రజల అసౌకర్యాన్ని నివారించాలని కోరారు.

సింగరేణి కార్మిక వాడలు, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు యాజమాన్యం చొరవ చూపాలన్నారు. రుద్రంపూర్, రామవరం తదితర ప్రాంతాల్లో మాజీ కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను వారికే స్వాధీనం చేసి విద్యుత్, త్రాగునీటి వసతి కల్పించాలని కోరారు. కార్మికవాడల్లో శిథిలమైన రోడ్లను నిర్మించాలని, నూతన భూగర్భ గనుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరగా, తన ప్రతిపాదనలపై అధికారి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు ఎస్కే సాబీర్ పాషా, వంగ వెంకట్, రమణమూర్తి ఉన్నారు.

## కుల వివక్షతను ఎండగడుదాం : గౌని నాగేశ్వరరావు



సత్యమేవ జయతే – కొత్తగూడెంకొత్తగూడెం : సమస్త సంపాదన సృష్టించే శ్రామిక వర్గాలను కులాల వారీగా విభజించి కులాలను కాపాడుతున్న సనాతన ధర్మాన్ని, మనువాదాన్ని కుల వివక్షతను ఎండగడుతూ నూతన సమాజాన్ని నిర్మించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సత్యశోధకు సమాజ్ 153వ ఆవిర్భావ సందర్భంగా మంగళవారం రైటర్ బస్తీలోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సనాతన ధర్మాన్ని, మనువాదాన్ని, అంటరానితనాన్ని, కుల వివక్షతను ఆనాడే జ్యోతిరావు పూలే 1873లో గ్రహించి సావిత్రిబాయి పూలే తోటి అంటరానితనానికి వ్యతిరేకంగా అనేక గ్రామాలు, వాడలలో ప్రచారం నిర్వహించి విద్యాలయాలు స్థాపించి కుల నిర్మూలన అవగాహనను పెంపొందించారన్నారు. ఎన్నో అవమానాలకు గురిచేసినా ఎంతోమంది ఎన్ని ఇబ్బందులు పెట్టినా వారిద్దరు అనుకున్న లక్ష్యం కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు.

ప్రస్తుతం బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న హిందూ బావజాలాన్ని ఆనాడే జ్యోతిరావు పూలే గ్రహించారని నేడు బిజెపి ప్రభుత్వం విభజించు పాలించు అనే సూత్రంతోటి కులాలను విభజిస్తూ కొట్లాటలు పెట్టిస్తూ తన పబ్బం గడుపుకుంటుందని దుయ్యబట్టారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 79 ఏళ్లు అవుతున్నా, ఆధునిక యుగంలోకి అడుగుపెట్టినా, గుండె తీసి గుండె మార్పిడి చేస్తూ ఆకాశంలో వ్యవసాయాన్ని పండించాలని మేధస్సు, సాంకేతిక పరిజ్ఞానాన్ని కనుగొని అభివృద్ధి చెందుతున్నమని చెబుతున్న పాలకులు నేడు ఇంకా రెండు గ్లాసుల పద్ధతి, రెండు ప్లేట్ల పద్ధతి కొనసాగిస్తున్నారని విమర్శించారు. పర్మినెంట్ ఉద్యోగాలను తగ్గిస్తూ, విద్యాలయాలను తగ్గిస్తూ, నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా మహిళలపై జరుగుతున్న దాడులు, ఆదివాసీలను అడవుల నుంచి వెళ్లగొట్టడాన్ని, కార్మికుల హక్కులను కాలరాస్తూ, శ్రమ దోపిడి చేస్తూ, నూతన చట్టాలని తీసుకొస్తూ వీటికి వ్యతిరేకంగా ప్రశ్నించే వారిని, వారి కోసం పోరాడే వారిని బూటకపు ఎన్‌కౌంటర్లు, అక్రమ కేసులు, జైల్లో నిర్బంధం చేస్తున్నారని మండిపడ్డారు.

భారతదేశం కుల వ్యవస్థలో కూరుకుపోయిందని, చదువుకున్న యువకులు, మేధావులు, ప్రజలు, కార్మికులు, కర్షకులందరూ కూడా కుల వివక్షతను విడనాడి కుల వ్యవస్థను నిర్మూలిస్తూ నూతన సమాజాన్ని నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్కే ఉమర్, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సీతారామయ్య, ఏరియా కార్యదర్శి ఎన్.సంజీవ్, జిల్లా నాయకులు మల్లికార్జున్ రావు, మారుతి రాఘవ, సంధ్య, లక్ష్మి, నరసింహ, రామకృష్ణ, కృష్ణ, కొండల్ రావు పాల్గొన్నారు.

## భారత్ బంద్.. దుకాణాలు మూసివేయాలని ముస్లింల విజ్ఞప్తి



సత్యమేవ జయతే – హనుమకొండ హనుమకొండ : అక్టోబర్ 3 (శుక్రవారం)న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు భారత్ బంద్ కోసం అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఏఐఎంపీఎల్‌బీ) పిలుపుకు మద్దతుగా హనుమకొండ దుకాణదారులు, వ్యాపారవేత్తలు దుకాణాలు మూసివేయాలని ముస్లిం ఐక్య, అభివృద్ధి ఉద్యమ అధ్యక్షుడు ఎంఎ సుభాన్, ముస్లిం ఐక్యత, అభివృద్ధి ఉద్యమ అధ్యక్షుడు జుబైర్ గఫూరి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు మంగళవారం హనుమకొండ చౌరస్తాలో దుకాణాదారులను కలిసి కోరారు. ఈ శాంతియుత నిరసన వక్ఫ్ (సవరణ) బిల్లు 2025ను వ్యతిరేకిస్తున్నట్లు, ఇది మన సమాజ హక్కులను, వక్ఫ్ సంస్థలను కాపాడుతుందన్నారు. హనుమకొండ వ్యాపారవేత్తల నుంచి వచ్చిన అఖండ మద్దతు మాకు ధైర్యాన్నిచ్చింది. వారు సంఘీభావంగా తమ దుకాణాలు, వ్యాపారాలను (అవసరమైన వైద్యసేవలు తప్ప) మూసివేస్తామని హామీ ఇచ్చినట్లు, మీ ఐక్యత ఈ బంద్ గొప్ప విజయాన్ని నిర్ధారిస్తుంది. న్యాయం కోసం శక్తివంతమైన సందేశాన్ని పంపుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నయీముద్దీన్, జుబైర్ మొహమ్మద్, ఖాజా అస్లాం, ఇస్మాయిల్, అహ్సన్ మొహమ్మద్ బాబర్, అహ్మద్, ఫయాజ్ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

సత్యమేవ జయతే – నిర్మల్

నిర్మల్ : స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బ కొట్టి బీఆర్ఎస్ సత్తా చాటాలని ముధోల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్తలు డాక్టర్ కిరణ్ కొమ్రెవార్, ఉమ్మడి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోలం శ్యాంసుందర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలో మండలంలోని 43 గ్రామపంచాయతీలలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రేవంత్ రెడ్డి సర్కారు మాయమాటలు చెప్పి దొడ్డిదారిన అధికారాన్ని కైవసం చేసుకుని ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను బుట్ట దాఖలు చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఇంటింటికి తెలియజేసేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఏ ఒక్క హామీని అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి ప్రజలను మోసం చేసి ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తుందని పేర్కొన్నారు. ఇందుకోసం పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఎంపిటిసి జడ్పిటిసి లతోపాటు సర్పంచులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. రాష్ట్ర ప్రజల్లో ఎక్కడ కూడా కేసీఆర్ వన్నె తగ్గలేదని, ఆయన పట్ల అమితమైన అభిమానం ప్రజల్లో చెక్కుచెదరకుండా ఉందన్నారు. దీన్ని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సద్వినియోగం చేసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని దీన్ని ప్రతి కార్యకర్త గడపగడపకు వివరించాలని సూచించారు. పార్టీ అభ్యర్థులను కలిసికట్టుగా ఎంపిక చేసుకుని ముందుకు సాగాలని కోరారు.



ఈ సందర్భంగా ప్రజలకు బకాయి పడ్డ హామీల కార్డులను ఆవిష్కరించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. సిరిపెల్లి హెచ్ గ్రామంలో ప్రతిష్టించిన కక్ర దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు ఎన్నిల అనిల్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ రేకుల గంగా చరణ్, మాజీ వైస్ ఎంపీపీ మోహియోద్దీన్, దొంతుల దేవిదాస్, గంధం పోశెట్టి, గడ్డం సంజీవ్, తిప్ప ఎర్రన్న, వద్నం రవికుమార్, మాజీ సర్పంచ్లు జీ. రమేష్ (కుప్టి), గోరెక్కర్ బాబు, డాక్టర్ నరసింహులు, కందూర్ దత్తు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా ఉపాధి కల్పనాధికారిగా ముత్యాల రాజశేఖర్ బాధ్యతల స్వీకారం

సత్యమేవ జయతే – పెద్దపల్లి పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా ఉపాధి కల్పనాధికారిగా ముత్యాల రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్%-%1 ఫలితాలలో 447.5 మార్కులు సాధించి, 683వ ర్యాంక్‌తో అర్హత పొందిన రాజశేఖర్, సిద్దిపేట జిల్లా కొండపాక మండలం శిరసానగండ్ల గ్రామానికి చెందినవారు. కృషి, పట్టుదలతో సాధించిన ఈ విజయం ద్వారా ఆయనకు పెద్దపల్లి జిల్లాలో కీలకమైన బాధ్యత లభించింది.

మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇంత వరకు జిల్లా ఉపాధి కల్పనాధికారిగా విధులు నిర్వర్తించిన తిరుపతిరావు, ఇతర అధికారులు కూడా హాజరయ్యారు. జిల్లా ఉపాధి కల్పన పథకాల అమలులో పారదర్శకతను కాపాడుతూ, పేద ప్రజలకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని రాజశేఖర్ తెలిపారు. సమాజ అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల పురోభివృద్ధి కోసం అన్ని స్థాయిలలో కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, గ్రామస్తులు తమ ప్రాంతానికి చెందిన యువకుడు గ్రూప్%-%1 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, కీలక స్థానంలో



బాధ్యతలు చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇది యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, మరిన్ని ప్రతిభావంతులు రాష్ట్ర పరిపాలనలో భాగం కావాలని వారు ఆకాంక్షించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ : కలెక్టర్ కోయ శ్రీహర్ష

సత్యమేవ జయతే – పెద్దపల్లి

పెద్దపల్లి : జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కలెక్టరేట్‌లో మంగళవారం డీసీపీ కరుణాకర్‌తో కలిసి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. రెండు విడతలలో స్థానిక సంస్థలను, 3 విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు. కాగా జిల్లాలో మొదటి విడతలో 7 మండలాలు, రెండవ విడుదల 6 మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు భద్రత బలగాలు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని, ఓటర్లను ప్రభావితం చేసేలా ఎంసీసీ నిబంధనలకు విరుద్ధంగా సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘనలు చేస్తే వారిపై



ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. నామినేషన్ల స్క్రూటినీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియపై సిబ్బందికి శిక్షణ అందించాలన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రీ -పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. డీసీపీ కరుణాకర్ మాట్లాడుతూ.. స్ట్రాంగ్ రూమ్, నామినేషన్ సెంటర్, పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మేర పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని చెప్పారు. సమావేశంలో పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు బీ గంగయ్య, కే సురేష్, జడ్పీ సీఈవో నరేందర్, డీపీవో వీరబుచ్చయ్య, ఏసీపీలు కృష్ణ, రమేష్, జిల్లా నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : ఎలాంటి తప్పులు దొర్లకుండా జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న ప్రతీక్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రెసిడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల నిర్వహణ విషయమై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పీఓ హాండ్ బుక్ ను క్షుణ్ణంగా చదవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రంలోకి ఎలాంటి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి ఉండదని, అలాగే ఎన్నికల కమిషన్ అనుమతించిన వారిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలన్నీ ఉండాలని, ప్రత్యేకించి ఓటింగ్ కంపార్ట్‌మెంట్ పూర్తిగా లైటింగ్ ఉండేలా




చూసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ సామగ్రి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేకించి చెక్ లిస్టులను ఏర్పాటు చేసుకుని చెక్ లిస్ట్ ప్రకారం మెటీరియల్‌ను సరిపోల్చుకోవాలని సూచించారు. పోలింగ్‌కు సంబంధించిన సామగ్రి పోలింగ్ పూర్తయ్యే వరకు జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ఎన్నికల విధులకు కేటాయించిన ఉద్యోగులందరూ తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని, లేనట్లయితే ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణ అధికారి, గృహ నిర్మాణ పీడీ రాజ్ కుమార్ పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల సజావుకు రాజకీయ పార్టీలు సహకరించాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి





సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ లపై రాజకీయ పార్టీ నాయకులకు వివరించారు. జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించేందుకు ప్రతిపాదించడం జరిగిందని, మొదటి విడత నల్లగొండ, దేవరకొండ డివిజన్లకు సంబంధించి 18, రెండో విడత చండూరు, మిర్యాలగూడ డివిజన్లకు సంబంధించి 15 జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదించినట్లు తెలిపారు.

**– మూడు విడుతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతిపాదించగా, మొదటి విడుత నల్లగొండ, చండూరు డివిజన్లకు సంబంధించి 318 గ్రామపంచాయతీలు, రెండో విడతన మిర్యాలగూడ డివిజన్‌లోని 282 గ్రామ పంచాయతీలు, మూడో విడుత దేవరకొండ డివిజన్ పరిధిలోని 269 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. పార్టీల ఏజెంట్లు పోలింగ్ స్టేషన్‌లోకి ఉదయం 6 గంటలకు వెళ్లాలన్నారు. సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించమని, మున్సిపాలిటీల్లో ఎన్నికల కోడ్ అమలులో లేదని, అట్టి ఏరియాలో అభివృద్ధి పనులు అధికారులతో నిర్వహించుకోవచ్చని తెలిపారు.
ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో కొత్తగా ఎటువంటి పథకాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, గ్రౌండింగ్ వంటివి ఉండవన్నారు. తాగునీరు, విద్య, వైద్యంకు సంబంధించి ఎన్నికల కోడ్ నుంచి మినహాయింపు ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రార్థనా మందిరాలలోకి ఎటువంటి పార్టీ జెండాలతో ప్రవేశం లేదని చెప్పారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సోషల్ మీడియాలో ఎన్నికల ప్రచారాన్ని, అసత్య ప్రచారాన్ని ప్రసారం చేస్తే డీపీఆర్ఓ ద్వారా తగు చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు.

**– సోషల్ మీడియాలో రెచ్చగొట్టే, అసత్య ప్రచారాలు చేయొద్దు**

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా లా అండ్ ఆర్డర్ ప్రకారం ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో రాజకీయ పార్టీల మీటింగులు, ర్యాలీలు పర్మిషన్ లేకుండా చేయరాదని తెలిపారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదని, సోషల్ మీడియాలో అసత్య వార్తలు ప్రసారం చేయరాదని సంబంధిత రాజకీయ పార్టీ నాయకులకు తెలిపారు. 48 గంటలు ముందే ఎన్నికల ప్రచారాన్ని నిలిపివేయాలని, రాజకీయ పార్టీలు ఎన్నికల సందర్భంగా జిల్లా పాలన యంత్రాంగానికి సహకరించాలని కోరారు. సమావేశానికి స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, కాంగ్రెస్ పార్టీ నుండి గుమ్మల మోహన్ రెడ్డి, మాధవరెడ్డి, సిపిఐఎం తరఫున నర్సిరెడ్డి, బిజెపి నుండి లింగస్వామి, బిఎస్పీ నుండి యాదగిరి, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి అహ్మద్, అద్దంకి రవి, బీఎస్పీ నుండి భీం ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

## విహారయాత్రలకు వెళ్లేప్పుడు ఎలాంటి ఆహారం తినాలి.. ఎంత మోతాదులో తినాలి?





వేసవి యాత్రలకు వెళ్తుంటాం. శుభకార్యాలకూ హాజరవుతుంటాం. అక్కడ కొత్తకొత్త రుచులు ప్రయత్నిస్తాం. ఇది ఎంతవరకు మంచిది? ఇలాంటి సందర్భాల్లో తీసుకోవాల్సిన ఆహారం ఏమిటి? ఎంత మోతాదులో తినాలి? ఓ పాఠకురాలుమనం ఆహారాన్ని ఎంచుకునేప్పుడు సీజనల్..లోకల్.. ఈ రెండిటికీ ప్రాధాన్యమివ్వాలి. ఏ ఆహారమైనా స్థానిక వాతావరణానికి సరిపడేలా ఉంటుంది. అలాగే అక్కడి పండ్లూ, కూరల్లోని పోషకాలు కూడా ఆ ప్రాంతపు అవసరాలకు తగ్గట్టుగా లభిస్తాయి. కాబట్టి ఇతర రాష్ట్రాలు, దేశం.. ఎక్కడికి వెళ్లినా ఆ సీజన్‌లో, ఆ ప్రాంతంలో దొరికే వాటికే ప్రాధాన్యమివ్వండి. అయితే, ఆహారం ఏదైనా డీప్‌ఫ్రైలకు దూరంగా ఉండటం మంచిది. వేసవిలో ఈ జాగ్రత్త మరీ ముఖ్యం. అప్పుడే అరుగుదల సులభంగా ఉంటుంది. అయితే, ఇప్పటిదాకా ఎప్పుడూ తినని కొత్త ఆహారాన్ని రుచి చూడాలనుకున్నప్పుడు.. అది కూడా ముఖ్యంగా మాంసా హారమైతే, తప్పకుండా మధ్యాహ్న భోజనంతోనే ముగించేయండి. పొరపాటున ఇబ్బంది పెట్టినా రాత్రికల్లా సర్దుకుంటుంది. డాక్టర్‌ను కలవాల్సి వచ్చినా పగటిపూట కాబట్టి సులభమే. సాయంత్రం భోజనంలో తప్పకుండా పెరుగన్నం లేదా మజ్జిగ ఉండేలా చూసుకోండి. జీర్ణాశయ సమస్యల్ని ఇది సరిచేస్తుంది. రాత్రిపూట మితంగా తింటేనే మేలు. వేసవి కనుక ఎప్పటికప్పుడు నీళ్లు తాగుతూ ఉండండి. బాటిల్ నీళ్లకే మొగ్గు చూపండి. బ్రేక్‌ఫాస్ట్‌లో బాయిల్డ్ ఎగ్, మధ్యమధ్యలో కాలక్షేపానికి బాదం, వాల్‌నట్ లాంటివి తీసుకుంటే ఉత్సాహంగా ఉంటుంది. బాగా తిరగగలం. అప్పుడప్పుడూ గింజలు తినడం వల్ల చాలాసేపు ఆకలి వేయదు. దీంతో అడ్డమైందీ తినేసే ప్రమాదం ఉండదు. శుభకార్యాలకు వెళ్లినప్పుడు భోజనానికి ముందు సలాడ్ తీసుకుంటే సరి. సగం కడుపు నిండిపోతుంది. దీనివల్ల మిగతా రుచులు మరీ ఎక్కువ తినలేం. సురక్షితమైన మంచినీళ్లూ ముఖ్యమే.

## ఇవి మిమ్మల్ని ఆశ్చర్యపరిచే 5 ప్రదేశాలు..

# ఇండియాలో తప్పక చూడాల్సినవి..!

దేశంలో ఎన్నో పర్యాటక ప్రదేశాలున్నా కొన్ని మాత్రమే చాలా ప్రత్యేకమైనవి ఉంటాయి. అవి స్థానిక, భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా ఉంటూ నిత్యం ఎంతో మంది పర్యాటకుల దృష్టిని ఆకర్షిస్తుంటాయి. అలాంటివి వాటిని ఎవరైనా చూసి తీరాల్సిందే. కనీసం ఒక్కసారైనా ఆయా ప్రదేశాలను సందర్శించడం ద్వారా మీరు అరుదైన అనుభూతికి లోనవుతారు. ఇలాంటి ప్రదేశాలు కూడా మన దేశంలో ఉన్నాయా అనే ఆశ్చర్యంలో మునిగితేలుతారు. అలాంటి ప్రదేశాలనే మనం ఇక్కడ తెలుసుకుందాం.రన్ ఆఫ్ కచ్..గుజరాత్‌లోని కచ్ జిల్లాలో ఉండే రన్ ఆఫ్ కచ్ ఉప్పుతో నిండిన చిత్తడి ఎడారి ప్రాంతం. ఇది భారత్, పాకిస్థాన్ దేశాల్లో సుమారు 30 వేల చదరపు కిలోమీటర్ల మేరా విస్తరించింది. దీంతో ఈ రన్ ఆఫ్ కచ్ అనే ప్రాంతానికి వచ్చి చూస్తే మొత్తం తెల్లగా కనిపిస్తుంది.









కనుచూపు మేరలో మీకు భూమి అనేదే కనపడదు. దీంతో అక్కడ మీరు విహరిస్తే కొత్త ప్రపంచంలో ఉన్నామా అనే ఫీలింగ్ కలుగుతుంది.

**సుందర్బన్స్ ఫారెస్ట్..**

సుందర్బన్స్ ఫారెస్ట్..పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌ల నడుమ ఉన్న సుందర్బన్స్ ఫారెస్ట్ ప్రపంచంలోనే అతిపెద్ద మడ అడవులకు నిలయం. ఇది యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్‌గానూ గుర్తింపు పొందడంతో తప్పక చూడాల్సిందేనని చెప్పొచ్చు. ఈ మడ అడవులకు పడవలో వెళ్లి తీరాలే కానీ అత్యద్భుతమైన ప్రకృతి దృశ్యాలను చూడొచ్చు. అలాగే ఇక్కడ అనేక బెంగాల్ పులులు, మొసళ్లను కూడా చూడొచ్చు.

**జంస్కార్ వ్యాలీ..**

జంస్కార్ వ్యాలీ..లద్దాఖ్ ప్రాంతంలోని జంస్కార్ వ్యాలీ మరో అద్భుతమైన ప్రదేశం. ఇది కార్గిల్‌కు సుమారు 250 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో అక్కడికి వెళ్లే పర్యాటకుల సంఖ్య కూడా చాలా తక్కువగా ఉంటుంది. దీంతో ఇది లద్ధాఖ్ ప్రాంతంలో దాగిన రత్నం అని చెప్పుకోవచ్చు. అక్కడ ఉండే హిమాలయాలు మంచుతో నిండి ఉండటంతో అద్భుతమైన దృశ్యాలను అందిస్తుంది. అలాగే ఆ పర్వతాల చెంత ప్రవహించే నదీ జలాల అందాలు మిమ్మల్ని ఆనందంలో ముంచెత్తుతుంది.

**యానా కేవ్స్..**

యానా కేవ్స్..కర్ణాటకలోని ఉత్తర కన్నడ జిల్లాలో ఉన్న సతత హరిత అడవుల్లోని యానా కేవ్స్ తప్పక చూడాల్సిన ప్రదేశాల్లో ఒకటి. అక్కడ స్ఫటికాకారంలో ఉండే రెండు భారీ రాతి గుహలు చాలా ఎత్తుగా ఉంటాయి. ఇది యాత్రికులకు, ట్రెక్కర్లకు, ప్రకృతి ప్రేమికులకు గొప్ప పర్యాటక అనుభవం. ఈ గుహలకు చేరుకోవాలంటే సుమారు 16 కి.మీ ట్రెక్కింగ్ చేయాల్సి ఉంటుంది. భైరవేశ్వరుడు, జగన్మోహిని శిఖరాలుగా పిలిచే ఈ రాతి గుహల వద్ద శివాలయం కూడా ఉంది. దీంతో ఇది అన్ని రకాల పర్యాటకులను తప్పక ఆకట్టుకుంటుంది.

**కాబో డీ రామా..**

కాబో డీ రామా..సౌత్ గోవాలోని తప్పక చూడాల్సిన ప్రదేశాల్లో ఒకటి కాబో డీ రామా. ఇదొక చారిత్రక ప్రదేశం. ఈ ప్రదేశం అరేబియా సముద్రం పక్కన ఉండే భారీ కోటతో పాటు అందమైన బీచ్‌లకు ప్రసిద్ధి చెందింది. చాలా మంది పర్యాటకులకు గోవాలో ఇదొక ప్రదేశం ఉందనే సంగతి కూడా తెలియదు. అలాగే తెలిసిన వారు దీన్ని చూడకుండా తిరిగిరారు. అక్కడికి వెళితే అసలైన బ్యూటీని చూడొచ్చు. ఈ కోట నుండి సూర్యాస్తమం వేళ అద్భుతమైన వీక్షణలను చూడొచ్చు. ఈ కోట సందర్శన మీకు ఎప్పటికీ మరచిపోలేని ఒక ప్రత్యేకమైన అనుభవాన్ని ఇస్తుంది. దీంతో గోవా పర్యటనలో దీన్ని తప్పక చూడాల్సిందే.

# బ్రెస్ట్ క్యాన్సరా భయం వద్దు

ఈరోజుల్లో బ్రెస్ట్ క్యాన్సర్? అనే మాట బాగా వినిపిస్తోంది. దాదాపు ప్రతి యాభై మందిలో ఒకరికి బ్రెస్ట్ క్యాన్సర్? ఉంటోందని సర్వేలు చెప్తున్నాయి. అది ఒక్కసారి వచ్చిందంటే.. శారీరకంగానే కాదు, మానసికంగానూ దెబ్బతీస్తుంది. వెంటనే కనుక్కుని ట్రీట్?మెంట్ చేయించుకోవాలి అంటున్నారు డాక్టర్లు. కానీ, దాని లక్షణాలు కనిపెట్టడంలోనే పెద్ద చిక్కుంది. కొంతమందిలో అసలు లక్షణాలే కనిపించవు అంటున్నారు. మరి దీనికి సొల్యూషన్ ఏంటి? దీని లక్షణాలను ఎలా గుర్తించాలి?ఏమేం ట్రీట్?మెంట్?లు ఉంటాయి? వంటి ప్రశ్నలకు డాక్టర్. పాలంకి సత్య దత్తాత్రేయ ఈ విధంగా జవాబిచ్చారు. అవేంటో ఆయన మాటల్లోనే... బ్రెస్ట్ క్యాన్సర్ అనేది క్యాన్సర్లలో ఒక రకం. రొమ్ములో ఉండే కణాలు కంట్రోల్ లేకుండా విపరీతంగా పెరిగిపోయే స్థితిని బ్రెస్ట్ క్యాన్సర్ అంటారు.



ఈ క్యాన్సర్? కణాలు పెరగడం అనేది ఒకవైపు రొమ్ములో లేదా రెండింటిలో మొదలుకావచ్చు. ఇది ఎక్కువగా ఆడవాళ్లలో వస్తుంది. కొన్నిసార్లు మగవాళ్లకు కూడా రావొచ్చు.

**నాలుగు స్టేజ్లు**

క్యాన్సర్ ఏ స్టేజీలో ఉందో తెలిస్తే ఏ ట్రీట్?మెంట్? ఇవ్వాలనేది క్లారిటీ వస్తుంది. కాబట్టి ఎవరికైనా బ్రెస్ట్? క్యాన్సర్? ఉందని తెలిస్తే, అది శరీరంలో ఏ స్టేజీలో ఉందో టెస్ట్ చేస్తారు. మామూలుగా ఇందులో నాలుగు స్టేజ్?లు ఉంటాయి. రూల్ ప్రకారం, క్యాన్సర్ కణాల సంఖ్య తగ్గించడం, వ్యాప్తిని అడ్డుకోవడం చేస్తారు. మరీ ఎక్కువగా ఉంటే నాలుగో స్టేజ్? అని అర్థం. అప్పుడు అది మిగతా అవయవాలకు కూడా వ్యాపిస్తుంది.

**వయసు పెరిగేకొద్దీ..**

బ్రెస్ట్ క్యాన్సర్? అనేది ఒకసారి వచ్చిందంటే, వయసుతోపాటు సమస్య కూడా పెరుగుతుంది. అయితే, 45 లేదా అంతకంటే ఎక్కువ వయసు ఉన్న ఆడవాళ్లలోనే 80 శాతం ఈ సమస్య కనిపిస్తుంది. వాళ్లలో 69? శాతం రిస్క్? కూడా ఎక్కువే. అలాగే, 65 లేదా ఆపైబడిన వారిలో 40 శాతం ఎఫెక్ట్ అయ్యే ఛాన్స్ ఉంది. వీళ్లలో అయితే, 43 మందిలో ఒకరికి ఈ సమస్య ఉంటోంది. 60–70 వయసున్న వాళ్లలో 29 మందిలో ఒకరికి, 70 పైబడిన వాళ్లలో అయితే 26 మందిలో ఒకరికి బ్రెస్ట్? క్యాన్సర్ రిస్క్? ఉంటుంది.

**ఈ లక్షణాలు ఉంటే..**

బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చినవాళ్లలో లక్షణాలు అందరికీ ఒకేలా ఉండవు. అలాగే కొంతమందికి అసలు లక్షణాలే కనిపించవు. లక్షణాలు ఉన్నవాళ్లలో ముఖ్యంగా కనిపించేవి ఏంటంటే.. రొమ్ములో లేదా చంక కింద (లంప్) గడ్డ ఏర్పడుతుంది.

రొమ్ము గట్టిగా ఉండడం, రొమ్ము భాగంలో ఎక్కడైనా వాపు కనిపిస్తే అది బ్రెస్ట్ క్యాన్సర్? లక్షణం. ఇరిటేషన్, రొమ్ము భాగంలో సొట్ట పడడం, రొమ్ము లేదా చనుమొన దగ్గర ఎర్రగా మారడం, లేదా పొరలాగా కనిపించడం వంటివి.

చనుమొన (నిపుల్) భాగంలో నొప్పి, పాలు కాకుండా ఏదైనా ద్రవం లేదా రక్తం కారడం. బ్రెస్ట్ సైజ్, ఆకారంలో తేడాలు కనిపిస్తే అనుమానించాల్సిందే.బ్రెస్ట్? భాగంలో ఎక్కడైనా నొప్పిగా అనిపిస్తే క్యాన్సర్? లక్షణం అని గుర్తించాలి. కొన్ని పరిస్థితులను బట్టి ఈ లక్షణాలు క్యాన్సర్? లేని వాళ్లలోనూ కనిపించే అవకాశం ఉంది. అయితే, ఈ లక్షణాలు కనిపించినంత మాత్రానబ్రెస్ట్ క్యాన్సర్ ఉండాలని లేదు. కాబట్టి డాక్టర్? దగ్గరకి వెళ్లి సమస్య ఏంటో తెలుసుకుంటే బెటర్.

**టెస్ట్లు – ట్రీట్మెంట్లు**

బ్రెస్ట్ క్యాన్సర్ కొన్నిసార్లు మాత్రమే లక్షణాలు చూపించాక క్యాన్సర్ వస్తుంది. ఎక్కువశాతం లక్షణాలు ఉండవు. అందువల్ల రెగ్యులర్ బ్రెస్ట్క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవడం ముఖ్యం. అయితే టెస్టుల్లో కొన్ని రకాలున్నాయి. వాటిలో మమ్మోగ్రామ్, బ్రెస్ట్ అల్ట్రాసౌండ్, బ్రెస్ట్ ఎం.ఆర్?.ఐ చేస్తారు. వాటితోపాటు క్యాన్సర్ కణాల మీద ఉన్న వేర్వేరు రిసెప్టార్లను కనిపెట్టేందుకు బయాప్సి టెస్ట్ కూడా చేస్తారు. ట్రీట్?మెంట్ల విషయానికొస్తే.. సర్జరీ, రేడియేషన్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ ట్రీట్మెంట్లు చేస్తారు. వీటిని రేడియాలజిస్ట్, పాతాలజిస్ట్లు కలిసి పని చేస్తారు. ఇందులో కూడా రకరకాల ట్రీట్మెంట్లు ఉన్నాయి. దీన్ని మల్టీ డిసిప్లినరీ టీమ్ అంటారు. క్యాన్సర్ గడ్డలు చిన్నగా ఉన్నప్పటికీ త్వరగా పెరుగుతాయి. కొన్ని పెద్దగా ఉన్నా, నిదానంగా పెరుగుతాయి. వీటికి ట్రీట్మె ంట్ చేయాలంటే కొన్ని అంశాలు పరిశీలించాలి. అవేంటం టే...ట్యూమర్ (క్యాన్సర్గడ్డ) సబ్ టైప్లో ఉండడం, దానిపై హార్మోన్ రిసెప్టార్ల స్థితి, హెఇఆర్2, నోడల్ స్టేటస్లను బట్టి ఉం టుంది. తర్వాత ట్యూమర్ స్టేజ్?ని బట్టి ట్రీట్మెంట్ ఇస్తారు. అవసరమైతే ఆంకోటైప్ డిఎక్స్ లేదా మామ్మా ప్రింట్ అనే స్పెషల్ టెస్ట్ చేస్తారు. పేషెంట్ వయసు, హెల్త్, మెనోపాజల్ స్థితి వంటివి చూసి ట్రీట్మెంట్ ఇస్తారు. జన్యుపరంగా వచ్చినవైతే వాటి పరిస్థితి చూసి ట్రీట్?మెంట్? చేస్తారు.

**సర్జరీలే ఎక్కువ**

ఎక్కువశాతం ఆడవాళ్లు బ్రెస్ట్ క్యాన్సర్?కి సర్జరీ చేయించుకుంటారు. వాటిలో కూడా రకాలున్నాయి. అయితే, పేషెంట్ పరిస్థితులు, కొన్ని వేరే కారణాల రీత్యా ట్రీట్?మెంట్ ఇస్తారు. వాటిలో బ్రెస్ట్ కన్జర్వింగ్ సర్జరీ లేదా మాస్టెక్టమీ ట్రీట్?మెంట్?లో క్యాన్సర్?ని వీలైనంతవరకు తొలగిస్తారు. మరో పద్ధతిలో చేతి కింద ఉన్న లింఫ్? నోడ్స్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు యాక్జిలరీ లింఫ్ నోడ్ డిసెక్షన్ చేస్తారు. బ్రెస్ట్ రీకన్?స్ట్రక్షన్? ట్రీట్?మెంట్?లో క్యాన్సర్ తొలగించి, రొమ్ము ఆకారాన్ని తిరిగి మామూలు స్థితికి తెస్తారు. చివరిగా పల్లేటివ్ ఇంటెంట్?లో అడ్వాన్స్?డ్? సింప్టమ్స్?, అంటే లక్షణాల నుంచి కొంత ఉపశమనాన్ని ఇస్తారు.

**రిస్క్ ఎప్పుడంటే..**

బ్రెస్ట్ బయాప్సీ చేసినప్పుడు లోబ్యులార్ కార్సినోమా ఇన్ సిటు (ఎల్?సిఐఎస్) లేదా బ్రెస్ట్?లో కణాలు లేదా కణజాలం ఎక్కువగా ఉండడం (హైపర్ ప్లేసియా) వల్ల రిస్క్ పెరుగుతుంది. ఫ్యామిలీ హిస్టరీలో తల్లి, సోదరి, కూతురు ఉంటే ఎక్కువ అయ్యే అవకాశం ఉంది. యంగ్ ఏజ్?లో వస్తే, రిస్క్ కూడా ఎక్కువే. అయినప్పటికీ, ఫ్యామిలీ హిస్టరీ లేకున్నా ఎఫెక్ట్ అవుతున్నారు చాలామంది. రేడియేషన్?కి ఎక్స్?పోజ్ అవ్వడం వల్ల వచ్చే ఛాన్స్ ఉంది. చిన్నప్పుడు లేదా యంగ్ ఏజ్?లో రేడియేషన్ ట్రీట్?మెంట్ తీసుకుని ఉంటే బ్రెస్ట్? క్యాన్సర్ రిస్క్ ఎక్కువ అవుతుంది. ఒబేసిటీ ఉన్నా, పెద్ద వయసులో లేదా 30 ఏండ్లు దాటాక మొదటి కాన్పు జరిగిన వాళ్లకు, పదకొండేండ్ల వయసులో పీరియడ్స్ రావడం మొదలయినా, మెనోపాజ్ మొదట్లో రిస్క్ ఎక్కువ. ఎక్కువసార్లు ప్రెగ్నెంట్ అయినవాళ్లతో పోలిస్తే అసలు ప్రెగ్నెంట్ కాకుండా ఉన్నవాళ్లకు రిస్క్. పోస్ట్ మెనోపాజల్ హార్మోన్ థెరపీ చేయించుకుంటున్న వాళ్లు, వాటికి హార్మోన్? టాబ్లెట్స్ వాడేవాళ్లలో ఎక్కువ. మెడికేషన్స్ ఆపేస్తే రిస్క్ తగ్గుతుంది. సర్వైవల్ రేట్ చూస్తే, మొదటి రెండు స్టేజ్?ల్లో 90 పైనే ఉంది. మూడో స్టేజ్?లో 70 శాతం, చివరి స్టేజ్?లో 20 శాతం మాత్రమే ఉంది. కాబట్టి, ఒక్కమాటలో చెప్పాలంటే... ఒక పొలంలో అన్నీ మంచి మొక్కలే ఉండవు. పంటను పాడు చేసే పిచ్చి మొక్కలు కూడా పెరుగుతుంటాయి. వాటిని గుర్తించి వెంటనే పెరికివేయకపోతే, పంటకే నష్టం. బ్రెస్ట్ క్యాన్సర్? కూడా అలాంటిదే. ఒక్కసారి క్యాన్సర్ కణాలు పెరిగితే వాటిని తీసేసే ప్రయత్నం చేయాలి. లేదంటే అది మిగతా భాగాలకు వ్యాపించి, ప్రాణాలకే ముప్పు తెస్తుంది.

డాక్టర్తో పనిలేకుండా..

డాక్టర్? దగ్గరికి వెళ్లకుండా బ్రెస్ట్ క్యాన్సర్ ఉందో లేదో బ్రెస్ట్ సెల్ఫ్ ఎగ్జామినేషన్ (బిఎస్?ఇ) ద్వారా తెలుసుకోవచ్చు. ఇది ఒక కామన్ స్క్రీనింగ్ మెథడ్. దీన్ని ఎవరైనా స్వయంగా టెస్ట్ చేసుకోవచ్చు. ఏం చేయాలంటే... రెండు రొమ్ము భాగాల్లో చేత్తో టచ్ చేసినప్పుడు గడ్డ (లంప్స్), వాపు, ఆకారంలో మార్పు ఉంటే అనుమానించాలి. అంతేకాకుండా, ఈ మెథడ్?లో ఏడు రకాల స్టెప్స్ ఉంటాయి. అవేంటంటే... పొజిషన్స్, పెరిమీటర్, పాల్పిటేషన్, ప్రెజర్, ప్యాటర్న్, ప్రాక్టీస్, ప్లానింగ్. ట్రీట్?మెంట్? చేయాలంటే రెగ్యులర్?గా బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ అనేది అవసరం. మొదటి రెండు స్టేజ్?ల్లో తెలిస్తే ట్రీట్?మెంట్ చేయడం ఈజీ అవుతుంది. రెగ్యులర్ స్క్రీనింగ్ ద్వారా ఈ ముప్పును తగ్గించొచ్చు.

**రిస్క్ తగ్గించాలంటే..**

వయసు పైబడడం లేదా జన్యుపరంగా వచ్చినా కూడా రిస్క్ తగ్గించొచ్చు. బ్రెస్ట్ క్యాన్సర్ రిస్క్ తగ్గాలంటే చాలా మార్గాలు ఉన్నాయి. అవేంటంటే... శరీర బరువు వయసుకు తగ్గట్టు ఉంచుకోవాలి. ఫిజికల్? యాక్టివిటీలు ఎక్కువగా చేయాలి. ఆల్కహాల్ తాగడం మానేయాలి లేదా మోతాదు అయినా తగ్గించాలి. పసిపిల్లలకు తల్లి పాలు ఇవ్వడం వల్ల కూడా రిస్క్ తగ్గుతుంది. ఒకవేళ ఫ్యామిలీ హిస్టరీలో ఉండి ఆ వ్యక్తికి ఎఫెక్ట్? అయి ఉంటే, జీన్స్ ఉన్నాయేమో చూడాలి.

ఏదేమయినా ఈ సమస్య నుంచి బయటపడాలంటే హెల్దీగా ఉండాలి. అప్పుడే రిస్క్? తగ్గుతుంది. ఎంత త్వరగా కనుక్కుని, ట్రీట్?మెంట్ తీసుకుంటే అంత బాగా నయం అవుతుంది. ట్రీట్?మెంట్?లో సర్జరీ, రేడియేషన్, మెడికేషన్స్? మొదట్లోనే ట్రీట్?మెంట్ స్టార్ట్ చేయొచ్చు. 'ది అమెరికన్ క్యాన్సర్ సొసైటీ' (ఎసిఎస్) రిపోర్ట్స్ ప్రకారం, మొదట్లోనే ట్రీట్మెంట్ చేయించుకున్నవాళ్లు ఐదేండ్లు, అంతకంటే ఎక్కువకాలం బతికినట్టు చెప్తున్నాయి. అయితే, చివరి స్టేజ్లో అయితే ఎక్కువకాలం ట్రీట్మెంట్ తీసుకోవాల్సి వస్తుంది.

# మధుమేహం యొక్క క్రూరమైన ప్రభావాలు ఇవి, సమయానికి వీటిని నియంత్రించకపోతే ప్రాణాంతకమే..





నియంత్రణ లేని లేదా సరిగా నిర్వహించబడని, మధుమేహం మీ ఆరోగ్యం యొక్క వివిధ అంశాలపై అనేక హానికరమైన ప్రభావాలను కలిగి ఉంటుంది. డయాబెటిస్లో వివిధ రకాలు ఉన్నాయి, వీటిలో టైప్ 1 డయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్ మరియు జెస్టేషనల్ డయాబెటిస్ ఉన్నాయి. మధుమేహాన్ని నివారించడానికి, ఆరోగ్యకరమైన ఆహారం మరియు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం చాలా ముఖ్యం. డయాబెటిస్ మీకు హాని కలిగించే (బ్రూటల్ ఎఫెక్ట్స్ ఆఫ్ డయాబెటిస్) 10 విషయాలు ఇక్కడ ఉన్నాయి. గుండె సమస్యలు మధుమేహం గుండెపోటు, స్ట్రోక్ మరియు పెరిఫెరల్ ఆర్టరీ వ్యాధి వంటి హృదయ సంబంధ వ్యాధులను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక రక్త చక్కెర స్థాయిలు రక్త నాళాలను దెబ్బతీస్తాయి మరియు ఫలకం ఏర్పడటానికి దోహదం చేస్తాయి, ధమనుల సంకుచితం మరియు రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. నరాల నష్టం (నరాలవ్యాధి) రక్తంలో అధిక చక్కెర స్థాయిలకు దీర్ఘకాలిక బహిర్గతం నరాల దెబ్బతినడానికి దారితీస్తుంది, సాధారణంగా చేతులు మరియు కాళ్ళలో తిమ్మిరి, జలదరింపు మరియు నొప్పి వంటి లక్షణాలను కలిగిస్తుంది. ఈ పరిస్థితిని డయాబెటిక్ న్యూరోపతి అంటారు. మీ లైంగిక శక్తి పెంచుకోవడానికి.. ఆనందాన్ని రెట్టింపు చేసుకోవడానికి బీట్ రూట్, గుమ్మడి గింజలతో పాటు మరో 3 ఫుడ్స్ మూత్రపిండాల నష్టం (నెఫ్రోపతి) మూత్రపిండాల వ్యాధికి మధుమేహం ప్రధాన కారణం. కాలక్రమేణా, అధిక రక్తంలో చక్కెర స్థాయిలు మూత్రపిండాలలోని రక్త నాళాలను దెబ్బతీస్తాయి, శరీరం నుండి వ్యర్థాలను మరియు అదనపు ద్రవాన్ని ఫిల్టర్ చేసే సామర్థ్యాన్ని తగ్గిస్తాయి. ఇది దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధికి పురోగమిస్తుంది మరియు చివరికి డయాలసిస్ లేదా మూత్రపిండ మార్పిడి అవసరమవుతుంది. వేడి నీళ్లు చల్లటి నీళ్లు.. బరువు తగ్గడానికి ఏది బెటర్ అంటే? కంటి సమస్యలు (రెటినోపతి) డయాబెటిస్ రెటీనాలోని రక్తనాళాలపై ప్రభావం చూపుతుంది, ఇది డయాబెటిక్ రెటినోపతి అనే పరిస్థితికి దారితీస్తుంది. ఇది దృష్టి సమస్యలను కలిగిస్తుంది మరియు చికిత్స చేయకుండా వదిలేస్తే, తీవ్రమైన దృష్టి నష్టం లేదా అంధత్వానికి కూడా దారితీస్తుంది. పాదాల సమస్యలు మధుమేహం వలన పాదాలలో రక్త ప్రసరణ సరిగా జరగదు మరియు నరాల దెబ్బతింటుంది, దీని వలన వ్యక్తులు పాదాల పుండ్లు, ఇన్ఫెక్షన్లు మరియు నెమ్మదిగా గాయం నయం అయ్యే అవకాశం ఉంది. తీవ్రమైన సందర్భాల్లో, ఇది పాదం లేదా కాలు యొక్క విచ్ఛేదనానికి దారితీస్తుంది. చర్మ పరిస్థితి పొడి



చర్మం, ఫంగల్ మరియు బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు, దురద మరియు నెమ్మదిగా గాయం నయం చేయడం వంటి వివిధ చర్మ సమస్యలకు మధుమేహం దారితీస్తుంది. అధిక రక్త చక్కెర స్థాయిలు బ్యాక్టీరియా మరియు శిలీంధ్రాల పెరుగుదలకు అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తాయి. సంక్రమణ ప్రమాదం పెరిగింది మధుమేహం రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది, వ్యక్తులు ఇన్ఫెక్షన్ల బారిన పడే అవకాశం ఉంది. మధుమేహం ఉన్నవారిలో సాధారణ అంటువ్యాధులు మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లు, చర్మ వ్యాధులు మరియు పునరావృతమయ్యే ఈస్ట్ ఇన్ఫెక్షన్లు. నోటి సమస్యలు మధుమేహం చిగుళ్ల వ్యాధి (పీరియాడోంటిటిస్) మరియు దంత క్షయం ప్రమాదాన్ని పెంచుతుంది. రక్తంలో అధిక చక్కెర స్థాయిలు నోటిలో బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదం చేస్తాయి మరియు నోటి ఇన్ఫెక్షన్లతో పోరాడే శరీర సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. మానసిక ఆరోగ్య సమస్యలు డయాబెటిస్ డిప్రెషన్ మరియు యాంగ్జయిటీ వంటి మానసిక ఆరోగ్య రుగ్మతల ప్రమాదాన్ని పెంచుతుంది. మధుమేహం వంటి దీర్ఘకాలిక పరిస్థితిని నిర్వహించడం మానసికంగా సవాలుగా ఉంటుంది మరియు ఒక వ్యక్తి యొక్క మొత్తం శ్రేయస్సును ప్రభావితం చేస్తుంది. (నిరాకరణ: ఇక్కడ ఇవ్వబడిన సమాచారం ఇంటి నివారణలు మరియు సాధారణ సమాచారంపై ఆధారపడి ఉంటుంది. దానిని స్వీకరించే ముందు తప్పనిసరిగా వైద్య సలహా తీసుకోవాలి. తెలుగు బోల్డ్ స్కై దీనిని ధృవీకరించలేదు.)

# ఆయుష్షుతో పాటు ఆరోగ్యం..

# డబ్బు ఖర్చులేని సింపుల్ హెల్త్ సీక్రెట్స్!!

చాలామంది తాము ఆరోగ్యంగా ఉండటం లేదని బాధపడుతుంటారు. ఏం చేసినా ఆరోగ్యం రావడంలేదని మదన పడుతుంటారు. మరికొందరు వయసు పెరుగుతున్న కొద్దీ ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతూ ఉంటారు. బాధలు, ఆలోచనలు, ఆందోళనలు పక్కన పెట్టి ప్రతీ ఒక్కరూ చెయ్యాల్సిన చిన్న చిన్న పనులు ఉన్నాయి. అవి డబ్బుతో కూడుకున్న పనులు కూడా కాదు. ఇక వాటిని అనుసరిస్తే కచ్చితంగా ఆరోగ్యం మీ సొంతం అయ్యి తీరుతుంది. ఇక ఆయుష్షు తో పాటు ఆరోగ్యం కోసం ఆలోచించే వారి కోసం సింపుల్ చిట్కాలను ఇక్కడ మీకందిస్తున్నాం. ఈ మూడే యువతలో అనారోగ్యాలకు కారణం ఒక వ్యక్తి ఆరోగ్యం కానీ ఆయుష్షు కానీ వారి జీవన విధానం పై ఆధారపడి ఉంటుంది. మనం తీసుకునే ఆహారం, మన లైఫ్ స్టైల్ , శారీరక శ్రమ, మానసిక ఒత్తిడిని బ్యాలెన్స్ చేసుకోవడం వంటి అంశాలపై మన ఆరోగ్యంతో పాటు మన ఆయుష్షు కూడా ఆధారపడి ఉంటుంది. ప్రస్తుత సమాజంలో పరుగుల ప్రపంచంలో ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టకుండా పరుగులు పెడుతున్న యువత, సమయానికి నిద్ర పోరు. సమయం ప్రకారం భోజనం చెయ్యరు. శరీరానికి చేటు చేసే జంక్ ఫుడ్స్ తినటానికి అలవాటు పడుతున్నారు.





శారీరక శ్రమ అసలే లేదు. తీరా అనారోగ్యాల బారిన పడిన తర్వాత ఆరోగ్యం కోసం వెంపర్లాడుతున్నారు. ఈ మూడు పనులు క్రమపద్ధతిలో చేస్తే ఆరోగ్యం, ఆయుష్షు ఇక ఆ పరిస్థితి రాకుండా ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా పాటించవలసిన చిన్న చిన్న నియమాలు ఉన్నాయి. ఆ నియమాలలో మొదటిది వ్యాయామం చేయటం. రెండవది సరైన ఆహారం. మూడవది కంటి నిండా నిద్ర. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా శరీరాన్ని దృఢంగా ఉంచుకోవడమే కాకుండా, మానసికంగానూ దృఢత్వం లభిస్తుంది. మనిషి ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామం ఎంతగానో దోహదం చేస్తుంది. ఒత్తిడిని తగ్గించడానికి వ్యాయామం ఎంతగానో ఉపయోగపడుతుంది. కాబట్టి ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు తమ జీవితంలో వ్యాయామం చేయడాన్ని ఒక భాగం చేసుకోవాలి. ఈజీగా బరువును తగ్గించే నాలుగు వంటింటి పదార్థాలు ఇవే!! నిద్ర, ఆహారం విషయంలో గుర్తు పెట్టుకోవాల్సిన అంశాలివే సరైన సమయానికి నిద్రపోవడం, అనవసరమైన ఆందోళనలు మనసుకు తీసుకోకుండా ఉండడం, ప్రశాంతంగా జీవించడానికి ప్రాధాన్యతనివ్వడం, ఉదయాన్నే సూర్యోదయాన వాకింగ్ చేయడం వంటి లక్షణాలు మనిషి ఆయుర్దాయాన్ని, ఆరోగ్యాన్ని పెంచుతాయి. రోజూ కనీసం 8 గంటలైనా నిద్రపోవాలి. నిద్ర మనిషికి లేచిన తరువాత పని చేసే శక్తిని, ఉత్సాహాన్ని ఇస్తుంది. ఇక ఆహారం విషయంలో జాగ్రత్త వహించాలి. తాము ఏం ఆహారం తీసుకుంటున్నాం? ఏ సమయానికి భోజనం చేస్తున్నాం? తాము తినే ఆహారంలో పోషకాలు ఎన్ని ? వంటి వివరాలను గుర్తించి తదనుగుణంగా ఆహారం తీసుకోవాలి. బయట జంక్ ఫుడ్స్ కు గుడ్ బై చెప్పాలి.రూ. 8 కోట్ల విలువైన ఫ్లాట్ కొనుగోలు చేసిన సమంత.. ఎక్కడంటే..! జీవనశైలి మార్పులతో మంచి ఆరోగ్యం... ఆపై మంచి ఆయుష్షు వ్యాయామం, ఆహారం, నిద్ర మూడు విషయాల్లో జాగ్రత్తలు తీసుకుని జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు అని వైద్య నిపుణులు పదే పదే చెబుతున్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసుకుంటే రోగాల బారి నుండి బయటపడతారు. అంతేకాదు అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉన్నవారి ఆయుష్షు కూడా పెరుగుతుంది. అందుకే ఆయుష్షు, ఆరోగ్యం రెండూ కావాలంటే ఈ జీవన విధానం అలవాటు చేసుకోండి.

# పర్యాటక పండుగలు

పండుగలంటే దసరా, దీపావళిలే కాదు.. పండుగలంటే చాలా పండుగలున్నాయి. సాంప్రదాయ పండుగలు కొన్ని సాంస్కృతిక పండుగలు ఇంకొన్ని, పర్యావరణ పండుగలు కొన్నయితే, సాహిత్య పండుగలు ఇంకొన్ని.. ఇలాగే పర్యాటక పండుగలు కూడా జరుగుతాయి. మనకు తెలియని ఆ పండుగలేంటో చూద్దామా..భారతదేశవ్యాప్తంగా నిత్యం ఏదో ఒక సాంస్కృతిక సంగీత పండుగలు జరుగుతూనే ఉంటాయి. కొన్ని మతాలకు సంబంధించినవి అయితే ఇంకొన్ని కులాకు సంబంధించినవి. కొన్ని ప్రాంతాలకు సంబంధించినవి అయితే మరిన్ని వైవిధ్యాలకు సంబంధించినవి. అయితే ఈ ఉత్సవాలు ఉత్సాహాన్ని ఇచ్చేవిగా ఉంటాయి. అందుకోసం విదేశాల నుంచి కూడా వస్తుంటారు. సీజన్లను బట్టి రంగురంగుల అలంకరణలు చేసుకొని ఆకర్షిస్తుంటాయి. ప్రయాణాలను వివరించాలంటే, విశ్లేషించాలంటే అవి చేసి ఉండాలి. ప్రయాణాలు చేసేవాళ్లు తమ జీవితాన్ని సునాయసంగా బతికేస్తారని పలు అధ్యయనాలు వెల్లడించాయి. మానవ జీవితంలో ప్రయాణమనేది అతి ఉత్తేరపరిచే అంశంగా కూడా పలువురు అభిప్రాయపడ్డారు.





**దుంగరి మేళ, మనాలి**

భూతల స్వర్గంగా పిలిచే మనాలిలో ఏడాది మొత్తం ఏదో ఒక ఉత్సవం జరుగుతూనే ఉంటుంది. అక్కడ నిత్యం పర్యాటకుల రద్దీతో పండుగ వాతావరణం కనిపిస్తూనే ఉంటుంది. మరీ ముఖ్యంగా మనాలీలో జరిగే దుంగరి మేళలో సంస్కృతి సంప్రదాయాలు వెల్లివిరుస్తాయి. మంచుకురుస్తుంటే కొండప్రాంతాల్లో ఉండే ప్రజలు అంతా ఏకమై జరిపే ఈ పండుగకు అతిథులు వేల సంఖ్యలో వస్తుంటారు. దుంగరి అడవిలో ఉండే హదింబా అమ్మవారి జాతరకు పర్యాటకులు కిక్కిరిసిపోతారు.



**కొట్టియూర్ ఉత్సవం, కేరళ**

అందమైన అటవీప్రాంతంలో ప్రయాణం చేస్తుంటే రోడ్ల పక్కల ఏనుగులు, జింకలు పరుగెడుతుంటాయి. దట్టమైన అడవిలో ఉండే ప్రశాంతమైన వాతావరణంలో ఒక్కసారిగా గుడిగంటలు మోగుతుంటే భక్తి పారవశ్యంలో మునిగిపోతారు అక్కడికి వెళ్లిన వాళ్లు. బెంగళూరు, మైసూర్ నుంచి వెళ్లే సందర్శకులు ఎక్కువ కనిపిస్తారు. వైశాఖ మహోత్సవంగా పిలువబడే ఈ పండుగ మే నుంచి జూన్ మధ్య కాలం వరకు జరుగుతుంది. సమ్మర్ హాలీడేస్‌లో వెళ్లేవాళ్లు కొట్టియూర్ ఉత్సవాలకు వెళ్తే మరిచిపోలేని మధురానుభూతిని పొందుతారు.

**సమ్మర్ ఫెస్టివల్, ఊటి**

మంచు కొండల మధ్య జరిగే ఊటి సమ్మర్ ఫెస్టివల్ ఎవర్‌గ్రీన్ ప్రకృతి పండుగ. విదేశీయులు, ఊటి చుట్టుపక్కల ఉండే అడవిబిడ్డలు ఈ పండుగలో ఎక్కువ పాల్గొంటారు. అడవుల్లో పండించిన పంటలను అక్కడ అమ్మకానికి ఉంచుతారు. ప్రకృతి ఇచ్చే అరుదైన జాతి పండ్లు, కాయలు, మొక్కలను ఇక్కడ ప్రదర్శనకు ఉంచుతారు. మే నెల మొత్తం జరిగే ఈ సమ్మర్ ఫెస్టివల్‌లో రోజూ ఏదో ఒక కార్యక్రమం జరుగుతూనే ఉంటుంది.



**పోలో ఫెస్టివల్,లడఖ్**

ఇదొక క్రీడా ఉత్సవం. జూలై 11న ప్రారంభం అయి 17న ముగుస్తుంది. ఆరవ లడఖ్ పోలో ఫెస్టివల్‌లో ఈసారి గుర్రపు పందాలతో పాటు జానపద నృత్య సంగీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకాలు, ఆర్చరీ వంటి పోటీలను నిర్వహించనున్నారు. చుట్టూ మంచు పర్వతాలు మధ్యలో ఉన్న చుసోత్ గ్రామంలో ఈ క్రీడా పండుగ జరుగనున్నది. మైనస్ డిగ్రీల చలిలో గుర్రాలు పరుగెడుతుంటాయి.





**సాగ దావ, సిక్కిం**

టిబెటియన్ క్యాలెండర్ ప్రకారం నాలుగో నెలలో జరిగే ఈ ప్రకృతి ఉత్సవం ఘనంగా జరుగుతుంది. జూన్ 17న ప్రారంభం కానున్న సాగ దావ ఉత్సవాలను సర్వం సిద్ధం చేస్తున్నారు నిర్వాహకులు. సాఖ్యముని పుట్టిన సందర్భంగా ఈ పండుగను జరుపుతారు. ఈ నెలలో మాంసం తినకుండా జంతువులను చంపకుండా నిష్ఠతో పవిత్రంగా ఉంటారు. కొందరు పావురాలను గాల్లోకి ఎగురవేసి శాంతిని కోరుతారు. ఈ నెలలో ప్రశాంతంగా ఉండడానికి ప్రయత్నిస్తే పాపాలన్నీ పోతాయని వారి నమ్మకం. మొక్కులు ఉన్నవారు రంగు రంగుల బట్టలతో తయారు చేసిన జెండాలను కడతారు.

**సమ్మర్ ఫెస్టివల్, షిమ్లా**

వేసవిలో విరామం కోరుకునే వాళ్లు షిమ్లాకు వెళ్లి తీరాలి. ఎండాకాలంలో అక్కడ జరిగే పలు ఉత్సవాలు దేశం నలుమూలల నుంచి వచ్చే సందర్శకులు ఇక్కడ సేదతీరుతారు. 19వ శతాబ్దం నాటి చర్చిలను చూసి ఇక్కడి ప్రకృతిని ఆస్వాదిస్తారు. ముఖ్యంగా షిమ్లాలో సమ్మర్ ఫెస్టివల్‌లో ప్రదర్శించే ఆహారం ఇంకెక్కడా లభించదు. షిమ్లాలో ఉండే కట్టడాలు, ఎత్తైన కొండలు, జలపాతాలు, ఆలయాలను సందర్శించాలంటే ఒక్కరోజు చాలదు. కేవలం షిమ్లా కాకుండా చుట్టు పక్కల ఉండే దర్శనీయ ప్రాంతాలకు కూడా వెళ్లాల్సి ఉంటుంది.

## ప్రకృతిని వీక్షిస్తూ..అనుభూతిని ఆస్వాదిస్తూ

**రైలు ప్రయాణమంటే తొందరగా, సురక్షితంగా గమ్యానికి చేర్చే మార్గం ఒక్కటే కాదు. దూర ప్రయాణాలను దగ్గరే చేసే మార్గం అంతకన్నా కాదు. ప్రయాణం చేస్తూ ప్రకృతిని వీక్షిస్తూ అనుభూతిని ఆస్వాదిస్తూ ఈ రైలు మార్గాల గురించి చదివేయండి. క్షణాలు నిమిషాలుగా, నిమిషాలు గంటలుగా, గంటలు రోజులుగా, రోజులు నెలలుగా క్యాలెండర్లు మారుతున్నాయి. కన్నుమూసి తెరిచేలోపు గడిచిపోవాల్సినవి గడిచిపోయి జ్ఞాపకాలుగా మిగిలిపోతున్నాయి. మనం గడిపిన క్షణాలు గొప్పగా ఉండాలంటే ప్రయాణాలు చేయాలి. గొప్ప ప్రయాణాలు గొప్ప జ్ఞాపకాలను ఇస్తాయి. ప్రయాణాలను, ప్రకృతిని ఇష్టపడే వాళ్లు జీవితంలో ఒక్కసారైనా ఇలాంటి రైలు ప్రయాణం చేయాలి. ప్రపంచంలో ఉన్న అత్యద్భుతమైన రైలు ప్రయాణాలివి..**



**గ్లేసియర్ ఎక్స్‌ప్రెస్**

జెర్మాట్, సెయింట్ మోరిట్జ్ ప్రాంతాలను కలుపుతూ స్విట్జర్లాండ్‌లో నిర్మించిన అత్యంత అందమైన రైలు వంతెన మార్గమిది. దీనికి గ్లేసియర్ ఎక్స్‌ప్రెస్ వే అని పేరు పెట్టారు. ఈ దృశ్యాన్ని చూడడం కంటే వెళ్లి అక్కడ ప్రయాణిస్తే బాగుంటుంది. ఈ దారి గుండా ప్రయాణిస్తే 91 సొరంగాలుంటాయి. 291 వంతెనలుంటాయి. గ్లేసియర్ ఎక్స్‌ప్రెస్‌లో ఉన్న ఈ వంతెన సముద్ర మట్టానికి 6706 ఫీట్ల ఎత్తు ఉంటుంది. ఆరు పిల్లర్లు కలిగిన ఈ వంతెన చూడగానే ఆకర్షిస్తుంది.



**ది హాన్**

ప్రపంచంలో ఎక్కడా చూడని ప్రకృతి అందాలు ఈ ప్రయాణంలో చూడొచ్చు. ఆస్ట్రేలియాలోని ది హాన్ ట్రావెల్స్ నుంచి డార్విన్, ఆడిలైడ్ వరకు ప్రయాణించవచ్చు. ఇది సుమారు రెండు వేల కిలోమీటర్ల దూరం ఉంటుంది. సారవంతమైన ఎర్రనేలల మీద కనుచూపు మేర ఉండే మైదానాలలో నుంచి ఈ ప్రయాణం సాగుతుంది.

**ఫస్ట్ ప్యాసేజ్**

పర్వాతారోహకులు ఎక్కువగా వెళ్లే మార్గమిది. ఫస్ట్ ప్యాసేజ్ ఆఫ్ వెస్ట్ అని ఈ మార్గాన్ని పిలుస్తారు. ఎత్తైన పర్వతాలు, చుట్టూ పొగమంచు, కనుచూపు మేర కనిపించే అందమైన ప్రకృతి అందాల నెలవిది. సౌత్ బ్రిటిష్ కొలంబియా వాంకోవర్ మధ్య ఉన్న ఈ రైలు మార్గం అత్యంత సుందరమైన రైలు మార్గాలలో ఒకటి. నగరాలు, గ్రామాలతో సంబంధం లేకుండా దట్టమైన అడవుల మధ్య నుంచి రైలు వెళుతుంది. మధ్యలో కనిపించే సరస్సులు, చీకట్లో తారసపడే నగరాలు ఊహకు అందని అనుభవాన్నిస్తాయి.

**ట్రాన్స్- సైబీరియన్**

ప్రపంచంలోనే అతి పొడవైన రైలు మార్గాల్లో ఇది ఒకటి. రష్యా రాజధాని మాస్కో పశ్చిమాన ఉనన టెర్మినస్ వద్ద ప్రారంభమై, ట్రాన్స్ – సైబీరియరన్ ఉరల్ పర్వతాలపై నుంచి సైబీరియన్ అడవులను దాటుతూ వెళ్లాల్సి ప్రయాణమిది. ఇది రష్యా మొత్తం విస్తరించి ఉంటుంది. ప్రారంభమైన చోటు నుంచి గమ్యానికి చేరడానికి ఎనిమిది రోజులు పడుతుంది. ప్రపంచంలో అతిపెద్ద మంచి నీటి సరస్సు అయిన బైకాల్ మీది నుంచి ఈ కూడా ప్రయాణం సాగుతుంది.



**ట్రాన్స్ ఆల్పైన్**

న్యూజీలాండ్‌లని సౌత్ ఐలాండ్స్, క్రైస్టర్చ్ నుంచి ట్రాన్స్ ఆల్పైన్‌ల వరకు వెళ్లే రైలు ప్రయాణం అరణ్యాల మీదుగా వెళ్తుంది. ఉష్ణమండలాలు, వర్షారణ్యాలనుకూడా చూడొచ్చు. స్కాట్లాండ్‌లోని అతిపెద్ద నగరమైన గ్లాస్గో పట్టణంలో ఉన్న రైలు మార్గం ప్రయాణీకులను ఆకట్టుకుంటుంది. మరిచిపోలేని మధురానుభూతుల్ని మిగుల్చుతుంది. హ్యారీపోర్టర్, పలు వెబ్‌సిరీస్‌లలో ఈ లొకేషన్లను ఎక్కువ చూపించారు. ఇక సౌతాఫ్రికాలోని నమీబియా సఫారీ రైలు ప్రయాణం గురించి వర్ణించలేము. రెండు వేల కిలోమీటర్లు దట్టమైన అడవుల్లో , చుట్టుపక్కల జట్టువులు, నీటి కొలనులతో దర్శనమిస్తుంది. నదులు, జలపాతాలను దాటుకుంటూ వెళ్లే ఈ ప్రయాణం బాగుంటుంది. ఇలాంటివి మొత్తం ప్రపంచవ్యాప్తంగా పదకొండు ఉన్నాయి. జీవితంలో ఒక్కసారైనా ఇలాంటి ప్రయాణాలు చేసి ఆ అనుభూతిని పొందాలి.



# ఉత్తమ ఇల్లాలు



మణిభద్ర అగ్రహారంలో ఉండే దేవశర్మకు మతి చలించింది. 'అంతా విచిత్రమే' అని గొణుక్కుంటూ దేశాటన చేస్తుండేవాడు. అతనికి 'అంతా దైవాధీనం', 'ఎవరికెవరూ లేరు' అని గొణుక్కునే మరో ఇద్దరు పిచ్చివాళ్లు తోడయ్యారు. దైవాధీనానికి అనుకోకుండా రాకుమారి మాలతితో పెళ్లయింది. ఆ తరువాత అడవిలో ఒక మర్రిచెట్టు వద్దనుంచి మాలతిని రక్షించారు వాళ్లు ముగ్గురూ."నాన్నా! ఎందుకలా చేశారు? దైవ సపర్య చేయాలని చెప్పి.. నన్ను అర్ధరాత్రివేళ చీకట్లో తీసుకువెళ్లింది అందుకా?! ఆవేళ జరిగింది పూజ కాదా?! నా పెళ్లా?! ఇలాంటి పరువు తక్కువ పని ఎందుకు చేశారు?!" తీవ్రంగా ప్రశ్నించింది మాలతి.సమాధానం చెప్పలేక తల దించుకున్నాడు మందపాలుడు. కూతురు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తల్లి ఇలా చెప్పుకొచ్చింది.

"నీ చిన్నతనంలో మన రాజ్యానికి విదేశాలనుంచి గొప్ప జ్యోతిషుడు వచ్చాడు. మీ నాన్నగారు నీ జాతకాన్ని ఆయనకు చూపించారు. ఆయన మనకు తెలియని భాషలో ఏదో రాసి ఇచ్చారు. అప్పుడు మీ నాన్నగారు ఆ భాష తెలిసిన ఒక పండితుణ్ని రప్పించి.. అందులో ఏముందో చదివించారు. అందులో నీ మొదటి భర్త పెళ్లినాడే మరణిస్తాడని, నీకు రెండోపెళ్లి తప్పదని రాసి ఉన్నది. నీకు వైధవ్యదోషం తప్పించేందుకే మీ నాన్నగారు ఆ పిచ్చివాడికిచ్చి నీకు మొదటి పెళ్లి జరిపించారు" అని చెప్పింది.ఇంతలోనే ఏమనిపించిందో ఏమో కానీ మహారాజు వైపు తిరిగి.."ఇప్పుడు జరిగింది చూస్తుంటే అంతా తారుమారుగా ఉంది. పోనీ మరోసారి ఆయనేం రాశారో చదివించకూడదా ప్రభూ!" అన్నది మహారాణి."నిజమే!" అంటూ మందపాలుడు అప్పటికప్పుడు ఆ భాష తెలిసిన మరో పండితుని కోసం కబురు చేశాడు.ఆ పండితుడు వచ్చి జాతక ఫలితాన్ని చదివాడు.

"ఇంతకుముందు చదివిన వారెవరో కానీ కొంచెం తికమక పడ్డట్లుగా ఉన్నారు మహారాజా! యువరాణిగారి భర్త చక్రవర్తి అవుతాడని ఇందులో రాసి ఉంది. రెండోసారి పెళ్లాడాలని ప్రయత్నించినవాడు వెనువెంటనే చస్తాడట" అన్నాడాయన."ఇది కూడా తప్పే! మొదటిసారి పెళ్లాడింది ఈ పిచ్చివాణ్ని. వీడు చక్రవర్తి అవుతాడా?!" విసుగ్గా అన్నాడు మందపాలుడు.

"చక్రవర్తి కాకపోయినా, వెర్రివాడయినా నా భర్తను నేను విడిచిపెట్టలేను. రెండోసారి మీరు జరిపింది నిజమైన పెళ్లి కాదు. నాన్నా! దయచేసి చెప్పండి.. ఈ ముగ్గురిలో నా భర్త ఎవరు?" దీనంగా అడిగింది మాలతి.మందపాలుడు అయోమయంగా ముఖం పెట్టాడు."అమ్మాయీ! ఆవేళ చీకటిలో నేను ముఖం సరిగా చూడలేదు. వాళ్లలో నిన్ను పెళ్లాడింది ఎవరో పోల్చుకోలేను. అయినా పిచ్చివాణ్ని వరించి నువ్వేం సుఖపడతావమ్మా?! హాయిగా మరో పెళ్లి చేసుకో. లేదంటే నువ్వు మాకు బరువు కాదు" అన్నాడు వేదనగా."వద్దు నాన్నగారూ! నేను నా భర్త ఎవరో తెలుసుకోవాలి. ఆయననే సేవించి నా జన్మ చరితార్థం చేసుకోవాలి".. దృఢంగా చెప్పింది మాలతి.ఆ తరువాత 'అంతా విచిత్రం, అంతా దైవాధీనం, ఎవరికెవరూ లేరు' అని ఎప్పుడూ పలికే ఆ పిచ్చివాళ్లు ముగ్గురినీ కోటలో ప్రవేశపెట్టారు. ఎందరో రాజవైద్యులు వారి పిచ్చి కుదర్చాలని ప్రయత్నిస్తున్నారు. రాకుమారిగా భోగాలు అనుభవించాల్సిన మాలతి, నారచీరలు ధరించి విరాగిణిలా మారి.. వాళ్లను సేవిస్తుండేది.కొంతకాలం బాగానే గడిచింది. ఒకరోజు తెల్లవారేసరికి ఆ ముగ్గురూ కోటలోనుంచి మాయమయ్యారు. విరాగిణిగా మారిన మాలతి కూడా ఎవరికీ తెలియకుండా వాళ్లను వెతుక్కుంటూ బయలుదేరింది.అనేక గ్రామాల్లో సంచరించి, ఎన్నో కష్టాలు భరించిన తరువాత.. ఆమె కృషి ఫలించింది. ఒక గ్రామంలో వాళ్లు ముగ్గురినీ ఆమె కనుక్కున్నది. మళ్లీ వాళ్లకు సేవలు చేయడంలో నిమగ్నమైంది. ఆ గ్రామంలోని ప్రజలే ఆ ముగ్గురికీ ఆహారం సమకూర్చి పెడుతుండేవారు.

అలా ఉండగా ఒకసారి ఆ గ్రామానికి.. దేశాటనలో ఉన్న భట్టి విక్రమార్కులు వచ్చారు. ఆ పిచ్చివాళ్లను, మాలతిని చూసి.. అసలు సంగతేమిటో తెలుసుకోవడానికి వాకబు చేయసాగారు.

"అమ్మాయీ! నిన్ను చూస్తుంటే గొప్పింటి బిడ్డలా ఉన్నావు. నీకింత కష్టం ఎందుకు వచ్చింది?! వీరు విక్రమార్క మహారాజులవారు వీరితో చెప్పుకో అమ్మా!" అన్నాడు భట్టి.

విక్రమార్కునికి మరోసారి నమస్కారం చేసి..

"మహాప్రభూ! నేను నా కష్టాన్ని ఎవరితోనూ చెప్పాలని అనుకోలేదు. కానీ, మీరు నా తండ్రిలాంటి వారు. మీతో చెప్పకుండా ఉండటం మంచిది కాదు కనుక, చెబుతున్నాను" అంటూ మాలతి తన కథనంతా వివరంగా చెప్పింది. పూర్తయిన తరువాత..

"ప్రభూ! వీళ్లు ముగ్గురిలో నా భర్త ఎవరో మీరే నిరూపించి చెప్పాలి" అని కోరింది.

"అమ్మాయీ! నీ కష్టాన్ని తొలగించకుండా మేం ఉజ్జయినికి తిరిగి పోయేది లేదు" అని విక్రమార్కుడు అభయమిచ్చాడు.

**ఆ ముగ్గురినీ తేరిపార చూసి..**

"ప్రభూ! వీళ్లను చూస్తే కులీనుల్లా ఉన్నారు. సామాన్యులు మాత్రం కాదు. ముఖ్యంగా దైవాధీనాన్ని ఎక్కడో చూసినట్లుంది. కానీ, ఎందుకు వీళ్లిలా పిచ్చివాళ్లుగా మారారో తెలుసుకుంటే తప్ప ఈ చిక్కుముడి విడిపోదు" అన్నాడు భట్టి."పోనీ ఒక్కసారి వాళ్లనే పలకరించి చూడకూడదా?!" అన్నాడు చిరునవ్వు చిందిస్తూ విక్రమార్కుడు.

భట్టి వాళ్లతో మాట్లాడాలని ప్రయత్నించాడు. కానీ, వాళ్లు ముగ్గురూ అదే పాత పాట పాడారు. 'అంతా విచిత్రమే, అంతా దైవాధీనం, ఎవరికెవరూ లేరు' అన్న మూడు మాటలూ తప్ప మరో మాట లేదు.

"ఈ మాటలకు ఏదో అర్థం ఉండకపోదు. పిచ్చి పట్టేంతగా వీళ్ల మనసులు చెదిరిపోయిన తరువాతే ఈ మాటలు పుట్టి ఉంటాయి. అవేమిటో కనుక్కోవాలి" అన్నాడు భట్టి.

విక్రమార్కుడు తల ఊపాడు. అప్పటినుంచి ఆ ముగ్గురూ ఎక్కడికి వెళ్తే అక్కడికి మాలతితో పాటుగా భట్టి విక్రమార్కులు కూడా అనుసరిస్తూ వెళ్లసాగారు. కొంతకాలానికి వారంతా జయంతమనే పట్టణానికి చేరుకున్నారు.

అక్కడికి చేరిన రెండోరోజునే రాజవీధిలో పెద్ద కోలాహలం బయల్దేరింది. పట్టణాన్నేలే బలవర్ధన రాజుకు సంతానం లేదు. అందువల్ల ఆయన తన వారసుణ్ని ఎంపిక చేయడానికి గానూ.. పట్టపుటేనుగుకు బంగారు కలశాన్ని, పూలదండను ఇచ్చి పంపాడు. ఆ ఏనుగు కలశంలోని నీటిని ఎవరిపై అభిషేకించి, పూలదండ వేస్తుందో.. వాళ్లే ఆ రాజ్యానికి తదుపరి రాజు అవుతాడు.

ఏనుగు ఎన్నిక చేయబోతున్నదనే సరికి పట్టణంలో ఉండే కొందరు పౌరులకు ఆశ పుట్టింది. ఆ ఏనుగును మాయచేసి దండ వేయించుకోవాలని ప్రయత్నించ సాగారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఏనుగు వారిెవరినీ ఎన్నిక చేయలేదు. సరాసరి దైవాధీనం వద్దకు పోయింది. అతడి శిరస్సుపై కలశ జలాన్ని పోసి, మెడలో మాల వేసింది. రాజభటులు వచ్చి, అంబారీ ఎక్కమని ప్రార్థించారు. కానీ, అతడు వాళ్ల మాటలేమీ పట్టించుకోలేదు. ఎప్పటిలాగానే 'అంతా దైవాధీనం' అంటూ కూర్చున్నాడు.

సంగతి తెలిసి, బలవర్ధనుడు హతాశుడయ్యాడు.

"మరోసారి ఏనుగును సిద్ధం చేయండి. మరొకరిని ఎంపిక చేస్తుందేమో చూద్దాం" అని ఆజ్ఞాపించాడు.

కానీ, భటులు తెచ్చిన వర్తమానాన్ని విన్న తరువాత అప్పటివరకు కొలువులోనే ఉన్న విజయవర్ధనుడు అనే వ్యక్తి పైకి లేచాడు.

"ఆయన ఎక్కడున్నాడో నాకు చూపించండి" అంటూ దారి తీశాడు.

దూరం నుంచే చేతులు జోడించి.. "భూపాలదేవ చక్రవర్తీ జయము జయము!" అని దైవాధీనాన్ని పిలిచాడు.

అతనిలో మాత్రం ఏ కదలికా లేదు.

అప్పుడు విజయవర్ధనుడు ఒక పద్యం చదివాడు. ఆ పద్యానికి అర్థం ఏమిటంటే..

"ఓ భూపాలదేవ చక్రవర్తీ! ఆడవారిలో చెడ్డగుణాలను ఏకరవు పెట్టడం గొప్పతనం అనిపించుకోదు. ఉత్తములైన స్త్రీలవల్లే ఈ లోకంలో ధర్మం పాలించబడుతున్నది. ఇక్కడ బంధాలు %--% బాంధవ్యాలు అన్నీ దైవాధీనమే! కానీ, నిజానికి ఎవరికి ఎవరూ లేరు. సముద్రంలో కెరటాల్లా సంసారంలో కూడా కష్టసుఖాలు కలుగుతుంటాయి. వీటన్నిటినీ చూస్తూ కర్మగతిని అనుసరించి పోవడమే తప్ప.. ఒక్క నిట్టూర్పు విడిచి వైరాగ్యాన్ని తెచ్చుకునేందుకు కూడా మానవునికి స్వాతంత్ర్యం లేదు. ఈ విషయాన్ని గుర్తెరిగి ప్రజలను చక్కగా పాలించి, కీర్తి గడించు"

.. ఈ పద్యం విజయవర్ధనుని నోటివెంట వస్తూనే దైవాధీనానికి పిచ్చి కుదిరిపోయింది. వెంటనే తన మంత్రిని చేరుకుని..

"విజయవర్ధనా! కుశలమా?" అని అడిగాడు.

దైవాధీనంతోపాటు దేవశర్మ, 'ఎవరికెవరూ లేరు' కూడా ఒకేసారి మామూలు వాళ్లయ్యారు.

జరుగుతున్నదంతా చూస్తూ మాలతి, భట్టి విక్రమార్కులు ఆశ్చర్యపోయారు. దూరాన నిల్చుని చూస్తున్న పౌరులకు కూడా ఏ విషయమూ సరిగా అర్థం కాలేదు.

**అప్పుడు విక్రమార్కుడు..**

"భూపాలదేవా! మీ విజయవర్ధనుల వారు చదివిన పద్యంలో 'ఉత్తములైన స్త్రీలవల్లనే లోకంలో ధర్మం రక్షించబడుతున్నది' అని చెప్పారు. ఆ ఉత్తమ స్త్రీ ఇదిగో.. ఈమె పేరు మాలతి. మీ ఇల్లాలు" అన్నాడు.

మాలతి తన భర్తకు నమస్కారం చేసింది. భూపాల దేవుడు ఆమెను స్వీకరించాడు. ఆ తరువాత తాను పిచ్చివాడిగా ఎలా మారాడో స్వయంగా వివరించాడు.

"నేను రాజ్యానికి వచ్చిన చాలాకాలం తరువాత కూడా వివాహం చేసుకోలేదు. పిల్లల కోసమైనా పెళ్లి చేసుకోమని మా విజయవర్ధనుడు ఎప్పుడూ హెచ్చరించేవాడు. కానీ, నేనతని మాటలు లెక్క చేయలేదు. పైగా ఆడవాళ్లు దుష్టులనీ, వాళ్ల మనసులు ఎప్పుడెలా మారిపోతాయో చెప్పలేమని, వాళ్ల సాంగత్యంలో మగవాడు పూర్తిగా చెడిపోతాడని వాదించేవాణ్ని. నన్ను ఒప్పించడానికి విజయవర్ధనుడు ఎన్నెన్నో ప్రయత్నాలు చేసేవాడు.

ఒకరోజున గొప్ప సిద్ధపురుషుణ్ని తీసుకువచ్చాడు. ఆయనతో కూడా చాలాసేపు వాదించాను. చివరికాయన..

'దైవాధీనమై నడిచే జగత్తులో పురుషప్రయత్నం నామమాత్రమే' అన్నాడు. ఇందాకా విజయవర్ధనుడు చదివిన పద్యాన్ని చదివి వెళ్లిపోయాడు. నేనాయన వట్టి వెర్రివాడని అనుకున్నాను.ఆ రాత్రి నేను నిద్రిస్తుండగా ఏదో ఒక మహాశక్తి నా చేయి పట్టుకుని లేపింది. నన్ను చాలాదూరం నడిపించింది. ఎంతసేపు నడిచానో నాకే తెలియదు. తెల్లవారి చూసేసరికి మానవ మాత్రులెవరూ ఒక్కరాత్రిలో నడవలేనంత దూరం వచ్చేశానని అర్థమైంది. దైవమంటూ ఒకటి ఉంటే ఆ వేళ నన్ను చేయిపట్టుకుని నడిపించిందే అయి ఉంటుందని అనిపించింది. అప్పటినుంచి అంతా దైవాధీనం అన్నమాటనే తలుచుకుంటూ ఉండిపోయాను" అని చెప్పాడు.

"మీరు మాయమైన తరువాత, ఆ సిద్ధపురుషుడే నాకు ఆ పద్యాన్ని చదివితే మీరు బాగవుతారని చెప్పాడు మహారాజా! దానివల్లనే మిమ్మల్ని, మన రాజ్యాన్ని కాపాడుకోగలిగాను" అన్నాడు విజయవర్ధనుడు.

ఆ తర్వాత దేవశర్మ తాను 'అంతా విచిత్రమే' అంటూ ఉండిపోవడానికి మూలమైన కథను వినిపించాడు. ఆ తరువాత వంతు.. 'ఎవరికెవరూ లేరు' అని పలికే వ్యక్తిది. ఆయన అసలుపేరు నవకుబేరుడు. గొప్ప వర్తకుడు. బహుకుటుంబీకుడు.

వార్ధక్యదశ సమీపిస్తున్నా కుటుంబం కోసమే డబ్బు కూడబెట్టేవాడు. బీదసాదలకు దానధర్మాలు చేసేవాడు కాదు. డబ్బు ఖర్చయిపోతుందని పుణ్యకార్యాలకు దూరంగా ఉండేవాడు. కాశీ రామేశ్వరాలు చూసిన పాపాన పోలేదు.

"భూపాలదేవునిలాగే నాకు కూడా ఒక సిద్ధపురుషుని వల్ల జ్ఞానోదయమైంది. ఏ కుటుంబం కోసమైతే నేను పిసినారిగా బతుకుతున్నానో.. ఆ కుటుంబంలో ఏ ఒక్కరికీ తమ ప్రాణాలకంటే నేను ఎక్కువ కాదని అర్థమయ్యేలా ఆయన చేశాడు. దాంతో అప్పటినుంచి 'ఎవరికెవరూ లేరు' అన్నమాటలనే తారకమంత్రంగా భావిస్తూ బతుకుతున్నాను" అని నవకుబేరుడు తన కథ వినిపించాడు.

మాలతి జాతకం నిజమైంది. చక్రవర్తి అయిన భూపాలదేవుడే ఆమెకు భర్తగా లభించాడు. అదనంగా లభించిన జయంతరాజ్యాన్ని భూపాలదేవుడు తన మిత్రులిద్దరికీ బహుమానంగా సమర్పించాడు. ఉత్తమురాలైన మరో స్త్రీని పెళ్లాడి దేవశర్మ రాజయ్యాడు. నవకుబేరుడు అతనికి మంత్రిగా స్థిరపడ్డాడు. ఉత్తములైన స్త్రీలవల్లనే ఈ లోకంలో ధర్మం ఇంకా నిలబడుతున్నదని సందేశమిచ్చి.. భట్టి విక్రమార్కులు ఉజ్జయినికి ప్రయాణమయ్యారు.

# చిన్న సైకిల్



చింటూ చిన్న సైకిల్ కావాలని ఎన్నిసార్లు అడిగినప్పటికీ వాళ్ల నాన్న చిన్న సైకిల్ కొనివ్వకపోగా చివాట్లు పెట్టేవారు.'చిన్నోడు అడుగుతున్నాడు. సైకిల్ కొనివ్వచ్చు కదా!' అని చింటూ వాళ్ళ అమ్మ అంటే.. 'వాడు ఇంకా చిన్నవాడే కదా! వాడికప్పుడే సైకిల్ ఎందుకూ..? నువ్వూ వాడికి వంత పాడతావు' అని కసురుకునేవారు.'చిన్నప్పుడే కదండీ, చిన్న సైకిల్ తొక్కేది! పెద్దయితే పెద్ద సైకిలో, పెద్ద మోటార్ సైకిల్నో నడుపుతాడు' అని చింటూ వాళ్ళ అమ్మ అనేది.'ఆహా! నడుపుతాడు పెద్ద సైకిల్, పెద్ద మోటార్ సైకిల్' అని వెటకారంగా అనేవాడు చింటూ వాళ్ళ నాన్న.

ఆదివారం నాడు చింటూ ఇంట్లో ఉన్న పెద్ద సైకిల్ తీసుకుని, ఊరి పొలిమేరవైపు తోసుకొని వెళ్ళసాగాడు. అంతలోనే తోటి స్నేహితులు చిన్న సైకిల్ మీద 'రరు రరు' మంటూ దూసుకుని, చింటూని దాటుకొని, వెళ్ల సాగారు.చింటూ చిన్నబోయి పెడల్ మీద కాలు వేశాడు. అంతే సైకిల్ చైన్ ఊడిపోయింది! చింటూ ఎంత ప్రయత్నించినప్పటికీ, చైను పెట్టడం కుదరడం లేదు చింటూ చేతులకంతా నల్లగా ఆయిల్ మరకలు అంటుకున్నాయి.

ఇంతలో విజరు అనే కుర్రాడు వచ్చాడు చింటూని ఏమైందని అడిగి, సైకిల్ స్టాండ్ వేసి చిన్న కట్టెపుల్ల సహాయంతో చిటికెలో చైన్ పెట్టేశాడు. అప్పుడు చింటూకి వాళ్ళ నాన్న కారు డ్రైవర్ కావడం కారుకు స్వయంగా తనే టైర్లు మార్చుకోవడం, కారును రిపేరు చేసుకోవడం కళ్ళ ముందు కదలాడింది. నెమ్మదిగా పెద్ద సైకిల్ తోసుకొని, ఇంటికి వచ్చి, జాగ్రత్తగా సైకిల్ స్టాండ్ వేసి, శుభ్రంగా తుడవ సాగాడు.'చూశారా! చింటూ పెద్ద సైకిల్ ఎంత పండులాగా ఉంచుకుంటున్నాడో' అంది చింటూ వాళ్ళ అమ్మ. 'అవునవును' అని చిరునవ్వు నవ్వాడు చింటూ వాళ్ళనాన్న.'నాన్న గేర్ కేస్ అంటే ఏంటి?' అని ఆరాగా అడిగాడు చింటూ. వెంటనే వాళ్లనాన్న సైకిల్ దగ్గరకొచ్చి, గేర్ కేసును చూపించారు. 'మరి మడ్గర్ అంటే?' అని మళ్ళీ అడిగాడు చింటూ. తండ్రి చూపించారు. అలాగే సైకిల్లో అన్ని భాగాలను, వస్తువులను చింటూ వాళ్ళ నాన్నను అడిగి మరీ తెలుసుకున్నాడు. వాళ్ళ నాన్న కూడా విసుక్కోకుండా వివరంగా చెప్పారు.ఆ రోజు సంక్రాంతి పండుగ. పొద్దునే చింటూని వాళ్ళ నాన్న పిలిచి 'ఇదిగో' అంటూ కీ చైన్ ఇచ్చారు.

'దేనిది నాన్న!' అంటూ ఆశ్చర్యంగా అడిగాడు చింటూ. 'నీ చిన్న సైకిల్ది.' అన్నారు వాళ్ళ నాన్న.

'నిజమా!' అని చింటూ ఎగిరి గంతేశాడు. 'నిజమే చింటూ నీకు ఇప్పుడు సైకిల్ తొక్కడమే కాదు, సైకిల్ను శుభ్రంగా ఉంచుకోవడం, జాగ్రత్తగా వాడుకోవడం కూడా వచ్చింది. మనిషికి ఏదైనా గాయమైతే డాక్టర్ దగ్గరికి వెళ్లే లోపలే ప్రథమ చికిత్సగా గాయాన్ని కడిగి, పసుపు రాయడం, గాయం తీవ్రతను బట్టి కట్టు కట్టడం చేయాలి. అలాగే సైకిల్కు ఎప్పుడైనా, ఏదైనా పోయినా మనం బాగు చేసుకునేలా ఉండాలి. ఆ నేర్పు నీకిప్పుడు వచ్చింది. అందుకే ఇప్పుడు నీకు చిన్న సైకిల్ కొనిచ్చాను' అని అసలు విషయం చెప్పారు చింటూ వాళ్ళ నాన్న.

# ఉత్తమ పొదుపు

రామాపురంలోని ప్రభుత్వ పాఠశాలలో రాము ఐదో తరగతి చదువుతున్నాడు. ఆ రోజు ప్రధానోపాధ్యాయులు ప్రార్థనా సమావేశంలో "చూడండి పిల్లలూ! మన దేశ రక్షణ కోసం కాశ్మీర్ సరిహద్దుల్లో, చలిని లెక్క చేయక, సుఖాన్నీ వదిలేసి, అయిన వాళ్లందరికీ దూరంగా ఉంటూ మన దేశాన్ని కాపలా కాస్తున్న మన సైనికులను ముష్కరులు నిర్దాక్షిణ్యంగా, నిష్కారణంగా హతమార్చారు. వారి ఆత్మ శాంతి కోసం మనం ఒక్క నిముషం మౌనం పాటిద్దాం." అని మౌన ప్రార్థన అందరి చేతా చేయించారు.



"పిల్లలూ! మీరు ఒక పది రోజుల పాటు మీ సొంత ఖర్చులు మానుకుని పొదుపు చేసి ఎంత మొత్తాన్నైతే దాచగలరో దాన్ని మన కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు సహాయార్థం పంపుదాం. ఈ రోజు నుంచీ మీరంతా పొదుపు పాటించి ఆ సొమ్ము ఎంతైనా సరే పది రోజులయ్యాక నాకు అందజేస్తే వారి పేర్లు రాసుకుని మీరిచ్చిన సొమ్మును నేను వారి సహాయ నిధికి పంపుతాను. మీకు పొదుపు గూర్చి, మన కోసం ప్రాణత్యాగం చేసిన వారి కుటుంబాలకు సాయం చేయడం అనే సూత్రాన్ని నేర్పించాలనే ఇలా చేయిస్తున్నాను. అంతే కానీ మనం ఇచ్చే పాతికో పరకో వారికి పెద్దగా ఏమీ ఉపయోగ పడదు. అయినా మన వంతు సాయం అందించడం మన ధర్మం." అని చెప్పారు.

రాము ఒక పేద కుటుంబానికి చెందిన వాడు. వాని అమ్మానాన్న గార్లు కూలి చేసి బతుకుతూ రామూను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారు. రాము ఆలోచించసాగాడు. 'ఎలా పొదుపు చేయాలి? ఏ ఖర్చు మానుకోవాలి' అని తీవ్రంగా ఆలోచించాక మనస్సులో రామూకు ఒక ఆలోచన తళుక్కున మెరిసింది.

ఆ రోజు అమ్మ పాఠశాలకు వచ్చే ముందు తనకు రోజులాగే ఇచ్చిన రెండు రూపాయలు నిక్కరు జేబులో తగిలాయి. రామూ ఉదయం, మధ్యాహ్నం చెరో పూటా ఇంటర్ బెల్లో ఆ రూపాయితో ఏదైనా కొనుక్కు తింటాడు. రామూ ఆ రోజు చిరుతిండి ఏమీ కొనుక్కోక ఆ సొమ్మును పుస్తకాల సంచీకి అమ్మ కుట్టిన రహస్య జేబులో దాచాడు. అంతా ఇంటర్బెల్లో ఏవేవో కొనుక్కు తింటున్నా రాము మాత్రం అటుకేసి వెళ్లలేదు. అంతా రామూకేసి చూస్తూ నవ్వుకున్నారు. "తిండికే లేని వాడు మిఠాయిలేం తింటాడురా పాపం" అని హేళన కూడా చేశారు.

అలా పది రోజులూ అయ్యాయి. ప్రధానోపాధ్యాయులు ప్రార్థన అయ్యాక ఒక కాయితం మీద పేర్లు రాసుకుంటూ పిల్లలు ఇచ్చిన సొమ్ము రాసుకోసాగారు.

అంతా వంద, వందా యాభై, అలా ఇచ్చి పేర్లు రాయించుకుంటున్నారు. చివరగా రామూ వచ్చాడు. తన దోసిటిలోని ఒక రూపాయి బిళ్లలు 20 ప్రధానోపాధ్యాయుని బల్లపై పోశాడు. ఆయన రామూ వేపు చూసి వాటిని లెక్కించి "రామూ! ఇరవై రూపాయలు. ఔనా! అంతేనా?" అని అడిగారు.

"ఔను మాస్టారూ!" అన్నాడు రామూ. తరగతిలో అంతా ఫక్కున నవ్వారు.

ప్రధానోపాధ్యాయులు "హుష్" అని వారిని హెచ్చరించి, "రామూ ఈ 20 రూపాయలనెలా దాచావు?" అని అడిగారు.

"మాస్టారూ! మా అమ్మ రోజూ నాకు రెండు రూపాయలు ఔట్బెల్లో పిప్పరమెంట్లు కొనుక్కోడానికి ఇస్తుంది. ఈ పది రోజులూ నేను ఏమీ కొనకుండా దాచిన 20 రూపాయలు ఇవి." అని చేతులు కట్టుకుని చెప్పాడు.

ప్రధానోపాధ్యాయులు "పిల్లలూ! మీరంతా ఎలా ఇంతింత సొమ్ము నాకు ఇచ్చారు?" అని అడిగారు.

దానికి పిల్లలూ చాలా గర్వంగా "మా నాన్నగారిని అడిగాము, అమ్మను అడిగాము, మా తాత ఇచ్చారు. అవ్వ ఇచ్చింది" అంటూ చెప్పారు.

ప్రధానోపాధ్యాయులు "బాగుంది. ఐతే రామూ స్వయంగా తాను తినే పిప్పరమెంట్లు కొనుక్కోడం ఆపేసి పొదుపు చేసి, ఎవ్వరినీ అడక్కుండా దాచిన 20 రూపాయలు నిజమైన దానం సొమ్ము. మీరంతా ఇచ్చినది ఎక్కువ సొమ్మైనా అది అరువులా అడిగి తెచ్చినదే కానీ మీరు పొదుపు చేసినది కాదు. రామూ ఇచ్చినదే నిజమైన దానం. అదే ఉత్తమ లక్షణం. 'గంగిగోవుపాలు గరిటెడైనను చాలు' అన్నట్లు స్వయంగా పొదుపు చేసి ఇవ్వడంలోని ఆనందం ఇతరులను అడిగి ఇవ్వడంలో లేదని తెలుసుకోండి." అంటూ రామూ భుజం తట్టి అభినందించి చప్పట్లు చరిచారు. అంతా తలలు వంచుకున్నారు.

# నా కలల రచన.. తెలంగాణ కళ

భారత వాణిజ్య, పారిశ్రామిక మండళ్ల సమాఖ్య (ఫిక్కీ) మహిళలకోసం 'ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్' అనే ప్రత్యేక విభాగాన్ని నడుపుతున్నది. హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త రీతూషా దీనికి చైర్ పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. బిజినెస్ ఫ్యామిలీ నుంచే వచ్చినా.. తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించి.. మహిళా ఆంత్ర ప్రెన్యూర్లకు దిక్సూచిగా మారారు. తనదైన పరిశోధనతో తెలంగాణ కళలపై ఒక పుస్తకాన్నీ తీసుకువస్తున్నారు రీతూ. ఆ ప్రయాణం ఆమె మాటల్లో.. నేను పుట్టి పెరిగింది హైదరాబాద్‌లోనే. నాన్న శివశంకర్ అగర్వాల్ పేరున్న వ్యాపారవేత్త. రబ్బరు ట్యూబుల ఎగుమతి-దిగుమతి వ్యాపారం చేసేవారు. నేను పెండ్లాడింది కూడా హైదరాబాదీనే. మా వారు అమిత్ షా. హరిద్వార్ హోటల్స్, క్రీమ్‌స్టోన్, స్కూప్స్ ఐస్‌క్రీమ్స్ తదితర వ్యాపారాలు ఉన్నాయి. పెండ్లయిన నాటి నుంచి నేను కూడా కుటుంబ వ్యాపారంలో పాలుపంచుకుంటున్నా. మా మామగారు కూడా నన్ను ఎంతగానో ప్రోత్సహించేవారు.



అయినా సరే ఎక్కడో చిన్న అసంతృప్తి. నాకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు కావాలనిపించేది. అందుకే రెండో బిడ్డ పుట్టాక జువెలరీ డిజైనింగ్, డైమండ్ గ్రేడింగ్, జెమాలజీ క్షుణ్నంగా అధ్యయనం చేశాను. నేను డిజైన్ చేసిన నగలతో ఎగ్జిబిషన్లు కూడా నిర్వహించాను. వాటికి మంచి స్పందన లభించేది. దీంతో 'రీతూస్ కస్టమైజ్డ్ డిజైనర్ జువెలరీ' పేరిట నగల తయారీ సంస్థను నెలకొల్పాను. ఆభరణాల వ్యాపారం నాకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది. సృజనాత్మక డిజైనర్‌గా నన్ను సమాజానికి పరిచయం చేసింది. నా జీవితంలో ఇదో ముఖ్యమైన మలుపు. ఓ సంస్థను సమర్థంగా నిర్వహించడం సులభమైన విషయం కాదు. ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి. అన్నిటినీ చిరునవ్వుతో ఎదిరించాను. నా కల నిజం చేసుకున్నాను.

**నలుగురి కోసం**

నా వంతుగా సమాజానికి ఎంతోకొంత తిరిగిఇవ్వాలనే ఉద్దేశంతో నేను, మా తమ్ముడు, అతని స్నేహితులు తలోచేయి వేసి.. కృపా ఫౌండేషన్ స్థాపించాం. దుర్గాబాయి దేశ్‌ముఖ్ పాఠశాలతో పాటు, బేగంపేట్‌లోని అంధ విద్యార్థుల బడిలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఆ విద్యా సంస్థల అవసరాలను బట్టి ఆర్థిక సాయం అందిస్తున్నాం. మా ఫౌండేషన్ ద్వారా దాదాపు ఎనభై మంది పేద పిల్లలు ఉన్నత చదువులకు వెళ్లారు. ప్రయోజకులు అయ్యారు. మన చుట్టూ ఉన్న మనుషుల ముఖంలో నవ్వు కనిపిస్తేనే మనం సంతోషంగా ఉండగలం అని నమ్ముతాన్నేను. నాకు తొలినుంచీ చేనేత వస్త్రాలంటే ప్రాణం. నా దగ్గర అన్ని రకాల నేత చీరలూ ఉన్నాయి. అందులోనూ ఇక్కత్ బాగా నచ్చుతుంది. ఒకసారి పుట్టపాక వెళ్లాను. అక్కడ తేలియా రుమాల్ తయారీ విధానం నన్ను ఎంతో ఆశ్చర్యపరచింది. అదో సంక్లిష్టమైన ప్రక్రియ. దారాలకు రంగులేయడం ఎంతో కష్టం. అందుకే ఫిక్కీ సంస్థ ద్వారా తేలియా రుమాల్‌ను దత్తత తీసుకుందామని నిర్ణయించుకున్నాం. ప్రోత్సాహం కరువైతే ఓ గొప్ప పనితనం మరుగునపడిపోతుంది. మన మట్టి మీద ప్రేమతో.. తెలంగాణ కళలు, సంస్కృతి మీద మూడు వందల పేజీల పుస్తకం రాశాను. అందుకోసం ఎనిమిది నెలలకు పైగా లోతైన అధ్యయనం చేశాను. చేనేత, నగలు, వారసత్వ ప్రదేశాలు.. ఇలా పది అధ్యాయాలున్న ఈ పుస్తకాన్ని నెలాఖరులో ఆవిష్కరించనున్నాం. ఇందులో అషుర్‌ఖానా, పురానా హవేలి, దోమకొండ కోట లాంటి వాటి గురించి ఆసక్తికరమైన విషయాలు చెప్పబోతున్నా. తెలంగాణ ఘనతను ప్రపంచానికి చాటిచెప్పే రచన ఇది.

మాది ఉమ్మడి కుటుంబం. నాకు ఇద్దరు పిల్లలు. ఇంటి బాధ్యతలు చూసుకుంటూనే వ్యాపారం నిర్వహించడం అలవాటైంది. మనం ఏ స్థానంలో ఉన్నా మహిళగా అన్ని బాధ్యతలూ నిర్వర్తించాల్సిందే. అలా అని ఎప్పుడూ మన మెదడులో అడ్డుగోడలు నిర్మించుకోకూడదు. స్వేచ్ఛగా ఆలోచించగలిగితేనే లక్ష్యాన్ని సాధించగలం.

**మహిళల అభివృద్ధి లక్ష్యంగా..**

ఫిక్కీతో నా అనుబంధం పద్దెనిమిది ఏండ్లుగా కొనసాగుతున్నది. ట్రెజరర్, ప్రోగ్రామ్ డిజైనర్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ.. ఇలా వివిధ హోదాల్లో పనిచేశాను. ఇప్పుడు చైర్‌పర్సన్! ఈ ప్రస్థానం ఎంతో సంతోషాన్నిచ్చింది. ఈ ఏడాది మా లక్ష్యం సస్టెయినింగ్ హర్ ఎబిలిటీస్.. మహిళ సామర్థ్యాల అభివృద్ధికి తోడ్పడటం. లక్ష్యాలు, సంస్కృతి, విద్య, ఆరోగ్యం.. ఈ నాలుగు అంశాలూ మూలస్తంభాలుగా ముందుకు వెళ్తాం. ఐడియా స్థాయి నుంచే మహిళావ్యాపార వేత్తలకు తోడుగా ఉండాలనుకుంటున్నాం. ఇప్పటికే వ్యాపారాలు నడుపుతున్నవారు సమకాలీన పరిజ్ఞానాన్ని, ఆధునిక నైపుణ్యాన్ని పెంచుకోవడానికి మా వంతుగా సాయపడుతున్నాం. ఆ ప్రయత్నంలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లాంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల సహకారం తీసుకునే ఆలోచన ఉంది. ఫిక్కీ బోర్డు స్థాయిలో మరింత మంది మహిళల్ని చూడాలని నా ఆకాంక్ష. రీతూషా తన భర్త వ్యాపారంలో పాలుపంచుకుంటున్నది అని అనిపించుకోవడం కన్నా, రీతూషా ఒక జువెలరీ డిజైనర్, ఫిక్కీ ప్రతినిధి.. ఇలా అనిపించుకోవడం నాకు సంతోషాన్నిస్తుంది. ఆ ముద్ర కోసం ఎంత కష్టపడటానికైనా సిద్ధం.

# శిల్పా కల్చర్!



గుర్తింపు తెచ్చుకోవాలంటే ఐఐఎమ్‌లోనే చదవాలా? అవార్డులు అందుకోవాలంటే బహుళజాతి కంపెనీలే స్థాపించాలా? అవసరం లేదు. ప్రతిభ సరిపోతుంది. పట్టుదల తోడైతే విజయం దానంతట అదే వరిస్తుంది. సూర్యాపేటకు చెందిన నెమరుగొమ్ముల శిల్ప " విజయరహస్యం ఇదే. పట్టు చీరల వ్యాపారం చేసిన అనుభవంతో ఈ రంగంలోకి అడుగు పెట్టిందామె. 'లీఫ్ టు క్లాత్' కాన్సెప్ట్‌తో సక్సెస్‌ఫుల్ ఆంత్రపెన్యూర్‌గా ఎదిగింది. సూర్యాపేటకు చెందిన నెమరుగొమ్ముల శిల్ప సాధారణ గృహిణి. డిగ్రీ వరకు చదివింది. పదిహేనేండ్లు పట్టు చీరల వ్యాపారం చేసింది. ఇది కాదు.. కొత్తగా ఇంకేమైనా చేయాలని సంకల్పించింది. మహిళలు అంతగా ఆసక్తిచూపని సెరికల్చర్ రంగంలో అడుగుపెట్టింది. భర్త రవీందర్ రావు సహకారంతో సూర్యాపేట పక్కనే ఉన్న తిమ్మాపురంలో తొమ్మిది ఎకరాలు కొనుగోలు చేసింది. మల్బరి సాగుకు ఆ నేలలు అనుకూలమో, కాదో తెలుసుకునేందుకు మట్టి పరీక్షలు చేయించింది. సానుకూలమైన ఫలితాలు రాగానే.. సేంద్రియ విధానంలో మల్బరి సాగు ప్రారంభించింది. గతంలో పట్టు పురుగుల గుడ్లను బెంగుళూరు, మైసూర్ తదితర ప్రాంతాల నుంచి రైతాంగం దిగుమతి చేసుకునేది.

ఈ పంట కాలపరిమితి ఇరవై రోజులే కావడంతో.. గుడ్ల సరఫరాలో ఆలస్యం కారణంగా నష్టాలు వచ్చేవి. దీంతో ఇక్కడే పట్టుగూళ్ల పెంపకాన్ని చేపట్టాలని నిర్ణయించుకుంది శిల్ప. మరింత నైపుణ్యం కోసం మల్బరి సాగు, పట్టుపురుగుల పెంపకంపై బెంగుళూరులో శిక్షణ తీసుకుంది. ప్రస్తుతం, ప్రభుత్వ సహకారంతో ఛాకీ సెంటర్‌ను ఏర్పాటు చేసుకుని తిమ్మాపురంలోనే పట్టుగూళ్లను ఉత్పత్తి చేస్తున్నది. లాభాల బాటలో నడుస్తున్న వ్యాపారాన్ని చూసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గింపు ధరలో ఆటోమెటిక్ సిల్క్ రీలింగ్ మెషీన్ మంజూరు చేశాయి. అలా రూ.3 కోట్ల పెట్టుబడితో మౌలిక సదుపాయాలు సమకూర్చుకున్నది శిల్ప. గత నాలుగేండ్లుగా, ఇక్కడ ఏర్పాటు చేసిన రీలింగ్ మెషీన్‌పై పట్టు దారం తయారవుతున్నది. సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలతోపాటు తెలంగాణలోని పలు ప్రాంతాలకు పట్టు గూళ్లు, దారాలు సరఫరా అవుతున్నాయి.

**లీఫ్ టు క్లాత్ కాన్సెప్ట్‌తో..**

పెండ్లి వేడుకలైనా, పండగ సంబురాలైనా, శుభకార్యమైనా.. పట్టువస్త్రాల రెపరెపలే ప్రత్యేకతను చాటుతాయి. అయితే వస్త్రాల తయారీకి ఉపయోగించే 'పట్టు' దారం ఉత్పత్తి ఎంతో సంక్లిష్టమైన ప్రక్రియ. పట్టు గూళ్ల నుంచి దారాన్ని తీయడం.. దాన్ని వస్త్రాల తయారీకి అనుగుణంగా రెండు మూడు పోగులు కలిపి పురివేయడం.. తదితర పనులన్నీ రీలింగ్ యంత్రంపై చేస్తారు. దీన్ని 'లీఫ్ టు క్లాత్' కాన్సెప్ట్‌తో సమర్థంగా నిర్వహిస్తున్నది శిల్ప. ఆమె నెలకొల్పిన ఎస్ఆర్ సిల్క్ కంపెనీ పట్టు దారాలను తయారుచేసే స్థాయికి ఎదిగింది. పట్టువస్త్రాల తయారీ దిశగా కంపెనీని తీసుకెళ్లడమే తన లక్ష్యం అంటున్నది శిల్ప.

**వీ హబ్ తోడ్పాటు**

వీ హబ్ శిక్షణ కార్యక్రమాలు శిల్ప వ్యాపార అభివృద్ధికి దోహదపడ్డాయి. దీనివల్ల అకౌంటింగ్, మార్కెటింగ్, బ్యాంకింగ్ వంటి అంశాలపై అవగాహన పెరిగింది. ఆ నైపుణ్యమే ఆమెకు మహిళా పారిశ్రామిక వేత్తగా గుర్తింపు తెచ్చిపెట్టింది. జాతీయ స్థాయి పురస్కారంతోపాటు తెలంగాణలో ఉత్తమ రైతు, రైతుమిత్ర వంటి అవార్డులను అందుకున్నది శిల్ప. పత్తి లాంటి పంటలను సాగు చేసి నష్టపోయే బదులు, సెరికల్చర్‌వైపు అడుగులు వేయాలని రైతులకు సూచిస్తున్నదామె. తెలంగాణలో ఈ పంటకు మంచి గిరాకీ ఉండటం వల్ల రెండు ఎకరాలు ఉన్న రైతు కూడా రూ.10వేల పెట్టుబడితో రూ.70వేల వరకు సంపాదించ వచ్చని సలహా ఇస్తున్నది. నిజానికి, పంట కాల వ్యవధి కూడా తక్కువే. దిగుబడి సొమ్ము వెంటనే చేతికి వచ్చేస్తుంది. రైతుకు అన్ని విధాలా లాభమే. 'మూస ప్రయాణంతో ఎలాంటి ఫలితాలూ సాధించలేం. రైతులు సృజనాత్మకంగా ఆలోచించాలి' అని సలహా ఇస్తున్నది శిల్ప.

# పోషకాలతో.. పొడవాటి కురులు

మన ఆరోగ్యాన్ని జుట్టు పట్టిచూపుతుంది. రంగు మారితే ఒక సమస్య,మందం తగ్గితే ఒక రుగ్మత, ఊడితే ఒక ఉపద్రవం. ఇక, బట్టతల వస్తే బ్రహ్మాండం బద్దలైనంత పెద్ద గండమే. కాబట్టి మీ కేశాలను ఆరోగ్యంగా ఉంచుకోండి. రోగాలను ఆమడదూరంలో ఉంచండి.



జుట్టు కాంతిహీనంగా, పెళుసుగా ఉంటే, మందం తగ్గినట్టు అనిపిస్తుంటే పోషక విలువల లోపం ఉన్నట్టు. వెంట్రుకలు రాలిపోవడాన్ని పౌష్టికాహారం అరికడుతుంది. కాబట్టి, సరైన మోతాదులో ప్రొటీన్లు తీసుకోవాలి.విపరీతమైన డైటింగ్ వల్ల కూడా వెంట్రుకలు రాలిపోతాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు లోపించడం, బాగా రిఫైన్ చేసిన కార్బొహైడ్రేట్లు ఉన్న ఆహారం తీసుకోవడం కూడా ఇందుకు కారణమే. స్థూల, సూక్ష్మ పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారంతో జుట్టు రాలడాన్ని అరికట్టవచ్చు.

వెంట్రుకల ఆరోగ్యానికి అత్యావశ్యకమైన పోషకాలలో విటమిన్-ఎ ఒకటి. గుమ్మడి గింజలు, పాలకూర, పాలు, పెరుగు.. విటమిన్-ఎ నిధులు. ఇక విటమిన్-సి శరీరం ఐరన్‌ను శోషింపజేసుకోవడంలో తోడ్పడుతుంది. ఆరోగ్యకరమైన కురుల తయారీకి సహకరిస్తుంది. ఉసిరి, నిమ్మ, బెల్ పెప్పర్స్, జామ, స్ట్రాబెర్రీ.. విటమిన్-సి వనరులు.

బయోటిన్‌గా పిలిచే విటమిన్-బి 7 కుదుళ్ల పనితీరును మెరుగుపరుస్తుంది. కెరాటిన్ ఉత్పత్తిని పెంచుతుంది. జుట్టు విపరీతంగా రాలిపోయే రుగ్మత.. అలోపీసియా చికిత్సలో బయోటిన్‌ను ఉపయోగిస్తారు. ఇది బట్టతలను నివారించడంలోనూ సహాయకారిగా ఉంటుంది. బాదం, కాలీఫ్లవర్, పుట్టగొడుగులు, గుడ్లు, గోధుమ పొట్టు బయోటిన్ గనులు.శరీరంలో ఐరన్ స్థాయిలు తగ్గిపోవడం కూడా బట్టతలకు దారితీస్తుందని అధ్యయనాల్లో తేలింది. వేయించిన శనగలు, మెంతి చిక్కి లేదా లడ్డు, బఠాణీలు, రాజ్మా, జీడిపప్పు శరీరంలో ఐరన్ లోపానికి మంచి మందులు.

వెంట్రుకలు ఆరోగ్యంగా పెరగడానికి, దృఢంగా ఉండటానికి అత్యవసరమైన ఖనిజాల్లో జింక్ ముఖ్యమైంది. పప్పులు, గుమ్మడిగింజల్లో జింక్ పుష్కలంగా ఉంటుంది. అయితే, జింక్ ఎక్కువైతే ప్రయోజనాలు తిరగబెడతాయి. అందువల్ల పోషక లోపాలు తలెత్తిన సందర్భాల్లో సప్లిమెంట్లను తగిన మోతాదులోనే తీసుకోవాలి.

చివరగా, వెంట్రుకలు రాలిపోవడాన్ని నివారించాలంటే ఆహారంలో తగినన్ని ప్రొటీన్లు ఉండాలి. రోజువారీ ఆహారంలో పాలు, పెరుగు, గుడ్లు, చిక్కుళ్లు, చికెన్, ఫిష్, పనీర్.. వీటిలో కనీసం మూడు పదార్థాలు ఉంటేనే శరీరానికి అవసరమైన ప్రొటీన్లు అందుతాయి. కురుల పెరుగుదలకు ముడిపదార్థాలూ దొరుకుతాయి.

# ట్రాన్స్‌ఫర్మేషన్!

ట్రాన్స్ జీవితాల్లో ట్రాన్స్‌ఫర్మేషన్‌మొదలైంది. ఇక నుంచీ యాచకులుగా భావించాల్సిన పన్లేదు. ఇంకో రూపంలో ఊహించుకోవాల్సిన అవసరం లేదు. వాళ్లిప్పుడు స్వయం ఉపాధి బాటలో నడుస్తున్నారు. సృజనాత్మకతకు మెరుగులు దిద్దుకుంటున్నారు. తెలంగాణ సర్కారు చేయూతతో మార్పు జెండా ఎగరేస్తున్నారు.



ట్రాన్స్‌జెండర్లు అంటేనే సమాజంలో చులకన భావం. ఆత్మీయులు సైతం చీదరించుకునే దయనీయ స్థితి. లింగమార్పిడి చేయించుకున్న వ్యక్తుల జీవితాలైతే మరీ దుర్భరం. చదువులేక, స్వశక్తితో ఎదిగే స్తోమత లేక, ఎవరూ ఉపాధినివ్వక, జీవనం సాగించే మార్గం తెలియక.. అనేక మంది భిక్షాటన చేస్తూ పొట్టపోసుకుంటున్నారు. అటు ఇటుకాని ఆ జీవితాలను ఆదుకున్న ప్రభుత్వాలే లేవు. కానీ, దేశంలోనే తొలిసారిగా తెలంగాణ సర్కారు ఆ దిశగా చర్యలు చేపట్టింది. ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి శిక్షణ ఇచ్చి గౌరవప్రదమైన జీవితానికి అవకాశం కల్పించింది.

ట్రాన్స్‌జెండర్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసింది. రూ.2 కోట్ల నిధులు కేటాయించింది. మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో.. ఉమెన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధులతో 23 మందితో శిక్షణ కార్యక్రమానికి నాంది పలికింది. తొలుత ప్రభావన జూట్ అండ్ అలైడ్ ఫైబర్స్ మల్టీస్టేట్ ఉమెన్స్ కో ఆపరేటివ్ సొసైటీ, ట్రాన్స్ ఈక్వాలిటీ సొసైటీ అండ్ మౌంట్ ఫోర్డ్ సోషల్ ఇన్‌స్టిట్యూట్‌ల సహకారంతో కూకట్‌పల్లిలోని దుర్గాబాయి శిశు వికాస కేంద్రంలో 21-55 ఏండ్ల వయసు ట్రాన్స్‌జెండర్స్‌కు జూట్ బ్యాగుల తయారీలో శిక్షణ ఇప్పించింది. డిజైన్ కటింగ్, స్టిచింగ్.. ఇలా అన్ని విధాలుగా తర్ఫీదునిచ్చింది.

**దేశంలోనే మొదటి యూనిట్..**

ఉపాధి శిక్షణతో సరిపెట్టకుండా ట్రాన్స్‌జెండర్లు స్వశక్తితో ఎదిగేందుకు కావలసిన అన్ని చర్యలనూ తీసుకున్నది తెలంగాణ ప్రభుత్వం. అందులో భాగంగా దివ్యాంగుల, లింగమార్పిడి వ్యక్తుల సాధికారత శాఖ, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రూ.54,79,226 వ్యయంతో సూరారంలో జూట్‌బ్యాగుల తయారీ కేంద్రాన్ని నెలకొల్పింది. ఈ సంస్థ ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ వ్యక్తుల నుంచి ఆర్డర్లను తీసుకుంటున్నది. ట్రాన్స్‌జెండర్ల ద్వారా ల్యాప్‌టాప్, షాపింగ్ జూట్ బ్యాగులను ఉత్పత్తి చేయిస్తూ.. మార్కెటింగ్ బాధ్యతలనూ తలకెత్తుకున్నది.

ఇక్కడ శిక్షణ పొందిన ట్రాన్స్‌జెండర్లకు ఏడాది పాటు ఉపాధి కల్పిస్తున్నది. ఇప్పటికే కొందరు సొంతంగా యూనిట్లు పెట్టుకున్నారు. మరి కొందరు విద్యా సంస్థలలో క్రాఫ్ట్ టీచర్లుగా స్థిరపడుతున్నారు. నెలనెలా జీతాలు అందు కుంటున్నారు. దీంతో శిక్షణ కోసం ముందుకు వస్తున్నవారి సంఖ్య మరింత పెరుగుతున్నది. ట్రాన్స్‌జెండర్ల కమ్యూనిటీలో ఇదో సరికొత్త పరిణామం.

**వసతి.. ఉపకార వేతనాలు.. రుణాలు**

తొలుత 45 రోజుల పాటు జరిగే జూట్‌బ్యాగుల శిక్షణ శిబిరంలో రోజుకు రూ.200 చొప్పున ఉపకారవేతనం ఇస్తారు. ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తారు. శిక్షణ అనంతరం ఏడాదిపాటు ఉపాధి కల్పిస్తూ.. ఆ సమయంలో నెలకు రూ.15,600 వేతనం చెల్లిస్తారు. ఇది కాకుండా.. రవాణా, భోజన వసతి అదనం. ఉబెర్, ఓలా తదితర రవాణా యాప్స్ ద్వారా అనేక ఉపాధి అవకాశాలు పుట్టు కొస్తున్నాయి. వ్యాపార నిర్వహణలో ఓ వాహనం తప్పనిసరి కూడా. దీంతో టూవీలర్, త్రీవీలర్ రైడింగ్‌లో శిక్షణ అందిస్తున్నారు. ఇందుకోసం దుర్గాబాయి శిశు వికాసకేంద్రంలో ఓ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేశారు. శిక్షణ పూర్తయినవారు యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు రుణాలను మంజూరు చేస్తున్నారు. బ్యాంకు లింకేజీ లేకుండా రూ.50 వేలు నేరుగా అందిస్తుండగా, 80 శాతం సబ్సిడీపై లక్ష, 70 శాతం సబ్సిడీపై 2 లక్షలు, 60 శాతం సబ్సిడీపై 2 లక్షల నుంచి 10 లక్షల వరకు రుణాలను మంజూరు చేస్తున్నారు. 'సమాజంలో అత్యంత వివక్షకు గురవుతున్న లింగమార్పిడి మహిళలకు అండగా నిలుస్తూ కేసీఆర్ సర్కారు అనేక చర్యలు చేపట్టింది. జూట్‌బ్యాగుల తయారీ అనేకాదు.. ఇతర రంగాల్లోనూ శిక్షణ ఇచ్చేందుకు, రుణాలు మంజూరు చేసేందుకు కృషిచేస్తున్నాం' అంటారు లింగ మార్పిడి వ్యక్తుల సాధికారత శాఖ ప్రతినిధి శైలజ.

**విజయ స్వరాలు**

నిన్న మొన్నటి వరకూ ఆ గొంతుకలలో ఆత్మన్యూనత తొంగి చూసేది. ఇప్పుడు అవే స్వరాలు ఖంగుమంటున్నాయి. పడాల నందిని జీవితమే తీసుకోండి. 'అంతకుముందు భిక్షాటన చేస్తూ అందరిలానే జీవించాను. అంతా చీదరించుకునేవారే. కానీ జూట్‌బ్యాగుల తయారీలో శిక్షణ తీసుకున్న తరువాత నా జీవితం మారిపోయింది. అక్కడే ఏడాది పాటు పనిచేశాను. ఇప్పుడు సొంతంగా బ్యాగుల తయారీ చేపట్టాను. మరోవైపు ఒక ఎన్జీవోలో బ్యాగుల తయారీ శిక్షకురాలిగా నెలకు రూ.20వేల వేతనంతో పనిచేస్తున్నా' అంటూ తన కథ వినిపించింది నందిని. ఒకటా, రెండా.. ఇలాంటి గొంతుకలు అనేకం.

# కూరగాయ పంటలనాశించే నులిపురుగులు సమగ్ర సస్యరక్షణ చర్యలు.!

కూరగాయ పంటలలో సాధారణ, చీడపీడలతో పాటు నులిపురుగులు కూడా ఆశించిన అధిక నష్టం వాటిల్లుతుంది. ముఖ్యంగా ఇవి హరితగృహంలో పండిరచే వివిధ రకాల పూలు మరియు కూరగాయ పంటలను పండిస్తున్నాయి. నులిపురుగులు చిన్నవిగా కంటికి కనపడని పరిమాణంలో ఉంటాయి. ఇవి ఆకారంలో సన్నటి దారంలాగా ఉండి ముక్కు ద్వారా చెట్ల రసాన్నిపీలుస్తూ ఉంటాయి. వీటి పరిమాణం సుమారు 0.5 నుండి 2 మి.మీ వరకు అంటుంది. నులిపురుగులు చెట్లవేర్లను, కొమ్మలను, ఆకులు మరియు పూలను ఆశించి నష్టం కలుగజేస్తాయి.

తల్లిపురుగులు దాదాపు 400 500 గ్రుడ్లను పెట్టి జిగురు పదార్ధంతో కప్పి ఉంచుతుంది. గ్రుడ్లు నుండి వచ్చిన పిల్లపురుగులు మొక్కల వేర్ల నుండి రసాన్ని పీలుస్తాయి. ఈ విధంగా రసాన్ని పీల్చడం వలన వేరు భాగంలో కణాలు పక్కువగా ఉత్పత్తి చెంది బుడిపెలుగా మారతాయి. నులిపురుగుల జీవిత చక్రం 3 నుండి 4 వారాలలో పూర్తవుతుంది. కూరగాయ పంటలలో ముఖ్యంగా మెలాయిడోగైన్ ఇన్‌కాగ్నిటం, రోటిలెంకిన్ మరియు హెటిరోలెంకస్ అను రకాలు ఎక్కువగా ఆశిస్తున్నాయి.

నులిపురుగులు ఆశించిన కూరగాయ పంటల లక్షణాలు :

1. నులిపురుగులు టమాట, వంగ, మిరప, కీరదోస, పొట్ల, గుమ్మడి, కాకర, క్యారెట్, బీట్‌రూట్ మరియు ముల్లంగి వంటి పంటలలో పక్కువగా ఆశిస్తున్నాయి.

2. నులిపురుగులు నారుమడిలో గాని, ప్రధాన పొలంలో గాని ఆశించినప్పుడు ముందుగా మనకు మొక్కను గమనించినట్లైతే ధాతువుల లోహం లాగా కనపడుతుంది. ఆకుల ఈనెల మధ్య పసుపు రంగుకు మారడం, మొక్క ఎండిపోవడం, మొక్కలు కురసగా మారిపోవడం గమనించవచ్చు. ధాతువులు మొక్కలకు లభించవు

. నులిపురుగులు ఆశించాయా లేదా అనేది మొక్కల వేర్లపై బుడిపెలను బట్టి నిర్ధారించుకోవాలి.

. వేర్ల పై ఉండే ఈ బుడిపెల పరిమాణం పంట రకాన్ని బట్టి మారుతూ ఉంటుంది. టమాట మరియు వంగ పంటల్లో బుడిపెల పరిమాణం పెద్దవిగా ఉంటాయి. మిరపలో బుడిపెల పరిమాణం చిన్నగా ఉండి వేర్లు సరిగ్గా పదగవు.

. తీగ జాతి కూరగాయల్కెనటువంటి కీరదోస, పొట్ల, కాకర, గుమ్మడి పంటలో నులిపురుగులు ఆశించడం వలన మొక్క కురుసగా ఉండి, పదుగుదల ఆగిపోతుంది. ఆకులు చిన్నవిగా ఉండి పసుపు రంగుకు మారతాయి. కాయలు సరిగ్గా పదగవు. వేర్లలో బుడిపెలు పెద్దవిగా ఉండి వేర్లు సరిగ్గా పదగవు.

దుంప జాతి కూరగాయలలో దుంపలలో చీలిక, దుంపసరిగ్గా పదగకపోవడం, బుడిపెలు చాలా పెద్దవిగా ఉంటాయి.

. వీటితో పాటు రక్షిత గృహాలలో ఒకే రకం కూరగాయ పంటలు పదే పదే వేయడం, నులిపురుగులను ఆశించిన మొక్కలను పెట్టుకోవడం అధిక ఉష్ణోగ్రత, అధిక తేమ శాతం, పరువులు పక్కువగా నాటడం వలన బయట పండిరచిన కూరగాలలో కంటే రక్షిత గృహాల్లో నులిపురుగులు 10 నుండి 30 రెట్లు పక్కువగా ఉంటాయి.

. ఈ విధంగా రక్షిత గృహాలలో నులిపురుగుల సాంద్రత 18 నెలలో దాదాపు 5-6 రెట్లు పక్కువయ్యే అవకాశం ఉంటుంది.

: ప్రస్తుతం తెలుగు రాష్ట్రలలో అవలంబిస్తున్ననూతన వ్యవసాయ విధానాలు.!

**నులిపురుగుల యాజమాన్యం**

1. సాగువిధానాలు : పంట మార్పిడి చేయడం, వేసవిలో లోతుగా దుక్కులు చేయడం, పరపంటలు వేయడం, సేంద్రియ పరువులను ఉపయోగించడం మరియు నులిపురుగులను తట్టుకొనే రకాలను సాగుచేయడం

2. కలుపు మొక్కలను కూడా నులిపురుగులను ఆశిస్తాయి కావున వాటిని లేకుండా చేసుకోవాలి.

3. బంతి పంటను వేయడం వలన నులిపురుగుల ఉధృతి తక్కువగా ఉంటుంది. బంతి పంట నులిపురుగులను చంపే విష పదార్థాన్ని వేర్ల ద్వారా విడుదల చేస్తుంది.

4. ఆవ పంటను కూడా వేయడం వలన మరియు దున్నడం వలన ఐసోటిక్లోనటిన్‌ని విడుదల చేయడం వలన నులిపురుగులు చనిపోతాయి.

5. వేప పిండి, వేపచెక్క వేయడం వలన కూడా నులిపురుగులు చనిపోతాయి.

6. జీవనియంత్రణ పద్ధతుల వాడకం : పర్‌ప్యూరియంసీలియం లేదా పెసిలోమైసిస్, పోటానియా, లాంటి శిలీంధ్రాల వాడకం వలన నులిపురుగుల గ్రుడ్లు మరియు తల్లి పురుగులు తగ్గుతాయి. ఆస్పర్జిల్లస్



న్కెజర్, ట్రైకోపెర్మా, ట్రైహార్జియానం లాంటి శిలీంధ్రాలతో కూడా నులిపురుగుల ఉధృతి తగ్గుతుంది.

ఒక టన్ను బాగా చిలికిన పశువుల పరువును 2-3 కిలోల సూడోమోనాస్ 2 కిలోల (ట్రైకోపెర్మా 2 కి. పెసిలోమైసిస్ (పరేషకీర్తిమో హిలీయం) కలిపి నీటిలో పెట్టుకోవాలి. 25%--30 తేమ ఉండేలాగా చూసుకొని ఒక గోనె పట్టాతో 15 రోజుల వరకు కప్పి ఉంచాలి. వారానికి ఒకసారి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ప్రధాన పొలంలో చల్లుకోవాలి.

. జీవనాశినులను పశువుల పరువుతో లేదా 250 గ్రా. వేప చెక్కను లేదా 500 గ్రా. వర్మికంపోస్టుకి కలిపి ఒక్కో మొక్కను నాటే సమయంలో మరియు నాటిన ఆరునెలల తర్వాత మళ్లీ వేసుకోవాలి.

. మట్టిని ప్లాస్టిక్ మల్చితో కప్పితే భూమిలో వేడి ఉత్పత్కె నులిపురుగలు చనిపోతాయి.

పై విధంగా వివిధ రకాల సమగ్ర సస్యరక్షణ చర్యలను చేపట్టి కూరగాయ పంటలను ఆశించు నులిపురుగులను నివారించుకోవచ్చు

# మేకలు, గొర్రెల ఫారం

## పెట్టుకునే వారికి సూచనలు.!



ప్రస్తుతం మన రాష్ట్రంలో మాంసానికి ఉన్న డిమాండ్ మరియు మాంసం ధరలను దృష్టిలో ఉంచుకొని జీవాల పెంపకం ప్రారంభించాలనుకునే వారు తమ వద్ద ఉన్న వనరులను గమనించి జీవాల్ని సాంద్ర పద్ధతిలో లేదా పాక్షిక సాంద్ర పద్ధతిలో పోషిస్తే లాభాలార్జించగలుగుతారు. అందుకుగాను క్రింది సూచనలు పాటించాలి.

జీవాల పెంపకం ప్రారంభించే వారు గొర్రెల్ని పెంచడమా లేదా మేకల్ని పెంచడమా అనేది ముందే నిర్ణయించుకోవాలి. శీతల పరిస్థితులున్న ప్రాంతాల్లో ఉన్ని ఉత్పత్తి చేసే జీవాల పెంపకం అనుకూలంగా ఉంటుంది. మార్కెట్టు కూడాబావుంటుంది. కాని మన రాష్ట్రంలోని వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, మాంసంఉత్పత్తికి అనుకూలంగా ఉండే జీవాల పెంపకానికి ప్రాముఖ్యతనివ్వడ మంచిది. పెంపకానికి గొర్రెల్లో నెల్లూరు, దక్కని, బళ్ళారి జాతుల్ని, మేకల్లో స్థానికంగా లభించు మేకలు ఉస్మానాబాది, మహబూబ్నగరి, సిరోహి, జమ్రానా, బ్లాక్బెంగాల్ జాతుల్ని ఎంపిక చేసుకోవాలి.

జీవాల్ని దృఢంగా, ఆరోగ్యంగా, పిల్లల్ని కనే శక్తి ఉండి పుష్కలమైన జాతి లక్షణాలున్న వాటిని, 2 సంవత్సరాలు వయస్సు ఉన్న వాటిని కొనాలి. చూడి కట్టిన జీవాల్ని కూడా ఎంపిక చేసుకోవచ్చు.

జీవాల్ని అక్టోబరు, నవంబరు లేదా ఫిబ్రవరి, మార్చి మాసాల్లో కొనుక్కోవడం మంచిది. మండుటెండల్లో, వర్షాలధికంగా ఉండే సమయంలో, అంటువ్యాధులు ప్రబలి ఉన్న సమయాల్లో కొనకూడదు. జీవాల్ని సంతలో కాకుండా మంద దగ్గరికి స్వయంగా వెళ్ళి ఎంపిక చేసుకుంటే మంచిది. జీవాల పెంపకం ప్రారంభించే ముందు కొన్ని ఫారాలను స్వయంగా సందర్శించి, పెంపకందార్ల అనుభవాల్ని తెలుసుకోవాలి. తక్కువ పెట్టుబడితో, మంద పెద్దది కాకుండా 100 గొర్రెలు/మేకలతో, చిన్న మందతో జీవాల పెంపకం ప్రారంభించడం మంచిది. పశుగ్రాసాల సాగుకు, పశుగ్రాసాన్నిచ్చే చెట్ల పెంపకానికి అనుకూలంగా ఉన్న స్థలం ఎంచుకోవాలి. జీవాలు త్రాగడానికి, పాకల్ని శుభ్రం చేయడానికి గ్రాసం పెంచుకోవడానికి నీళ్ళ సౌకర్యం ఉండేలా చూసుకోవాలి.

**మేకలలో ప్లేగు వ్యాధి ఎలా వస్తుంది.!**

జీవాల కొట్టాలను, పశుగ్రాసాలు సాగు చేయడం వీలు కాని వృథా భూమిలో ఎత్తైన ప్రదేశంలో నిర్మించాలి. పాకను తూర్పు పడమర దిశలో, తక్కువ ఖర్చుతో తాటాకులు వేసి నిర్మించుకోవాలి. ఒకవేళ పర్మనెంటు పాక వేయాలనుకుంటే, సిమెంట్ రేకులు లేదా పెంకులతో పాకలు నిర్మించుకోవాలి. పాకల్లో దాణా తొట్లు, నీటి తొట్లు, ఖనిజ లవణ ఇటుకలు సిద్ధంగా ఉంచుకోవాలి. పేడ కుప్ప వేయడానికి, పాకకు దూరంగా స్థలం కేటాయించాలి. 100 గొర్రెలు / మేకలు పెంపకానికి నీటి సౌకర్యం ఉన్న 8 ఎకరాల భూమి అవసరం ఉంటుంది. 6 ఎకరాల భూమికి సంవత్సరం పొడవునా పశుగ్రాసాలు సాగు చేయడానికి నీటి సౌకర్యం ఉండాలి. ఒకటిన్నర ఎకరం స్థలం పశుగ్రాసాన్నిచ్చే చెట్ల సాగుకు (సిల్విపాశ్చర్) కు కేటాయించాలి. పాక కోసం జీవాలు తిరగడానికి చుట్టూ స్థలం కలిపి అర ఎకరం అవసరముంటుంది.

జీవాలు కొని తెచ్చే ముందే 6 మాసాలకు సరిపోవు పశుగ్రాసాన్ని, 2 వారాలకు సరిపోవు దాణాను నిలువ ఉంచాలి. ముందుగానే పశుగ్రాసాల సాగు ప్రారంభించాలి. చాఫ్కట్టర్ను కొని పెట్టుకోవాలి. లారీ సైజును బట్టి 60-100 జీవాల్ని ఎలాంటి గాయాలు తగలకుండా, జాగ్రత్తగా రవాణా చేసి తీసుకు రావాలి. ప్రయాణ సమయం తక్కువగా ఉండాలి. ఎండలేని సమయాల్లో రవాణా చేసుకోవాలి. దారిలో జీవాలకు మేత, నీరు ఎ ఇవ్వాలి. కొత్త జీవాలు పాకల్లో అలవాటు కావడానికి, వాటిని రోజూ 3-4 గంటలు బయట తిప్పుతూ క్రమక్రమంగా పాకల్లో ఉంచి నీరు, గడ్డి, దాణా అందిస్తూ అలవాటు చేయాలి. జీవాలన్నింటికి తప్పనిసరిగా బీమా చేయించాలి. జీవాల కొట్టాలను నివాస ప్రాంతాలకు, శబ్ద కాలుష్యానికి దూరంగా ఉండేటట్టు ఎంచుకోవాలి.

జీవాలను బంజరు భూములలో, అటవీ ప్రాంతాలలో, కొండ ప్రాంతాలలో మేపుకు పంపడం ద్వారా మేత ఖర్చును గణనీయంగా తగ్గించుకోవచ్చు. అదే విధంగా స్థానికంగా లభించు వ్యవసాయ ఉప ఉత్పత్తులను (ఉదా౹౹ వేరుశనగ చెత్త, గింజ తీసిన పొద్దు తిరుగుడు తలలు, శెనగ తీగలు) దాణా తయారీలో ఉపయోగించడం ద్వారా మేత ఖర్చును తగ్గించుకోవచ్చు. పండ్ల తోటలు ఉన్నవారు, జీవాల పెంపకం చేపట్టినట్లయితే అదనపు ఆదాయం పొందవచ్చు. జీవాల వివరాలు వ్రాసి ఉంచడానికి రిజిస్టర్లు సిద్ధంగా ఉంచుకోవాలి.

# టొమాటో ఆధారిత

## ఉత్పత్తుల తయారీ ఎలా చేస్తారు.!

కూరగాయల్లో టొమాటో ప్రధాన మైనది. ఇది ఉపయోగించని వంట కాలు వచ్చు. టొమాటోలు ఎరుపు రంగును, పులుపు రుచిని కలిగి వంటకాలకు మంచిరంగును ఇస్తాయి. లైకోపిన్ అనే రసాయనిక పదార్థం వల్ల టొమాటోలు ఎరుపు రంగులో ఉంటాయి. టొమాటోను కూరగాయగానే కాకుండా సూప్, జ్యూస్, కెచప్, సౌందర్య సాధనాల్లో విరివిగా వాడుతున్నారు. టొమా 'సి' విటమిన్తో పాటు లైకోపిన్, బీటాకెరోటిన్ ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. సాధారణంగా మార్కెట్లో కొన్ని మాసాల్లో టొమాటో పండ్లు విరి విగా, చౌకగా లభిస్తాయి. ఈ సమయంలో పంట దిగుబడి విపరీతంగా పెరిగి రైతులకు కోతకూలీ, రవాణా ఖర్చులు కూడా గిట్టుబాటు గాక నష్టా లకు గురువుతున్నారు. కోయకుండా పొలాల్లోనే వదిలేయడం, పశు వులకు మేపడం, రోడ్ల పక్కన పారబోయడం చేస్తుంటారు. ఇలాంటి సందర్భాల్లో టొమాటో పండ్లనుంచి వివిధ రకాల నిల్వ పదార్థాలను తయారు చేసు కుంటే ఆర్థికంగా వెసులుబాటు లభిస్తుంది. దీన్ని చిన్న కుటీర పరిశ్రమగా కూడా చేపట్టవచ్చు.



టొమాటో గుజ్జు: బాగా రంగువచ్చిన టొమాటో పండ్లను పుచ్చులేకుండా ఏరి, శుభ్రంగా కడిగి, ముక్కలు చేయాలి. మెత్తగా ఉడికించి గుజ్జును వడగట్టుకోవాలి. ఒక కిలో గుజ్జుకు 5గ్రా. చక్కెర, 5 గ్రా. ఉప్పు, 5 మి.లీ. వెనిగర్ను కలిపి ఉడకనివ్వాలి. ఉడుకుతున్నప్పుడు పొంగును తీసి అడుగంటకుండా గరిటెతో కలియబెడుతూ వీలైనంత వరకు గుజ్జులా అయ్యేవరకు చిక్కబరచాలి. ఇలా మూడింట ఒకవంతు వరకు అనగా ఉన్న పదార్థంలో మూడోవంతుకు తగ్గేదాకా చిక్కబడేలా చేసి కిలో గుజ్జు/ప్యూరీకి 300 మి.గ్రా. సోడియం బెంజోయేట్ అనే నిల్వకు ఉపయోగపడే రసాయ నాన్ని కలపాలి. గుజ్జు/ప్యూరీని సీసాల్లో నింపి, మూతలు గట్టిగా బిగించి, చల్లని ప్రదేశంలో భద్రపరచుకోవాలి.



టొమాటో జామ్: బాగా రంగువచ్చిన టొమాటో పండ్లను పుచ్చులేకుండా ఏరి, శు భ్రంగా కడిగి, ముక్కలు చేయాలి. మెత్తగా ఉడి కించి గుజ్జును వడగట్టుకోవాలి. ఒక కిలో గుజ్జుకు 250 గ్రా. చక్కెర, 50 గ్రా. లిక్విడ్ గ్లూకోజ్ను కలిపి ఉడక నివ్వాలి. ఉడుకుతున్నప్పుడు పొంగును తీసి అడుగంటకుండా గరి టెతో కలియబెడుతూ వీలైనంత వ రకూ గుజ్జులా అయ్యేవరకు చిక్క రచాలి. వరకు ఇలా మూడింట ఒకవంతు అనగా ఉన్న పదార్థంలో మూడోవంతుకు తగ్గేదాకా చిక్కబ డేలా చేసి కిలోగుజ్జుకు 295 మి. గ్రా. సోడియం బెంజోయేట్ అనే నిల్వ రసాయనాన్ని కలిపి చల్లా ర్చాలి. బాగా శుభ్రంగా కడిగిన జాడీల్లో నింపి మూతలు గట్టిగా బిగించి భద్రపరచుకోవాలి. ఇలాతయారుచేసిన జామ్ కొద్దినెలల వరకు చెడిపోకుండా ఉంటుంది.

**టమాటో ఉడకబెట్టి తినడం వల్ల కలిగే లాభాలు.!**

**టొమాటో కెచప్ :** కెచప్ తయారీలో కిలో టొమాటో గుజ్జుకు 50గ్రా. చక్కెర, 50మి. లీ. వెనిగర్, 15గ్రా. ఉప్పు, 15గ్రా తరిగిన ఉల్లిపాయలు, 10గ్రా. వెల్లుల్లి, 20గ్రా. మిర్చిపొడి, 5గ్రా. మిరియాలు, 10గ్రా. జీలకర్ర, 5 గ్రా. యాలకులు, 5గ్రా. దాల్చిన చెక్క, 10 జాపత్రి ఆకులతో పాటు కిలో కెచప్కు 295 మి.గ్రా. సోడియం బెంజోయేట్ కావాలి.

తయారీ: బాగా రంగువచ్చిన టొమాటో పండ్లను పుచ్చులేకుండా ఏరి, శుభ్రంగా కడిగి, ముక్కలు చేయాలి. మెత్తగా ఉడికించి గుజ్జును వడగట్టాలి. చక్కె రలో మూడోవంతు భాగాన్ని గుజ్జుకు కలిపి మిగిలినది పక్కన ఉంచుకో వాలి. ఉల్లిపాయలు, వెల్లుల్లి, మసాలాలను కలిపి దంచుకొని తెల్లటి బట్టలో మూటగట్టాలి. మసాలా మూటను గుజ్జులో మునిగేలా ఉంచి గరిటెతో కలుపుతూ ఉడికించాలి.

టొమాటో గుజ్జు మూడోవంతుకు మరిగిన తర్వాత మసాలా మూటను తీసేసి రసాన్ని గుజ్జులో బాగా పిండాలి. మిగిలి చక్కెర, ఉప్పును గుజ్జుకు కలిపి కొన్ని నిమిషాల పాటు ఉడికించాలి. చివ రిగా వెనిగర్ను కలిపి కొన్ని నిమిషాల పాటు ఉడికించి దించేయాలి. చల్లా రిన తర్వాత సోడియం బెంజోయేట్ కలిపి సీసాల్లో నిల్వ ఉంచుకోవాలి.

# గిరిరాజ కోళ్లు పెంచుదాం..!



గ్రామాల్లో పెంచుకునే పెరటి కోళ్లు ఫాంల్లో పెంచే ఫారం, బ్రాయిలర్ కోళ్లతో పోలిస్తే గిరిరాజ కోళ్లు అధిక లాభాలు తెచ్చిపెడుతున్నాయి. సాధారణంగా కోడి 2 నుంచి 3 కిలోలు మాత్రమే ఉంటుంది. కానీ గిరిరాజ కోడి మాత్రం తక్కువ సమయంలోనే 7 నుంచి 8కిలోల బరువు పెరుగుతాయి. బ్రాయిలర్ కోళ్లతో పోలిస్తే వీటికి డిమాండ్ ఎక్కువే. ప్రస్తుతం పెంచుతున్న బ్రాయిలర్ ఫామ్స్ కంటే ఇవే ఎక్కువ లాభాలు తెచ్చి పెడతాయి. కానీ వీటివైపు రైతులు దృష్టి పెట్టడం లేదు. కేవలం కోళ్లతో మాత్రమే కాదు, గుడ్లతో కూడా లాభాలే. వీటి మాంసానికి, గుడ్లకు ధర ఎక్కువే. అయినా జనాలు వీటినే ఇష్టపడతారు. వీటికి ప్రత్యేకంగా ఫామ్ ఏర్పాటు చేయనవసరం లేదు. నాటు కోళ్ల తిరిగుతూ పెరుగుతున్నట్లుగానే ఇవి కూడా బయటే ఆహారం సేకరించుకుంటాయి.

కోడి ఎదిగిన 5 నుంచి 6 నెలల వరకు గుడ్లు పెడతాయి. ఒక్కసారి ఇవి గుడ్లు పెట్టడం మొదలు పెడితే 100 నుంచి 150 గుడ్లు పెడతాయి. బ్రాయిలర్ కోళ్లకు కేవలం కేజీకి రూ.200 నుంచి రూ.250 వరకు ఉంటుంది. నాటు కోళ్లకు కేజీకి రూ.400 నుంచి 600 వరకు ఉంటుంది. గిరిరాజ కోళ్లకు మాత్రం వీటన్నింటికంటే ధర ఎక్కువ. గిరిరాజ జాతి పెట్ట కోడి 40 వారాల్లో 3 నుంచి 4 కేజీలు, పుంజు 4 నుండి 5కేజీలు పెరుగుతుందని రైతులు అంటున్నారు. వీటికి కేజీకి రూ.800 వరకు ఉంటుంది. వీటి గుడ్డు ఒక్కోటి గ్రా.55 బరువు ఉంటుంది. ఒక్కో గుడ్డు ధర రూ.10 ఉంటుంది. కాబట్టి రైతులు వీటి పెంచితే మంచి లాభాలు పొందొచ్చు. గిరిరాజ జాతి పెట్ట కంటే పుంజు ఎక్కువ బరువు ఉంటుంది. కాబట్టి ధర కూడా ఎక్కువే.

